


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

21-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 110, పేజీలు : 10+4 వెల : 8.00


సజావుగా సాగిన ఎపి లాసెట్ పరీక్ష 3లో

ఒబామా సహా 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం 5లో



శనివారం హిరోషిమాలో క్వాడ్ దేశాధినేతలతో ప్రధాని మోదీ

## చైనా దూకుడు తగ్గాలి

### డ్రాగన్ సైనికీకరణను వ్యతిరేకించిన జి-7 దేశాలు

### ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ఆపాలి

### జి-7 శిఖరాగ్ర సమావేశాల్లో తొలిరోజు తీర్మానం

**హిరోషిమా, మే 20:** చైనాతో స్థిరమైన, పటిష్టమైన సంబంధాలు కోరుకుంటున్నామని, అయితే దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు జి7 దేశాల కూటమి హెచ్చరించింది. చైనా, ఆర్థిక, మిలిటరీ కార్యకలాపాలపై జి7 దేశాల సదస్సు తొలిరోజు ఆందోళన వ్యక్తంచేసింది. అలాగే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలపై తీవ్ర హెచ్చరికలు కూడాచేసాయి. జి7 కూటమి చైనాతో నిర్మాణాత్మక, సుస్థిర సంబంధాలను కోరుతోందని బీజింగ్ ఆదిశగా కృషిచేయాలని కూడాసూచించింది. తదుపరి ఉద్రిక్తతలకు తావులేకుండా చర్యలుచేపట్టాలని, ప్రపంచంలోని రెండో అతిపెద్ద వ్యవస్థ ఉన్న చైనా ఇపుడు దూకుడు, చొరబాటు తత్వాన్ని నియంత్రించుకోవాలనిసూచించింది. చైనాకు హాని తలపెట్టాలన్నది మా దేశాల కూటమి భావనకాదని, చైనా ఆర్థికప్రగతి, అభివృద్ధిని కట్టడి చేయాలన్న లక్ష్యంకూడాకాదని ఈదేశాలు వెల్లడించాయి. అలాగే తిరుగుబాటు, లేదా సైనిక ప్రతిఘటనలు కూడా కాదన్నారు. కీలకమైన సరఫరాచెయిన్‌లు అంటే తైవాన్ జలసంధి అంతర్జాతీయ జలరవాణాలపై చైనా పర్యవేక్షణ, ఆధిపత్యం నియంత్రించేందుకే ఈ ప్రకటన జారీచేసినట్లు తెలుస్తోంది. జి7 కూటమి దేశాలకు సరఫరాచెయిన్‌లలో అత్యధికంగా ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాలని కూడా నిర్ణయించినట్లు ప్రకటించారు. దక్షిణ చైనా సముద్రజలాలపై చైనా అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించాయి. తైవాన్ జలసంధి స్వేచ్ఛా వాణిజ్యం ఎంతో అవసరమని, చైనా చర్యలు అంతర్జాతీయ భద్రతకు సైతం ముప్పు తెస్తాయన్నారు. తైవాన్‌పై సైనిక కవాతులు విరమించాలని,అలాగే తన మిత్రదేశంగా భావిస్తున్న రష్యాపై చైనా ఒత్తిడిని పెంచి ఉక్రెయిన్‌పై సైనిక దాడులను,దండయాత్రను విరమింపచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి.

కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై మళ్లీ 'సుప్రీం'కు ఆప్ 5లో

## కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ 5లో

సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటీగా శివకుమార్ ప్రమాణం



శనివారం బెంగళూరులో ఖర్గే, రాహుల్, ప్రియాంక, ఇతర జాతీయ నేతలతో కొత్త సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ శివకుమార్

# కీలక రహదార్లకు మహర్దశ

### రాష్ట్రంలో రూ. 15,592 కోట్ల రహదారి ప్రాజెక్టులు

### విజయవాడలో కృష్ణానదిపై మరో వంతెన

### రాజమండ్రి - రంపచోడవరం - కొయ్యూరు- అరకు - విజయనగరం రహదారుల అనుసంధానం: సిఎం జగన్



**విజయవాడ.మే20,పభాతవార్తప్రతినిధి:**,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో రవాణా వ్యవస్థను పటిష్ట పరిచే దిశలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ముమ్మరం చేసింది. ఆయా రహదారుల నిర్మాణ పనులను అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటుంది. పలు కీలక రోడ్లను జాతీయరహదారులతో అనుసంధానం చేస్తున్నారు.
ఈ క్రమంలో విజయవాడలో ఎన్‌హెచ్-5. ఎన్‌హెచ్-16 కలుపుతూ కృష్ణానదిపై వంతెన నిర్మాణ పనులు ముందుకు తీసుకుని వెళ్తున్నారు. నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం చేపడుతున్నారు. రహదారులన్నింటిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తుంది, ఇందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పనులు వేగవంతంగా అమలు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఆయా రహదారులను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతుంది. పోర్టులు, రైల్వే స్టేషన్లకు అనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది.పలు రహదారాలను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది. ఇందుకు అనుగుణంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరిస్తోంది. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. సమాచార శాఖద్వారా లభించిన వివరాలను అనుసరించి. ప్రాతిపాదిక జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రం నుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చరుగ్గా వ్యవహరించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు..ఇందుకు సంబంధించి కేంద్రం అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలి.
రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపారు..వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుంది.దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుంది.విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుంది. విజయవాడలో 78కిలో మీటర్లకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంది. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలిదశలో నిర్మించాల్సి వుంది. వెనుకబడిన రాయల సీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుంది.కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్ద నూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుంది..రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ≫2

## పాలిసెట్‌లో బాలికల హవా

### 86.35%తో విద్యార్థినుల ఉత్తీర్ణత

### 120కి 120 మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులు

### శ్రీరామ శశాంక్ (కాకినాడ జిల్లా)కు తొలి ర్యాంక్

### 29న వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం



ఫలితాలను విడుదల చేస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పాలిటెక్నిక్ ఎంట్రెన్స్-2023 (పాలిసెట్ 2023) ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య,శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు.శనివారం విజయవాడ బందర్ రోడ్డులోని ఒక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉదయం 10.45 గంటలకు నాగరాణి పాలిసెట్-2023 ఫలితాలను విడుదల చేశారు. అనంతరం నాగరాణి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం ఈ నెల 10వ తేదిన పరీక్షలు నిర్వహించామన్నారు.
మొత్తం 1,60,332 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు.వారిలో 1,43,625 మంది అంటే 89.56శాతం హాజరయ్యారన్నారు. అందులో 1,24,021 మంది విద్యార్థులు అంటే 86.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 49,388 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారన్నారు,.అంటే బాలికల ఉత్తీర్ణత 89.90శాతం ఉందన్నారు.బాలురు 74,633మంది అంటే 84.74శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.120 మార్కులకుగాను 30 మార్కులు (25శాతం) సాధించిన విద్యార్థులందరిని అర్హులుగా పరిగణించామన్నారు. కాకినాడ, తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 15 మంది విద్యార్థులకు 120కి 12ఏ మార్కులు సాధించారని వెల్లడించారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల ఉత్తీర్ణతకు ఎలాంటి అర్హత మార్కులు లేకపోవడం వలన పరీక్షకు హాజరైన ప్రతి ఒక్క ఎస్సీ,ఎస్టీ అభ్యర్థి ఉత్తీర్ణత సాధించినట్లేనని స్పష్టం చేసారు. పాలిసెట్ పరీక్షల్లో ఒకే రకమైన మార్కులు పొందిన విద్యార్థులకు గణితం మార్కులను పరిగణనలోకి తీసుకుని ర్యాంకుల వరుస క్రమాలను నిర్ణయించామన్నారు.గణితంలోను ఒకే రకమైన మార్కులు వచ్చినప్పుడు భౌతిక శాస్త్రం మార్కులను, భౌతిక శాస్త్రంలో కుడా ఒకే రకమైన మార్కులు వస్తే పదో తరగతి మార్కులను,పదో తరగతిలో కుడా ఒకే రకమైన మార్కులు వచ్చినప్పుడు పుట్టిన తేది ఆధారంగా ప్రాధాన్యతను నిర్ణయించి ర్యాంకులు ప్రకటించామన్నారు.ఈ విధానంలో గణితంలో అధిక మార్కులు సాధించిన కాకినాడ జిల్లాకు చెందిన గోనెల్ల శ్రీరామ శశాంక్‌కు తొలి ర్యాంకు సాధించారన్నారు. విద్యార్థులు తమ ఫలితాల కోసం పాలిసెట్ ≫2



### హైకోర్టు తాత్కాలిక సిజెగా జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి

**విజయవాడ,మే20,ప్రభాతవార్త,ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(ఎసిజె)గా జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి నియమితులయ్యారు. హైకోర్టులోనే న్యాయ మూర్తిగా పనిచేస్తున్న శేషసాయిని ఎసిజెగా నియమించాలనే ప్రతిపాదనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దాంతో ఎవి శేషసాయిని హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి (తాత్కాలికం)గా నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎపి హైకోర్టుకు ఇప్పటి వరకు ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా పదో ≫2

## పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు కమిటీ

### రెండు నెలలకు ఒకసారి సమావేశం

### 15 రోజుల్లో అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పనులు ప్రారంభం

### సిఐఐ ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్




శనివారం విశాఖలో సిఐఐ ప్రాంతీయ సదస్సులో మాట్లాడుతున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటుచేసి రెండు నెలలకు ఒకసారి విశాఖపట్నం విజయవాడ, తిరుపతి ప్రాంతా లలో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి సిఐఐ ఆధ్వర్యంలో స్థానిక మ్యారియట్ హోటల్ శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు వారి వారి సమస్యలను తెలియజేస్తూనే పారిశ్రామిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధించిన వివిధ అంశాలను లేవనెత్తారు. షీలానగర్ నుంచి గాజువాక మీదుగా అనకాపల్లికి విస్తృతమైన రహదారిని నిర్మించాలని షీలానగర్ నుంచి లంకెలపాలెం ఫార్మాసిటీకి మరొక ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిని చేపట్టా ≫2



శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల దృశ్యం

## ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

### శతజయంతి వేడుకలో కొనియాడిన వక్తలు

### ఆయనకు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**హైదరాబాద్ (మూసాపేట), మే20ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేసిన సేవల్ని గుర్తించి భారత రత్న ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఖైత్లాపూర్‌లోని గ్రౌండ్‌లో జరిగిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక శక్తి, మహోన్నత వ్యక్తి అని, ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. సినీరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు విశేష సేవల్ని అందించి ఎన్టీఆర్ ప్రజల ఆధారాభిమానాలను చూరకొగన్నారన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ గొప్పతనాన్ని, కీర్తిని భావి తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వంద ప్రదేశాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు జరుగుతున్నాయంటే ఆయన ఖ్యాతి ఎలాంటిదో ప్రతి ≫2

## పలువురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి పేరిట జారీ చేసిన ఈ ఉత్తర్వులను అనుసరించి పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టరుగా ఆర్,గోవిందరావు నియమితులయ్యారు.అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టరుగా పర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెనుకబడిన తరగతుల ఆర్థిక కార్పోరేషన్ వీసీ.ఎండీగా క్రైస్ట్ కిశోర్‌ను నియమించారు. ఎపి భవనం అదనపు రెసిడెంట్ కమీషనర్‌గా హిమాన్షు కౌశిక్ నియమితులయ్యారు. కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌గా భర్గవ్ తేజ నియమితులయ్యారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు నియమితులయ్యారు. స్వామిత్వ స్పెషల్ కమీషనర్ ఎ.సిరి నియమితులయ్యారు.ఆయుష్ కమిషనర్ ఎస్‌బిఆర్ కుమార్‌లకు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం జారీ చేసిన ఈ బదిలీ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. పరిపాలనా సౌలభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలనుంచి జాయింట్ కలెక్టర్లను బదిలీ చేసినట్లు వివరించారు.రాష్ట్రంలో ఇటీవల వరుసగా పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ వచ్చింది.ఈ క్రమంలో తాజాగా పై ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో మరి కొంత మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.



శనివారం హిరోషిమా పట్టణంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

## హిరోషిమా అంటే ఇప్పటికీ
# ప్రపంచానికి వణుకే
### మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ తర్వాత ప్రధాని మోడీ

**హిరోషిమా, మే 20:** హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రస్తుతం జి7 సదస్సులో భాగంగా జపాన్‌లో పర్యటిస్తున్న ఆయన శనివారం హిరోషిమా పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పించారు. హిరోషిమా చేరిన మోడీకి ఘనస్వాగతం లభించింది. పొరుగుదేశాలపై సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.
హిరోషిమానగరంలోని మొటొయాసు నది సమీపం లోని మహాత్ముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అణుబాంబు దాడికారణంగా మృత్యువాతపడ్డ వేలమంది జ్ఞాపకార్థం నిర్మించిన శాంతివనానికి దగ్గర్లోనే ఏర్పాటుచేసారు. అనంతరం మోడీ మాట్లాడుతూ హిరోషిమా పేరు వింటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని అన్నారు. ప్రస్తుత ప్రపంచం వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని, వాటిపై విజయం సాధించేందుకు గాంధీ సిద్ధాంతాలను అనుసరించడమే సరైన మార్గమన్నారు. ఇక్కడ ఈ విగ్రహం ఏర్పాటు మహాత్ముడి సిద్ధాంతమైన అహింసను ముందుకు తీసుకెళుతుందన్నారు. నేను జపాన్ ప్రధానికి బహుమతిగా ఇచ్చిన బోధివృక్షాన్ని ఇక్కడ నాటారనితెలిసిందని, అదితనకు ఎంతో అనుభూతి నిచ్చిందన్నారు. ఇక్కడకువచ్చిన ప్రజలు వీటన్నింటి ద్వారా శాంతి ఆవశ్యకతను అర్థంచేసు కుంటారని గాంధీకి నివాళులర్పించారు. ఈ విగ్రహాన్ని పద్మ భూషణ్‌గ్రహీత రామ్‌వాంజీసుతర్ రూపొందించారు. ఈ కార్యక్రమం తర్వాత హిరోషిమా ప్రవాస భారతీయులతో మోడీ సమావేశం అయ్యారు.

# కీలక రహదార్లకు మహర్దశ

≫పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు.వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వ హయంలో మందకొండిగా సాగింది.2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టీపీట (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు.దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రా ష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు. అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.
మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె-పీలేరు-తిరుపతి, అనంతపురం-గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్రం పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది. ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసంధానం,పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టివిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు,పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెటాల్సి ఉంది. రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు-బౌదారా-విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించింది. తూర్పుగోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది.

# ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

≫ ఒక్కరికి తెలుసన్నారు. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు అని ఆయన నటంచిన రాముడు, కృష్ణుడు వంటి పాత్రలు ప్రపంచంలో ఎవరూ చేయలేరని నిరూపించారన్నారు. గతంలో తెలుగు వారిని మదరాసిలు అని పిలిచే వారని, దేశంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తనకు ఒక గురువు కూడా అన్నారు. వెనుబడిన వర్గాలకు రిజర్వేషన్లు, స్త్రీలకు ఆస్తిలో సమాన వాటాతోపాటు 2 రూపాయలకు కిలో బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. కమిటీ చైర్మన్ టీడి జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రసంగాలు, పాలన తీరుపై 546 పేజీలతో పుస్తకాన్ని రూపొందించామని, అందరికి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. సదరు పుస్తకాన్ని ఆన్‌లైన్, ప్రత్యే యాప్ ద్వారా చదువుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సి.పి.ఎం సీనియర్ నాయకుడు సీతారాం ఏచూరి, సిపిఐ నాయకుడు డి.రాజా, టీఎస్ టిడిపిఅధ్యక్షుడు కాసానీ జ్ఞానేశ్వర్‌తోపాటు దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు
## రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించింది. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని 14వ తేదీన సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేయగా ఒక్కరోజు వ్యవధిలో విచారణకు రమ్మంటే ఎలా...? అని ప్రశ్నించిన అవినాష్ రెడ్డి దీనికి గైర్హాజర్ అవడం తెలిసిందే. దీంతో సిబిఐ అధికారులు 15వ తేదీన మరోసారి నోటీసులు ఇస్తూ 19వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా 19వ తేదీన విచారణకు వచ్చే సమయంలో పులివెందులలో వున్న తన తల్లి లక్ష్మమ్మ ఆకస్మికంగా అనారోగ్యానికి గురవడంతో ఆయన మరోసారి గైర్హాజర్ అయ్యారు. ఇదే విషయాన్ని అవి నాష్ రెడ్డి తరపు న్యాయవాదులు సిబిఐ అధికారులకు సమాచారం అందించారు. కాగా అనారోగ్యానికి గురైన తనతల్లి లక్ష్మమ్మను అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు అక్కడ వైద్యం జరుగుతోంది. కాగా సిబిఐ అధికారులు శనివారం నాడు అవినాష్ రెడ్డికి మళ్లీ నోటీసులు ఇచ్చా రు. సోమవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించారు.


శనివారం హిరోషిమాలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ప్రధాని మోడీ

# యుద్ధం మానవత్వ సమస్య
## పరిష్కారానికి కృషిచేస్తాం
### జెలెన్స్కీతో ప్రధానిమోడీ

**హిరోషిమా, మే 20:** జపాన్‌లో జరుగుతున్న జి7 సదస్సు క్రమంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని కలిసారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్య తర్వాత ఈ ఇద్దరు నేతలు ప్రత్యక్షంగా భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ రష్యా వివాదాన్ని మానవత్వానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించిన ప్రధాని ఇందుకుపరిష్కారం కనుగొనేందుకు భారత్ సాధ్యమైనంతమేర కృషిచేస్తుందని జెలెన్స్కీకి హామీ ఇచ్చారు. ఉక్రెయిన్‌యుద్ధం మొత్తం ప్రపంచానికే పెద్ద సమస్య అన్నిదేశాలను అనేకవిధాలుగా ప్రభావితంచేసిందని, కానీ దీన్నినేను రాజకీయ ఆర్థికసమస్యగా చూడటంలేదని, ఇది మానవత్వం మానవ విలువలకు సంబంధించిన సమస్యగా చూస్తున్నట్లు చెప్పారు. యుద్ధబాధలు మా అందరికంటే మీకు బాగా తెలుసు. ఉక్రెయిన్‌నుంచి తిరిగొచ్చిన భారత విద్యార్థులు అక్కడిపరిస్థితు లను వివరించినపుడు మీ పౌరుల వేదనను బాగా అర్థం చేసుకోగలిగానని మోడీ చెప్పారు. ఈసమస్యను పరిష్కరించేందుకు భారత్‌తో పాటుగా వ్యక్తిగతంగాను సాధ్యమైనంతవరకూ కృషిచేస్తానని హామీ ఇస్తున్నానని మోడీ చెప్పారు. ఉక్రెయిన్ రష్యా వివాదంపై మోడీ జెలెన్స్కీలు ఇప్పటికే పలు మార్లు ఫోన్‌లోను, వర్చువల్‌గా మాట్లాడిన సంగతి తెలిసిందే. చర్చలు, దౌత్య మార్గాలద్వారా ఇరుదేశాలమధ్య నెలకొన్న ప్రతిష్టంభనను పరిష్కరించుకోవాల్సి న అవసరం ఉందని భారత్ పలుమార్లు స్పష్టంచేసింది. శాంతి ప్రయత్నాలకు సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించింది. మరో వైపు జి7 సదస్సులోభాగంగా ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జర్మనీ అధ్యక్షుడు ఓలాఫ్‌షోల్జ్,బ్రిటన్ ప్రధాని రిషిసునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తదితరులను కలిసారు.

# జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి

≫ న్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సంబంధిత బాధ్యతలను ఆయన స్వీకరించారు.దీంతో ఆయన స్థానంలో శేషసాయిని ఎసిజెగా నియమిస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఉమ్మడి ఎపిలో హైదారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా, బార్ కౌన్సిల్ న్యాయవాదిగా పనిచేసారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒడిశా ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదిగా వ్యవహరించారు. కీలకవాదనలు చేసారు.ఉమ్మడి ఎపి హైకోర్టుకు అదనపు న్యాయమూర్తిగా 2013 ఏ ప్రిల్ 12న ప్రమాణం చేసారు. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా 2014 సెప్టెంబర్ 8న నియమితులయ్యారు. తరువాత ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.అప్పటి నుంచి సీనియర్ న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. హైకోర్టు పరిపాలనా సంబంధ వ్యవహారాలు, న్యాయసేవాధికార సంస్థలో కీలక భూమికను ఆయన నిర్వహిస్తున్నారు.ఆకుల శేషసాయి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శివారు గునుపూడి గ్రామానికి చెందిన వారు.ఆయన 1962లో జన్మించారు.ప్రాథమిక విద్యను భీమవరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో చదివారు.లూథరన్ హైస్కూల్లో ఉన్నత విద్యను పూర్తి చేసారు. కేజీఆర్‌ఎల్ కళాశాలలో ఇంటర్మీడియెట్, డిఎన్‌ఆర్ కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసారు.ఏలూరు సీఆర్‌రెడ్డి లా కాలేజీ నుంచి బీఎల్ పూర్తి చేసారు.1987 జులై3న న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు.ప్రఖ్యాత న్యాయవాదులు పి.రాజగోపాలరావు,పి.రాజారావుల కార్యాలయాల్లో ఆయన పనిచేసారు. సివిల్,క్రిమినల్, సర్వీసు, రాజ్యాంగ సంబంధ చట్టాలకు సంబంధించిన కేసుల్లో ప్రాక్టీస్ చేసి పేరు ప్రఖ్యాతలు గడించారు. సంస్కృతి,విద్యా, సంగీతం,తాత్వికత తదితర అంశాలపై శేషసాయికి ఆసక్తి ఉంది,తెలుగు సాహిత్యంపై ఆయనకు మంచిపట్టు ఉంది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:20/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 443647
2nd Prize Rs.7000/- 35125
3rd Prize Rs.3500/-
30406 35038 41583 56347 63574
64390 72997 84836 86122 94254
4th Prize Rs.200/-
2916 4048 4159 4600 7170 8630 8663
8864 9421 9489
5th Prize Rs.100/-
0453 1033 2336 2607 4008 5975 6240
7565 7593 8723
6th Prize Rs.50/-
0076 1607 2803 3796 5376 6949 8553
0194 1642 2834 3889 5421 7071 8847
0218 1799 2934 4051 5633 7147 8938
0544 1939 2940 4099 5679 7200 9053
0552 1983 2950 4176 5940 7238 9422
0599 2011 2956 4227 5959 7381 9629
0639 2028 2973 4249 6022 7548 9867
0683 2260 2977 4402 6075 7560 9873
0731 2309 2992 4569 6101 7831 9894
0825 2495 3007 4637 6505 7894 9945
0885 2502 3051 4677 6592 8018
0980 2529 3116 4722 6693 8077
1402 2595 3248 4785 6708 8109
1586 2660 3526 4862 6790 8342
1591 2757 3777 5214 6815 8455

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 571829
2nd Prize Rs.7000/- 19236
3rd Prize Rs.3500/-
01604 22392 27684 28933 42841
43398 47138 64152 68750 97598
4th Prize Rs.200/-
0554 0652 0833 1047 1482 2522 4763
5972 7080 7279
5th Prize Rs.100/-
1612 2515 2576 2737 3470 4388 5464
6351 6567 9554
6th Prize Rs.50/-
0138 1674 3425 4718 6624 8111 9130
0189 1731 3451 4878 6776 8225 9218
0418 1847 3613 5186 6787 8308 9291
0433 1922 3626 5278 6807 8325 9295
0437 1978 4101 5376 6852 8346 9321
0474 1984 4250 5500 6859 8388 9432
0512 2266 4268 5611 7151 8475 9453
0696 2288 4336 5637 7173 8525 9659
1060 2413 4357 5686 7264 8570 9839
1219 2566 4408 5879 7361 8684 9879
1316 2818 4418 6287 7463 8711
1400 2855 4508 6288 7602 8760
1442 3038 4605 6292 7609 8787
1520 3072 4614 6358 7868 8914
1526 3100 4716 6601 8105 8941

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:20/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 925134
2nd Prize Rs.7000/- 30189
3rd Prize Rs.3500/-
03287 07214 17817 31859 41608
41920 59580 66176 70217 89004
4th Prize Rs.200/-
0386 1989 2831 3586 3912 4636 5171
5969 7382 8963
5th Prize Rs.100/-
1482 2073 2370 2802 3957 5448 6380
8819 9069 9799
6th Prize Rs.50/-
0178 1245 2739 4045 6196 7385 9204
0294 1364 2864 4215 6338 7432 9258
0363 1501 2888 4271 6412 7507 9446
0383 1509 2970 4301 6455 7781 9470
0591 1673 3142 4374 6548 7864 9660
0615 1696 3301 4540 6717 7885 9662
0670 1788 3333 4808 6729 7910 9667
0671 1930 3464 4941 6837 8030 9716
0730 2034 3544 5100 6841 8174 9872
0766 2111 3610 5177 6849 8184 9972
0819 2181 3614 5234 6954 8477
0858 2319 3674 5236 7048 8655
0944 2349 3725 5499 7055 8657
1131 2454 3743 5523 7230 8780
1165 2669 3945 5747 7341 8789

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 367688
2nd Prize Rs.7000/- 08669
3rd Prize Rs.3500/-
12536 19340 33403 36645 36883
49703 60712 70264 82406 94036
4th Prize Rs.200/-
0359 1258 1724 2703 2740 3112 3632
5043 6701 7897
5th Prize Rs.100/-
1186 1457 2120 2600 3719 3934 4451
7005 7873 8419
6th Prize Rs.50/-
0036 1590 3218 5100 6729 7884 9389
0040 1648 3390 5153 6821 7916 9435
0155 1819 3482 5166 6903 8178 9532
0170 1853 3521 5256 7077 8194 9591
0422 2071 3553 5377 7122 8255 9723
0575 2296 3630 5425 7126 8370 9737
0611 2650 3711 5819 7167 8384 9777
0747 2698 3827 5946 7238 8447 9831
0884 2724 3852 6083 7350 8467 9935
0918 2896 3867 6119 7513 8489 9971
1067 2915 4139 6313 7534 8562
1135 2936 4260 6337 7585 8563
1180 2943 4584 6417 7668 8840
1487 3064 4639 6570 7669 9065
1568 3148 4733 6692 7740 9172

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:20/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 813850
2nd Prize Rs.7000/- 19440
3rd Prize Rs.3500/-
03591 21371 24223 26746 30120
47988 50364 72462 79087 88922
4th Prize Rs.200/-
0750 1181 2005 3104 3414 5378 7243
7907 8268 8892
5th Prize Rs.100/-
0318 1784 1981 2233 2308 3853 4602
5393 7511 8659
6th Prize Rs.50/-
0014 1352 3189 5030 6739 8078 9059
0341 1369 3387 5300 6756 8122 9101
0371 1473 3472 5312 6811 8134 9306
0395 1547 3611 5488 6820 8179 9329
0448 1675 3642 5492 6873 8479 9337
0474 1688 3783 5552 6887 8515 9402
0488 1796 3982 5740 7105 8529 9648
0505 2302 4122 5848 7202 8637 9877
0559 2501 4264 5922 7229 8779 9950
0570 2674 4438 5973 7289 8830 9952
0792 2834 4816 6014 7390 8860
0991 2913 4949 6149 7883 8875
1175 2970 4954 6163 7998 8876
1187 3019 4967 6238 8041 8887
1299 3042 5011 6687 8073 9050

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 259443
2nd Prize Rs.7000/- 32370
3rd Prize Rs.3500/-
00051 08530 09696 26061 29012
41476 53704 57078 89694 99606
4th Prize Rs.200/-
0548 2113 2191 3185 6487 6543 7032
7178 8410 9305
5th Prize Rs.100/-
2028 2064 3519 6175 6370 8140 8197
9285 9628 9690
6th Prize Rs.50/-
0182 1283 3218 4526 6300 7940 9039
0367 1370 3296 4588 6514 7946 9125
0521 1475 3356 4688 6722 8002 9212
0600 1543 3652 4761 7211 8052 9250
0635 2030 3709 5002 7243 8056 9270
0689 2243 3750 5107 7411 8280 9597
0764 2365 3783 5340 7466 8405 9678
0984 2387 3892 5522 7556 8485 9712
1057 2582 3926 5594 7595 8486 9816
1100 2601 3946 5631 7628 8508 9939
1150 2789 3978 5773 7732 8597
1185 2790 3984 5798 7776 8701
1186 2904 4133 5890 7825 8956
1200 2931 4173 5936 7828 8988
1234 3116 4431 6076 7889 8990

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:20/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 979127
2nd Prize Rs.7000/- 13370
3rd Prize Rs.3500/-
18050 21863 49340 50543 56479
80234 85830 89629 94040 94904
4th Prize Rs.200/-
1824 2091 2310 2942 4863 6534 6576
7087 7382 9624
5th Prize Rs.100/-
0284 0312 0510 1072 1993 2434 2849
5917 7420 7599
6th Prize Rs.50/-
0057 1207 2807 4131 5687 7139 9168
0063 1368 3042 4358 5847 7220 9205
0094 1379 3237 4439 6067 7304 9256
0111 1483 3255 4533 6289 7346 9384
0120 1562 3266 4536 6452 7395 9515
0126 1619 3393 4809 6453 7410 9537
0217 1652 3566 4866 6515 7705 9549
0278 1667 3591 4867 6533 7830 9596
0313 1707 3744 5056 6566 7976 9683
0318 1740 3764 5409 6650 8060 9763
0380 1765 3812 5515 6695 8105
0715 1989 3831 5516 6770 8217
0982 2000 3922 5551 6798 8463
0992 2045 3934 5577 6900 8560
1030 2254 4063 5641 7052 8926

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 178528
2nd Prize Rs.7000/- 97898
3rd Prize Rs.3500/-
09079 30853 48233 50860 70534
82451 84937 85001 87269 94331
4th Prize Rs.200/-
1237 1743 2345 3668 3753 4262 4886
6915 7599 9178
5th Prize Rs.100/-
0630 0765 0796 1290 1672 4127 5227
6805 6999 8953
6th Prize Rs.50/-
0081 1478 3725 5124 6188 7683 8835
0186 1536 3767 5271 6491 7797 9004
0331 1570 3950 5416 6519 7815 9243
0546 1734 4029 5520 6532 7835 9319
0608 1818 4188 5708 6577 7899 9435
0700 2140 4270 5712 6660 7978 9446
0724 2574 4288 5844 6663 7979 9476
0814 3028 4421 5920 6672 8148 9486
0833 3066 4757 5968 6694 8212 9618
0895 3088 4821 6015 6742 8322 9997
0949 3344 4875 6028 6815 8401
1038 3480 4932 6075 7393 8420
1062 3523 5019 6111 7586 8477
1241 3546 5037 6155 7639 8606
1456 3662 5048 6186 7662 8694

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:20/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 939240
2nd Prize Rs.7000/- 62406
3rd Prize Rs.3500/-
11105 11862 28618 56012 65446
70780 74196 80755 89103 95229
4th Prize Rs.200/-
0636 1213 2228 3078 3702 4123 4472
5968 7366 9837
5th Prize Rs.100/-
0001 1529 1575 2429 5632 6385 6490
6781 6855 9939
6th Prize Rs.50/-
0102 1743 3024 4322 5929 7093 9038
0103 1763 3107 4394 5962 7102 9185
0131 1767 3357 4400 6419 7108 9259
0340 1889 3404 4566 6428 7444 9339
0385 2029 3712 4574 6452 7539 9458
0549 2094 3746 4581 6528 7672 9525
0664 2399 3890 4958 6599 7699 9679
0694 2480 3916 5025 6651 8148 9693
0751 2535 3961 5066 6687 8237 9704
1192 2626 3978 5234 6741 8393 9973
1253 2634 4007 5336 6861 8481
1411 2650 4092 5439 6965 8493
1424 2715 4178 5611 6990 8496
1549 2890 4276 5628 7004 8763
1679 2991 4307 5686 7077 8794

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 938904
2nd Prize Rs.7000/- 74307
3rd Prize Rs.3500/-
01642 04867 05741 32595 47810
49204 64107 72308 80614 99701
4th Prize Rs.200/-
2171 2454 2555 3920 4252 7037 8136
9103 9393 9567
5th Prize Rs.100/-
0730 2148 2255 2774 3493 4882 5019
7549 8650 8739
6th Prize Rs.50/-
0208 1911 3276 5128 6271 7621 8682
0258 2232 3297 5206 6361 7817 8706
0389 2236 3546 5254 6400 7980 8764
0393 2295 3701 5308 6452 8004 8858
0415 2509 3979 5474 6509 8024 9136
0598 2605 4150 5512 6518 8094 9154
1009 2678 4204 5567 6600 8320 9280
1013 2705 4290 5652 6674 8351 9338
1029 2736 4437 5724 6743 8366 9510
1098 2919 4446 5812 6749 8368 9577
1209 2928 4586 5842 6795 8468
1272 3045 4649 6028 6906 8501
1625 3129 4682 6034 6939 8539
1754 3194 4809 6116 6960 8643
1892 3224 4862 6266 7421 8657

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:20/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 598703
2nd Prize Rs.7000/- 65241
3rd Prize Rs.3500/-
19829 21443 32651 43615 54242
54803 65976 76541 87459 98509
4th Prize Rs.200/-
0551 0709 1775 2726 3703 4511 5119
5646 6280 9279
5th Prize Rs.100/-
0609 1320 3052 3532 3741 6924 7330
8160 9566 9715
6th Prize Rs.50/-
0109 1153 2561 4127 5357 8098 9262
0239 1158 2607 4278 5480 8126 9506
0429 1246 2669 4348 5489 8212 9626
0441 1338 2746 4361 5552 8340 9641
0670 1535 3089 4407 5672 8500 9656
0712 1541 3140 4438 5743 8573 9684
0751 1581 3229 4510 5758 8607 9695
0774 1707 3261 4652 6074 8641 9746
0791 1874 3321 4714 6448 8687 9767
0846 2173 3366 4730 6490 8842 9780
0851 2180 3491 4741 6591 8913
0884 2264 3730 4788 6900 8986
0992 2265 3820 4802 7006 8995
1028 2369 3829 4804 7086 9029
1103 2474 4030 5174 8041 9255

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 153763
2nd Prize Rs.7000/- 64748
3rd Prize Rs.3500/-
18696 29613 29938 31567 42582
53133 64265 75529 86882 97289
4th Prize Rs.200/-
1549 1928 2710 3371 5925 6450 8895
9131 9132 9891
5th Prize Rs.100/-
1502 2132 2579 2981 3370 3399 5935
6206 7297 9591
6th Prize Rs.50/-
0101 1426 3221 4772 6679 8067 9259
0193 1554 3238 5127 6871 8095 9620
0249 1600 3388 5204 6890 8111 9633
0304 1919 3791 5299 6910 8227 9648
0372 2075 3817 5532 6922 8371 9714
0389 2077 3845 5623 7510 8393 9716
0561 2205 3896 5651 7556 8614 9780
0614 2298 3986 5843 7629 8705 9841
0682 2517 4027 5901 7655 8745 9859
0940 2611 4282 5909 7801 8841 9975
1032 2639 4349 5911 7809 8854
1156 2730 4452 6200 7863 8920
1219 2756 4491 6216 7887 9002
1279 2778 4569 6553 7959 9134
1364 2906 4646 6586 8010 9185

# పాలిసెట్‌లో బాలికల హవా

≫ వెబ్‌సైటన్‌ను సందర్శించి ర్యాంకు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు.ఈ నెల 25వ తేదిన వెబ్ కౌన్సిలింగ్ తేదిల వివరాలు తెలుపుతూ పత్రికల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నెల29 నుండి పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్లుకు సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు ముందుగా వెబ్ అప్లికేషన్‌ల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుతం అదనంగా ఏర్పాటు చేసిన నాలుగు హెల్ప్‌లైన్ సెంటర్లతో కలిపి మొత్తం 39 హెల్ప్‌లైన్ సెంటర్లులో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.1 జూలై 2023 నుండి తరగతులు ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు.2023-24 విద్యా సంవత్సరం నుంచి నూతనంగా ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా బేతంచెర్ల, వైఎస్సాఆర్ కడప జిల్లా మైదుకూరు, అనంతపురం జిల్లా గుంతకల్లులో ప్రభుత్వ పాలిటెక్నికల్‌లలో అదనంగా చేర్చిన 840 సీట్లతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 87 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో 17,934 సీట్లు, ఒక ఎయిడెడ్ కాలేజీలో 125 సీట్లు, 177 ప్రైవేటు కాలేజీల్లో 59,058 సీట్లు మొత్తంగా తొలి ఏడాది పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు 77,177 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆయా పాలిటెక్నికల్ కాలేజీల్లో 31 బ్రాంచుల్లో రెండేళ్లు, మూడేళ్లు, మూడున్నరేళ్లు వ్యవధితో కూడిన డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఇటీవల 4000 మంది ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల విద్యార్దులకు పలు ప్రధాన ఉపాధి సంస్థల్లో ప్లేస్‌మెంట్ లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతి విద్య,శిక్షణ బోర్డు కార్యదర్శి కెవి రమణబాబు, జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు, సంబంధిత శాఖాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చర్చించేందుకు కమిటీ

≫లని కోరారు. అదేవిధంగా పారిశ్రామిక అవసరాలు కోసం భూమిని తీసుకున్న సమయంలో వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించడం భారమవుతోందని పారిశ్రామికవేత్తలు మంత్రి అమర్నాధ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమయంలో మంత్రి అమర్నాద్ జోక్యం చేసుకొని దీనిపై క్షుణంగా చర్చించి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రతి ఇండస్ట్రీయల్ ఏరియాలో పిహెచ్‌సి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సులో ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్ర పారిశ్రామిక విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చనుందని ఇందుకు పారిశ్రామికవేత్తల సహకారం కూడా ఎంతైనా అవసరమని అన్నారు. పారిశ్రామిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసి విశాఖలో విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో రెండు నెలలకు ఒకసారి సమావేశమై పారిశ్రామిక వేత్తల అవసరాలు పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అమర్నాధ్ తెలియజేశారు. ఇక విశాఖ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అధగమించి నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతామని చెప్పారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులు 15రోజుల్లో మొదలుపెట్టే అవకాశం ఉందని అమర్నాధ్ వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐఐ ప్రతినిధులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**21-5-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
విదియ రా.08-53; రోహిణి ఉ.08-20
వర్జ్యం మ.02-15 ల 03-56
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. శత్రువులపై విజయం.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసిపోతారు.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు బాగుంటుంది.

**తుల:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృశ్చికం:** డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**మకరం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మీనం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## లడ్డూ ట్రేల పక్కదారిపై విచారణ ముమ్మరం

### అసలు నిందితుల కోసం దర్యాప్తు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత లక్షలాదిమంది భక్తులు అంతటి పవిత్రంగా, ప్రియంగా భావించే గోవిందుని లడ్డూ ప్రసాదాలను పోటునుంచి వితరణశాలకు తరలించే సమయంలో కొన్ని ట్రేలను పక్కదారిపట్టించిన ఉదంతంపై విచారణ ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రిందట లడ్డూట్రేలను మాయంచేయడంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. రోజువారీగా 3.50లక్షల లడ్డూల వరకు తయారై వితరణశాలకు చేర్చుతారు. ఈప్రక్రియలో కీలకంగా లడ్డూమోత దారులు పాత్ర ఉంది. అయితే ట్రేలను పక్కదారి పట్టించి 50 రూపాయలను లడ్డూలను బ్లాక్‌లో విక్రయించేశారు. ఇప్పటికే తిరుమలలో భక్తులకు సకాలంలో సత్వరం లడ్డూప్రసాదాలను విక్రయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తుచేస్తున్నారు. లడ్డూ వితరణశాలలోని లడ్డూకౌంటర్ల నిర్వహణను బ్యాంకర్లకు అప్పగించేందుకు టిటిడి సుముఖత చూపుతోంది. ఈ నేపథ్యంలో లడ్డూట్రేలను మాయంచేయడం సంచలనంగా మారింది.




## 24న రూ.300 ఎస్ఇడి టికెట్ల కోటా విడుదల

**తిరుమల,మే20 ప్రభాతవార్తప్రతినిధి:** జూన్, జులై, ఆగస్టునెలలకు సంధించి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో 24న ఉదయం 10 గంటలకు టిటిడీ విడుదల చేయనుంది.



అంబాజీపేట శివారు చప్పిడివారిపాలెంలో పిడుగుపాటుకు గురై దగ్ధమవుతున్న కొబ్బరిచెట్లు

### పిడుగులు పడి నాలుగు

## కొబ్బరి చెట్లు దగ్ధం

**అంబాజీపేట,మే 20, ప్రభాతవార్త:** వాతావరణంలో సంభవించిన అకాల మార్పులతో ఆకాశం మేఘావృతమై, మెరుపులు,పిడుగుల శబ్దాలతో ఒక మోస్తరు వర్షం కురిసింది.పిడుగులు పడడంతో నాలుగు కొబ్బరిచెట్లు దగ్ధమయ్యియి.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ పరిధిలోని చప్పిడివారి పాలెంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా పిడుగులు పడడంతో నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధమయ్యి భయానక వాతావరణం నెలకొంది. చప్పిడివారి పాలెంలో గుబ్బల వెంకటేశ్వరరావుకు చెందిన కొబ్బరితోటలో పిడుగులు పడి,కొబ్బరి చెట్లు నుండి నిప్పురవ్వలు క్రిందకుపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అమలాపురం అగ్నిమాపక అధికారి కె.వి.ఎం.కొండబాబు తన సిబ్బందితో మంటలను అదుపు చేసారు.దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## సజావుగా సాగిన ఎపి లాసెట్ 2023 పరీక్ష

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 20, ప్రభాతవార్త :** ఎపి లా సెట్ 2023ప్రవేశ పరీక్ష 84కేంద్రాల్లో సజావుగా నిర్వహించినట్లు లా సెట్ చైర్మన్,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పి.రాజశేఖర్,కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ తెలిపారు.ఈ పరీక్షకు 19014 మంది ధరఖాస్తు చేసుకోగా 16203మంది మంది అభ్యర్థులు హాజరైనారు.అన్ని కేంద్రాల్లో సజావుగా విజయవంతంగా పరీక్ష జరగటానికి సహకరించిన చీఫ్ సూపరింటెం డెంట్‌లకు, ప్రత్యేక పరిశీలకు లకు, పరిశీలకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.లా సెట్ 2023కి అన్ని విధాల సహకారాన్ని అందించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డి, ఆచార్య రామ్మోహనరావు, ఆచార్య సుధీర్‌రెడ్డి అచార్య నజీర్ అహ్మద్, ఆచార్య మాధవి, కార్య నిర్వాహక సిబ్బందికి, సాంకేతిక సహకారాన్ని అందించిన టిసిఎస్ సిబ్బందికి లా సెట్ కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ ధన్యవాదాలుతెలిపారు. ఎఎన్‌యులోని కేంద్రాన్ని ఆచార్య పి.రాజశేఖర్,కన్వీనర్ సత్యనారాయణ కో-కన్వీనర్ ఆచార్య నాగరాజు, రిజిస్ట్రార్‌కరుణ,ఎఎన్‌యు లోని పరీక్షా కేంద్రాన్ని, రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి గుంటూరులోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు.

# ఆదాయాలు పెరిగాయి, ఖర్చులు తగ్గాయి

## శ్రీకాళహస్తి ఇఓ సాగర్‌బాబు



**శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఆదాయాలు ఈఏడాది రూ.50 కోట్లు పెరిగిందని ఇక పిఆర్‌సి అందించినా నిర్వహణ ఖర్చులు బాగా తగ్గాయని ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు శనివారం వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను వివరించారు. ఆలయ భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పవిత్రను కాపాడాల్సిన జవాబుదారి తనంను గుర్తించాలన్నారు. ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాష్ట్రంలోని పెద్ద దేవాలయాల్లో శ్రీకాళహస్తి ఒకటిగా ఉందన్నారు. ఆలయానికి ఈ ఏడాది భక్తుల సంఖ్య గతంకన్నా 30శాతం పెరిగారన్నారు. దాంతో సేవల ద్వారా వచ్చే ఆదాయాలతో పాటు హుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. గతంలో రూ.కోటి లోపల వచ్చే ఆదాయాలు నేడు కోటిన్నరకు పెరిగిందని వివరించారు.కాగా సేవల ద్వారా వచ్చే ఆదాయాలు భారీగా పెరిగిందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు పిఆర్‌సి ఈ ఏడాదికి సంబంధించి చెల్లించామన్నారు. ఒక్కొక్కరికి కనీసం రూ.40వేల నుంచి 70వేల వరకు లబ్ధి చేకూరిందన్నారు. అంతేకాక ఆరియర్స్ కూడా వచ్చిందన్నారు. గతంలో ఆలయ నిర్వహణ ఖర్చులు 28శాతం ఉండేదని ప్రస్తుతం 17శాతం మాత్రమే ఉందన్నారు. ఈ ఏడాది పిఆర్‌సి ఇచ్చాము కాబట్టి 17శాతం లేకుంటే ఇంకా తక్కువగా ఉండేదన్నారు.

**మాస్టర్ ప్లాన్‌కు ఒకే ఇల్లు అడ్డం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అమలుకు సన్నిధివీధిలోని ఒకే ఒక భవనం అడ్డంకిగా ఉందన్నారు.ఆ గృహ యజమాని శుక్రవారంకూడా వచ్చిచర్చించారన్నారు. ఆతను ప్రస్తుత రేట్ల ప్రకారం నష్టపరిహారం కోరుతున్నారని వివరించారు. ఆతనిని ఒప్పించుటకు ప్రయత్నిస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు.ఒక వేళ ఆతను సహకరించకుంటే ఫైలును రెవెన్యూశాఖకు పంపి తప్పని సరి భూసేకరణకు నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇక ఈపథకం సత్వర చేపట్టుటకు గతంలో చిత్తూరుజిల్లా కమిటిగా ఉండేదని దానిని తిరుపతి జిల్లా కమిటిగా అధికారులను నియమించాల్సి ఉందని వారు సమావేశం కావాల్సి ఉందని ఇఓ సాగర్‌బాబు వివరించారు.అంతేకాక ముంబైకు చెందిన ద్రోణాకంపెని రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఈ ఏజెన్సి మంత్రితో చర్చిస్తున్నారని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

**భక్తుల సదుపాయాలకు పెద్ద పీట:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులకు పెద్ద పీట వేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు శనివారం వివరించారు. ముఖ్యంగా లోబావిలో నిర్మించిన సత్రాల వద్దకు భక్తులను పంపుటకు సంబంధించి పరిశీలిస్తున్నామని ఇఓ తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో రాజీ లేకుండా ముందుకు వెళుతున్నాయని ఇఓ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఆ మూడురోజులు విఐపి బ్రేక్ దర్శన సిఫార్సులు రద్దు

## సుప్రభాతసేవ విచక్షణకోటా రద్దు

## గురువారం తిరుప్పావడ ఏకాంతం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్న సామాన్యభక్తుల సంఖ్య రద్దీకి అనుగుణంగా కొన్ని ఆర్జితసేవలు, వారాంతం శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ సిఫార్సులు, వేకువజామున సుప్రభాతసేవ తదితరాలన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం రద్దుచేసింది. ఇప్పటికే ఆ దిశగా అడుగులేస్తున్నట్లు గత వారం 'వార్త' ప్రముఖంగా ప్రచురించింది. రానున్న సోమవారం నుంచి ఈ స్వల్పమార్పులు అమలుకు సిద్ధమైంది. తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తుండటం, అసలే వేసవిసెలవులు రద్దీతో మరింత రెట్టింపయ్యింది. ఏకంగా సర్వదర్శనానికి 30నుంచి 40గంటలు సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీకి అనుగుణంగా మరింతమందికి ఉదయంవేళ సర్వదర్శనం కల్పించేలా ప్రణాళికలు అమలుకు సిద్ధమైంది. ఇకపై రానున్న వారంనుంచి జులై 15వరకు శుక్ర,శని,ఆదివారాల్లో భక్తులు వేచివుండే సమయంమరింత ఎక్కువగా ఉంటుంది. సామాన్యభక్తుల కోసం జూన్ 30వతేదీ వరకు స్వామివారి సేవలు, విఐపి బ్రేక్ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేసింది. శుక్ర,శని,ఆదివారాల్లో సుప్రభాతసేవ విచక్షణకోటాను రద్దుచేశారు. దీనివల్ల 20నిమిషాల సమయం ఆదా అవుతుంది. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుంది. తద్వారా 30 నిమిషాలు సమయం ఆదా అవుతుంది. శుక్ర, శని, ఆది వారాల్లో విఐపి దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. స్వయంగా వచ్చే విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తారు. దీనివల్ల ప్రతిరోజూ మూడుగంటలు సమయం ఆదా అవుతుంది. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేలాదిమంది సామాన్యభక్తులకు ఈ నిర్ణయాల వద్ద త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుంది.

# పాలిసెట్ ఫలితాల్లో 'తిరుమల' సువర్ణాధ్యాయం

## రాష్ట్రస్థాయిలో 11మందికి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు

## 14 మందికి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులు

## టాప్ హాండ్రెడ్‌లో 32 ర్యాంకులు

## వెల్లడించిన విద్యా సంస్థల చైర్మన్ తిరుమలరావు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే20, ప్రభాతవార్త:** ఎపి ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తమ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 11మందికి 120/120 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులను, 14మంది 119/120 మార్కులు సాధించి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులను, టాప్ హండ్రెడ్‌లో 32 ర్యాంకులను సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. పి.గేయ శ్రీసాయి హార్షిత్, ఎ.కృష్ణ సాహిత్, యు. జితు కౌముది, కె.వెంకట రామ వినీష్, డి.రూపిక, ఎస్.గౌతమ్, కె.యశ్వంత్ సాత్విక్, డి.ఆసిష్ సాయి శ్రీకర్, జి.గీతిక, వి.తేజశ్రీ, కె.శంకర్ మానిక్‌లు స్టేట్ ఫస్ట్ ర్యాంకును, కె.అభినవ్, పి.శరత్ సంతోష్, కెవిఆర్ ఎం. ఫణీంధ్ర, కెఎస్‌పాల్ రెడ్డి లు స్టేట్ 16వ ర్యాంకును, కె.సాయి శృజన, ఎల్.దర్శన్, సిహెచ్ సాయి కేశవ్ రామ్, టిబి రుత్విక్ రాజు, ఎల్.అభిషేక్, కె.యశ్వంత్ రాజులు స్టేట్ 25వ ర్యాంకును, టి.సాహిత్, ఎన్ఎస్ఎస్ చంద్ర హనుమాన్, కె.ప్రణీత్, డికె రామ్ కిరీటీ స్టేట్ 37వ ర్యాంకును సాధించారని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సరోజిని దేవి, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# పాలిసెట్లో ఆదిత్య విజయకేతనం

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఆదిత్య విద్యార్థి శశాంక్

**కాకినాడ సిటీ, మే20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పోలిసెట్ ఫలితాల్లో కాకినాడ ఆదిత్య స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సుమారు 15 మంది విద్యార్థులు ప్రథమ స్థానాల్లో ముందు నిలిచారు. ఆదిత్య పాఠశాలకు చెందిన విద్యార్థి గోనెల్ల శ్రీరామ శశాంక్ 120 మార్కులకు గానూ 120 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకును సాధించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదిత్య కళాశాలలో సంస్థ చైర్మన్ ఎన్.శేషారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడారు. గత కాలం నుండి ఇప్పటి వరకు పోలిసెట్లో ఏడు సార్లు ప్రథమ ర్యాంకు రాష్ట్ర స్థాయిలో సాధించడం ఆదిత్య విద్య సంస్థలకే గర్వకారణమన్నారు. ఇంకా తమ విద్యార్థులు పాలిసెట్లో ఎర్ర లక్ష్మీ కీర్తనకు 119, అందే శివ కార్త్కనకు 119, కంచెర్ల సాయి శ్రీహిత్కు 119, కొవ్వూరు ప్రసన్నకుమార్కు 119, గొల్లపల్లి లోషినికి 119, కాకి అనన్యకు 119, తంగెళ్ల సాత్విక్కి 119 మార్కులు సాధించి వరుసగా 16, 25, 37 ర్యాంకులను సాధించారన్నారు. అలాగే ఇంకా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 118, 117, మార్కులను సాధించి ఆదిత్యకు తిరుగులేని ఆదరణ ఉదని నిరూపించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య విద్యా సంస్థల కార్యదర్శి ఎన్‌కె దీపక్‌రెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, శ్రీనగర్ స్కూల్ ప్రిన్సిపల్ టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం

## హరనామస్మరణతో మార్మోగిన శైవాలయం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం శివభక్తులతో కిట కిట లాడింది. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తులకు తిప్పలే. సరైన సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలను సజావుగా సాగిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిటకిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవికావటంతో భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ధ తరువాత చూపటంలేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారులవ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాధీనం అన్నట్లు మారింది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు అత్యధిక భాగం 4వ గేటు ద్వారా వస్తున్నారు. సన్నిధివీది నుంచి టూరిస్టు బస్టాండుకు వెళ్లే బస్సులు భక్తులను 4వ గేటుద్వారా దింపి పంపిస్తున్నారు. దాంతో ఈ మార్గం రద్దీగా మారింది. ఇక గత వారం రోజులుగా ఎండలు దడపుట్టిస్తున్నాయి..దేవస్థానం ఎసిలు పెడుతున్నా సరిపోవటం లేదు.శనివారం భక్తులు పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న షెడ్డుల్లో సెదతీరటం కనబడింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.



ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఉపయోగానికి

# 'వేదిక్ హెరిటేజ్ కారిడార్'

## అందరికీ అనుకూలంగా చిత్రప్రదర్శన: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల, మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటుచేయడం ముఖ్య ఉద్దేశ్యమని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. పూర్వ కాలంలో సమాజానికి కావల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు తెలిపారు.

వేదాల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు తెలియజేయడం కోసం శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభించడం అభినందనీయమని ఇఓ ధర్మారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన హెరిటేజ్ కారిడార్‌ను టిటిడి జెఇఓ సదాభార్గవి, సనాతన జీవన ట్రస్ట్ అధ్యక్షులు శశిధర్, ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి ,మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టు డిప్యూటీ ఇవో విజయలక్ష్మీ, రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్‌తో కలసి ఇఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితమే అంతరిక్ష విజ్ఞానం, యాజమాన్య నిర్వహణ,గణితం, ఆరోగ్య సంరక్షణ, యోగా, ఆహారం తదితర విషయాలతో పాటు దాదాపు 190 అంశాలను సమగ్రంగా వేదాలలో పొందుపరిచారని గుర్తుచేశారు. వీటన్నింటిని గురించి నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేయడం సంతోషకరమన్నారు. వేదవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి రచించిన సంఫాక్ట్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, ఎస్సేస్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే రెండు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. పూర్వ కాలంలో సమాజానికి కావల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి వివరించారు.ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటుచేశామని వివరించారు. అనంతరం ఇఓ మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్టుమాస ప్రగతిపై సమీక్ష నిర్వహించారు.మ్యాన్‌స్క్రిప్ట్స్‌ను డిజిటైజ్ చేయాడానికి తిరుపతి, దాని సమీప ప్రాంతాల్లోని సంస్థలు, వ్యక్తులతో అవగాహన ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

## వేదవిశ్వవిద్యాలయంలో వేసవి యోగ శిక్షణ



**తిరుమల, మే 20 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో ఈ నెల 29 నుంచి జూన్ 17 వరకు 20 రోజులపాటు వేసవి యోగభ్యాస శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్న 12 సంవత్సరాలపైబడిన వారు 200 రూపాయల ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకుని శిక్షణ పొందవచ్చు.ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు విశ్వవిద్యాలయం ప్రాంగణం అన్న పూర్ణసదనంలో శిక్షణ ఉంటుంది. మరిన్ని వివరాలకోసం 9247210327, 9110503203 లను సంప్రదించవచ్చు.

## ఇస్రో యువికాలో విద్యార్థుల ఉత్సాహం

### షార్‌తో పాటు పలు ప్రాంతాల పర్యటన



యువికా కార్యక్రమంలో భాగంగా ఇసుజు కంపెనీ వద్ద విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ యువ శాస్త్రవేత్తలను తయారు చేయడానికి ప్రారంభించిన యువికా కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలోనూ 56 మంది విద్యార్థులు యువికాలో పాల్గొంటున్నారు. షార్‌లోని వివిధ అంతరిక్ష ప్రయోగ, పరిశోధనా కేంద్రాలను వీరు ఇప్పటికే సందర్శించారు. అంతరిక్షంలోకి రాకెట్ల ప్రయోగం, ఉపగ్రహాల ఉపయోగాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పలు కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. విజ్ఞానంతో పాటు వినోద విహార కార్యక్రమాలకు కూడా ఈ పిల్లలను ఇస్రో శాస్త్రవేత్తలు పలు ప్రదేశాలకు తీసుకెళ్లారు. ఇందులో భాగంగా భారీ పారిశ్రామికవాడ శ్రీసిటీలోని ఇసుజు కార్ల కంపెనీని యువికా బృందం సందర్శించింది. అక్కడ పారిశ్రామిక అభివృద్ధి, కార్ల తయారీ గురించి కూడా ఈ పిల్లలకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత తిరుపతిలోని రీజనల్ సైన్స్ సెంటర్‌ను శనివారం యువికా బృందం సందర్శించింది. కొందరు షార్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు కూడా వీరితో సహాయకులుగా వెళ్లి అక్కడి సిబ్బందితో మాట్లాడించారు. యువికా కార్యక్రమం గత ఏడాది కూడా శ్రీహరికోటతో పాటు వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. చిన్నతనం నుంచే అంతరిక్ష కార్యక్రమాల వైపు దృష్టిమరల్చే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించారు. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల్లో కార్యక్రమం అమలు చేస్తున్నారు.

# విరిగిన రైలు పట్టా వెల్డింగ్

## లోకో పైలట్ సమయస్ఫూర్తితో టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం



గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని మొలగవల్లి రైల్వే స్టేషన్‌లో విరిగిన రైలు కమ్మీ వెల్డింగ్

**గుంతకల్లు రైల్వే, మే 20 ప్రభాతవార్త :** రైల్వే లోకో పైలట్ సమయస్ఫూర్తితో.. చాకచక్యంగా వ్యవహరించడంతో టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్తున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలుకు శనివారం ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెలితే.. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో, వాడి-గుత్తి సెక్షన్‌లోని ఆస్పరి-మొలగపల్లి రైల్వే స్టేషన్ల మధ్య టాటా నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్తున్న నెంబర్ 18111 వారాంతపు ఎక్స్‌ప్రెస్‌లు మొలగవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వస్తున్న సమయంలో శనివారం తెల్లవారు జామున 05:40/45 ప్రాంతంలో, కిలోమీటరు నెంబర్ 465/21:23 మధ్య తీవ్ర స్థాయిలో రైలు కుదుపు (జర్క్)నకు గురైందని ఆ సమయంలో అక్కడ రైలు మార్గం పర్యవేక్షించే ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది ఎవరూ లేరని పేర్కొంటూ సదరు రైలు లోకో పైలెట్ జి.జగదీశ్వర్ మొలగపల్లి రైల్వే స్టేషన్ డిప్యూటీ స్టేషన్ మేనేజర్‌కు వ్రాత పూర్వకంగా సమాచారం అందించారు.

దీంతో అప్రమత్తమైన డిప్యూటీ స్టేషన్ మేనేజర్ ఇంజినీరింగ్ సిబ్బందిని వాకబు చేసి, రైలు కుదుపుకు గురైన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా రైలు మార్గం వెల్డింగ్ విరిగిపోయి, రైలు మార్గం రెండుగా విడిపోయి ఉంది. సకాలంలో లోకో పైలెట్ అప్రమత్తంగా కాకపోయి ఉంటే టాటానగర్-యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ ఘోర ప్రమాదానికి గురి అయి ఉండేది. ఈ సంఘటన కారణంగా ఈ మార్గం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లవలసిన పలు రైళ్లు తీవ్ర ఆలస్యంతో వెళ్లాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

ఆశ నిరాశల మధ్య వచ్చే నెలలో ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. దేశంలోని మొత్తం వర్షపాతంలో రుతుపవనాల వాటా 80శాతం,ఖరీఫ్ పంటల విత్తనాలు మొదటి వర్షంపై ఎక్కువగా ఆధార పడి ఉంటాయి.అనూహ్యత కారణంగా రుతుపవనాల రాక ఆలస్యం, తక్కువ వర్షం లేదా వరదలు కూడా సంభవించవచ్చు. అలాగే ప్రాంతాలు, పంటవారీగా ఖరీఫ్ సీజను వ్యవధి మారుతుంటుంది.ఈ సీజను జూన్‌లో ప్రారంభమై అక్టోబరునెలతో ముగుస్తుండగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రుతుపవనాల రాకను బట్టి పంటలను విత్తుతారు.మరోపక్క దేశానికిఅన్నం పెట్టే రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయి. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రైతులను, వ్యవసాయాన్ని పావుగా ఉపయోగించుకుంటున్నాయి.ఒక చేత్తో రైతులకు ఇచ్చినట్లే ఇచ్చి మరోచేత్తో తిరిగి వాటి కంటే మించి లాగుకుంటున్నాయి. రైతుల సంక్షేమంకోసం ఎక్కడాలేని పథకాలు అమలు చేస్తున్నామని,తద్వారా వారి బతుకులు మెరుగుపడ్డాయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా వారిపరిస్థితి మాత్రంఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అతివృష్టి, అనావృష్టి, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు,తెగుళ్ళు, పంటల బీమాను రాష్ట్రాలు అమలుచేయకపోవడం, కేంద్రం ప్రకటించే మద్దతు ధరలుగిట్టుబాటు కాకపోవడం,రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లలోఅక్రమాలు,దోపిడీ విధానాలు,రుణమాఫీని అమలు చేయకపోవడం, పెట్టుబడులకు తగినంత రుణాలను బ్యాంకులు మంజూరు చేయకపోవడంవంటి కారణాలతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోతున్నారు.వాటిని తీర్చే పరిస్థితిలేకపోగా, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆదుకోకపోవడంతో గత్యంతరం లేక పలువురు రైతులు ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలను నమ్ముకుంటున్నారు.

# రైతుకు ఖరీఫ్ కలిసొచ్చేనా?

సిహెచ్.వి.వి.రఘుబాబు

ఇప్పటికే ఎన్నో కష్టాలు, మరెన్నో నష్టాలు ఎదుర్కొంటున్న అన్నదాతలకు వచ్చే ఖరీఫ్ సీజను ఎంత వరకూ కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమవుతోంది. తెలంగాణలో వచ్చే వానాకాలం (ఖరీఫ్) సీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలను సాగు చేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అనుగుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. అయితే విత్తనాలకు రాయితీలను అమలు చేయకపోవడంతో రైతులకు పెద్ద భారం అవుతోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92 లక్షల ఎకరాల కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. కాగా తెలుగు రాష్ట్రాల్లో సాగు వ్యయం ఏటికేడాది పెరుగుతోంది. పీఎం కిసాన్ యోజన, రైతుబంధు, వైఎస్సార్ రైతు నేస్తం వంటి వాటిని అమలు చేస్తూ పెట్టుబడి నిమిత్తం రైతులకు కేంద్రం, రెండు రాష్ట్రాలు ఆర్థిక సాయం చేస్తున్నాయి. అయినా ఇవన్నీ ఏమూలకీ సరిపోవడం లేదు. వానాకాలం సీజను వచ్చిందంటే ఏ ఖర్చు ఎంత పెరుగుతాయోననే దిగులే అన్నదాతలను వెంటాడుతోంది. సగటున మూడేళ్లలో 40 శాతం మేర సాగు వ్యయం పెరిగింది. మద్దతుధర మాత్రం 13.50 శాతంలోపే పెరిగాయి. ఈ నేపథ్యంలో వానాకాలం సీజనులోసాగు చేయడం అన్నదాతలకు తలకు మించిన భారం కానుంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. అలాగే వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో సాగు చేయడం అన్నదాతలకు భారంగా పరిణమించింది. దీనికి తగినట్లుగా ప్రస్తుతం పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతోంది. సాగు విస్తీర్ణం పెరిగే కొద్దీ కూలీల లభ్యత బాగా తగ్గుతోంది. దీంతో ఈ సీజనులో పంటల సాగుకు సంబంధించి ట్రాక్టర్లు, నాట్లు వేసే మిషన్లు, కోసే యంత్రాల వంటి వినియోగం పెరిగి వాటికి డిమాండ్ ఏర్పడుతుండటంతో యంత్రాల యజమానులు కిరాయి రేట్లను భారీగా పెంచేస్తున్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వాల వైఫల్యం, నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయం కలిసిరాక, చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోగా, రుణాల వసూళ్లకు వత్తిళ్లు పెరగడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోర్టుల జోక్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రైతులు ఆత్మహత్యలు చేసుకునేందుకు కారణాలు, వాటికి పరిష్కారాలపై వివిధ వర్గాల అభిప్రాయాలను సేకరించినా అవి మూలపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో బోర్ల మీద ఆధారపడి దాదాపు 26 లక్షల విద్యుత్ కనెక్షన్లు



ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.50 లక్షల మోటారు పంప్‌సెట్లు ఉన్నాయి. అయితే భూగర్భజలాలు పడిపోవడంతో బోర్ల ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి మెట్ట ప్రాంతంలో లేదు. సాగునీటిని 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నా, అనాధికారిక కోతలు పెడుతోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలో మొక్కుబడిగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు 300 రూపాయల నుండి 400 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టం లేకుండా సహాయం చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని మాత్రం చేయడం లేదు. ఇక పెట్టుబడులకు అయ్యే ఖర్చును బ్యాంకులు రుణాలుగా ఇవ్వడం లేదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనను అడ్డం పెట్టుకుని అరకొరకగా రుణాలను అందిస్తున్నాయి. మిగిలిన రుణం కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. 20 నుండి 35 శాతం వడ్డీలకు ప్రైవేటు వ్యాపారులే రైతులకు దిక్కవుతున్నారు. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కేవలం 50 శాతం మంది రైతులకే బ్యాంకులు అరకొరగా రుణ సౌకర్యాన్ని కల్పిస్తుండగా, మిగిలిన 50 శాతం మంది రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధిక వడ్డీలతో పెరిగిపోయిన ప్రైవేటు అప్పులను తీర్చలేకపోతున్నారు. పెట్టుబడులకు సరిపడా అప్పులను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులపై వత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. దీనికి తగినట్లుగా తెలంగాణలో పంటల భీమా పథకం అమలు చేయకపోవడం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం రైతులకు అందడం లేదు. అలాగే వ్యవసాయ రంగంలో పాలనాపరమైన సంస్కరణలను అమలు చేయాల్సిన అవసరం రెండు ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. రైతుల ఆత్మహత్యలు గుర్తించే విధానాన్ని సులభతరం చేసేలా మార్గదర్శకాలను రూపొందించడంతోపాటు, బాధిత కుటుంబాలకు సహాయ చర్యల నిమిత్తం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో కచ్చితమైన కాలపరిమితి విధిస్తూ 421, 173 జివోలను సవరిస్తేనే రైతులకు ఆదాయ భద్రత, ఆత్మగౌరంతో కూడిన జీవితాన్ని కల్పించినట్లవుతుంది. రైతులకు సకాలంలో తగినంత రుణ సౌకర్యం కల్పించి, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నివారించి లాభసాటి ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుంది. దీనికితోడు విస్తరణ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపరిహారం, బీమా సౌకర్యం విధిగా అందించాల్సి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం తప్పనిసరి చేయాలి. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడం, వాటి ఖర్చులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతీ గ్రామంలోనూ విస్తరణ వ్యవస్థను పటిష్టం చేయడం, మెట్ట ప్రాంతాలకు అవసరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సి ఉంది. ఆరుతడి పంటల దిగుబడులను పెంచడానికి విస్తృతమైన పరిశోధనలు జరగడం ద్వారా, ఉత్పత్తి ఖర్చులు తగ్గించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకు రుణాల నుంచి బీమా పథకాలను వేరుచేసి, బీమాను అన్ని పంటలకు విస్తరింప చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సన్న,చిన్నకారు, పేద రైతుల బీమా ప్రీమియంను ప్రభుత్వాలే చెల్లించేందుకు ముందుకు రావాలి. కౌలు రైతులతో సహా సాగుదారులందరికీ రుణ సౌకర్యాన్ని ఒక హక్కుగా కల్పించాలి. అలాగే రుణ మాఫీని ఒకే దఫా అమలు చేసి, కొత్త రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో రుణ మాఫీ అమలు చేయకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకపోగా, వడ్డీలు, అపరాధ వడ్డీలు, చక్రవడ్డీలు అన్నీ కలసి అసలు కంటే మించి అప్పుల్లో రైతులు కూరుకుపోయారు. విత్తన విధానాన్ని, నియంత్రణ వ్యస్థను, సదుపాయాలను కల్పించే దిశగా చట్టాలు తేవాలి. వ్యవసాయ విధానాన్ని ప్రకటించడం ద్వారా మేలు జరిగేందుకు రెండు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా కరవు మాన్యువల్‌లో సమగ్ర మార్పులు చేసే దిశగా ప్రభుత్వాలు సిద్ధం కావాలి. కరవు మండలాలను నిర్ధారించేందుకు ప్రక్రియను పునర్నిర్వహించి, వ్యవసాయేతర అవసరాలకు వ్యవసాయ భూములను మార్చకుండా ఆపాల్సి ఉంది. రెండు రాష్ట్రాల స్థాయిల్లో రైతుల కమిషన్లు, మిషన్ రైతు మిత్రులను సైతం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి, అప్పుడే రైతుల జీవితాల్లో వెలుగు నింపినట్లవుతుంది. ●

విశ్లేషణ

కర్ణాటక

# రాజకీయ 'సిద్ధు'డు..

ఎ.వి.వి ప్రసాద్

సిద్ధరామయ్య మొత్తానికి సిఎం పీఠం అధిష్టించారు. కన్నడనాట కాంగ్రెస్ సాధించిన విజయం సామాన్యమైనదేమీకాదు. 36 యేళ్ల తర్వాత మళ్లీ భారీ మెజారిటీ వచ్చింది. దానికి పైకి కనిపించే కారణం ప్రధానంగా ఇద్దరు నేతలు.ఒకరు సిద్ధరామయ్య అయితే, మరొకరు డి.కె.శివకుమార్. ఇద్దరూ అగ్రనేతలే. ఈసారి కాంగ్రెస్‌ను ఏ విధంగానైనా గెలిపించాలనే ఏకైక లక్ష్యంతో తమ మధ్యగల విభేదాలను కూడా పక్కన పెట్టి ఒకేబాటలో నడిచారు. దాని ఫలితంగానే కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించింది. అయితే వారిద్దరిలో సిఎం పదవికి ఎవరు ఎక్కువ అర్హులు? అనే అంశం మీద దాదాపు ఐదు రోజులు ప్రతిష్టంభన ఏర్పడింది. పార్టీ అధిష్టానానికి కూడా ఇదిపెద్ద తలనొప్పిగా మారింది. సిద్దరామయ్య గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నారు గనుక ఈసారి తనకే సిఎం పీఠం లభించవచ్చని శివకుమార్ ఆశించారు. అధిష్టానం నుంచి కూడా ఒక దశలో అటువంటి సంకేతాలే అందాయి.దానితో పార్టీని గట్టెక్కించడానికి తన సర్వశక్తులు ఒడ్డి శివకుమార్ కృషి చేశారు. కానీ ఫలితాలు వచ్చినతర్వాత అధిష్టానం సిద్దరామయ్య వైపు మొగ్గ చూపుతున్నదని తెలియడంతో 'నాకు ఇవ్వకపోయినా పర్వాలేదు, సిద్దరామయ్యకు మాత్రం ఇవ్వొద్దు'అంటూ అధిష్టానంతో తలపడ్డారు.అదే మరకొరు అయి ఉంటే సస్పెండయ్యేవారేమో! సిద్దరామయ్యను, శివకుమారును త్రాసులో ఉంచితే మొగ్గ అటే చూపడంతో, చివరికి సోనియాగాంధి రంగంలోకి దిగి బుజ్జగించడంతో డికె ఒక అడుగు వెనక్కి వేయడం, సిద్దరామయ్య సింహాసనం అధిష్టించడం జరిగిపోయాయి. ఈమొత్తం హైడ్రామాలో సిద్దరామయ్య తిప్పిన చక్రం కూడా తక్కువేమీకాదు. రెండున్నర దశాబ్దాలపాటు జనతా పరివార్‌లోనే ఉన్న సిద్దరామయ్య అనుకోని విధంగా కాంగ్రెస్‌లోకి వచ్చారు. కానీ శివకుమార్ మొదటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉండి, అంచెలంచెలుగా పార్టీలో కీలకం అయ్యారు. ఒకప్పుడు కాంగ్రెస్ పొడ అంటేనే సిద్దరామయ్యకు గిట్టేదికాదు. కానీ పార్టీలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ వెనుదిరిగి చూడక్కరలేని విజయాలనే సాధించారు. కాకలు తీరిన యోధుడుగా గుర్తింపు పొందారు. అహింద (బలహీనవర్గాలు) సముదాయానికి ప్రతినిధిగా నిలబడిన సిద్దరామయ్యకు అభిమానగుణం చాలా ఎక్కువ.అదే ఆయన్ని సిఎం పీఠానికి దగ్గర చేసింది. ఆయన తొలిసారి 1983లో భారతీయ లోక్‌దళ్ తరఫున మైసూరులోని చాముండేశ్వరి క్షేత్రం నుంచి ఎన్నికయ్యారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన సిద్దరామయ్య రామకృష్ణహెగ్డే, దేవెగౌడ మంత్రివర్గాల్లో ఇంతకుముందు పనిచేశారు. 2013లో కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడానికి ఆయనే కారణమని చెబుతారు. దానికి ముందు జరిగిన ఒక పరిణామమే ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చేట్లు చేసింది. ఆయన జెడి(ఎస్)లో ఉన్నప్పుడు



సిద్దరామయ్య

దేవెగౌడ కుటుంబ రాజకీయాల పట్ల విసుగుచెంది, 'అహింద' (బడుగు)లతో ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేశారు. తనదైన రాజకీయ గ్రూపును ఆయన తయారు చేసుకొనడంతో దేవెగౌడ ఆగ్రహం చెంది 2006లో పార్టీ నుంచి ఆయన్ని బహిష్కరించారు. సమాంతర న్యాయకత్వాన్ని జీర్ణించుకోలేని దేవెగౌడ సిద్దరామయ్యను వదిలించుకోవడంతో అది ఆ తర్వాత ఆయన అభివృద్ధికి మరింతగా దోహదం చేసింది. అప్పట్లో బిజెపి కూడా ఆయన్ని ఆహ్వానించింది కానీ కాంగ్రెస్‌వైపే ఆయన మొగ్గ చూపడంతో అనతికాలంలోనే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. 2008లో కాంగ్రెస్ పార్టీ తరఫున తొలిసారి గెలిచి, సిఎల్‌పి నేతగా కూడా ఎన్నికయ్యారు. ఇక అప్పటి నుంచి రాజకీయంగా శిఖరాగ్రానికి చేరుకున్నారు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో ఘనవిజయం సాధించడం, ఆ విజయానికి పూర్తి బాధ్యత సిద్దరామయ్యది కావడంతో, చాలా తేలికగానే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అప్పట్లో ఆయనకు ఇటువంటి పోటీ ఎదురుకాలేదు. రాజకీయాల్లో ధనబలాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే సిద్దరామయ్య ఒకానొక దశలో రాజకీయ సన్యాసం తీసుకోనున్నట్లు కూడా ప్రకటించారు. అయితే అది అంత తేలిక కాదని గ్రహించి, రాజకీయాల్లోనే కొనసాగడంతో ఇప్పటికి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మూడో పెద్ద సామాజిక వర్గమైన కురుబకు చెందిన సిద్దరామయ్య (75) మొదటి నుంచి ప్రాక్టీసు చేసి రైతుల సమస్యల మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. అప్పటి నుంచి రైతులు, బడుగుల వర్గాలలో ఆయనకు మద్దతుదారులు భారీ సంఖ్యలోనే తయారయ్యారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్, జెడి(ఎస్) సంకీర్ణ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిద్దరామయ్య అప్పట్లోనే సిఎం కావాలనే బలమైన ఆకాంక్షతో రాష్ట్రమంతా పర్యటించి వెనుకబడిన వర్గాల వారిని సమైక్యపరిచే కార్యక్రమం ప్రారంభించారు. ఆయన కార్యకలాపాలు రుచించని దేవగౌడ తొలుత పదవి నుంచి, తర్వాత పార్టీ నుంచి తప్పించారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరి అదే విధానం కొనసాగించిన సిద్దరామయ్య బడుగువర్గాల నేతగా ప్రాచుర్యంలోకి వచ్చారు. 2013లో సిఎం అయిన తర్వాత అయిదేళ్లూ పదవిలో కొనసాగింది కూడా దేవరాజ్ అర్స్ తర్వాత ఆయనే. బడుగువర్గాలలో ఆయనకు గల పట్టు పార్టీలో కీలక స్థానానికి చేర్చింది. అదే ఇప్పుడు మళ్లీ సిఎం పదవిని కట్టబెట్టింది. రాజకీయ 'సిద్ధు'డుగా పేరుతెచ్చుకొన్న సిద్దరామయ్య శివకుమార్‌ను డిప్యూటీగా ఉంచుకొని ఏ వ్యూహంతో ముందుకు వెళ్తారో చూడాలి. సిద్దరామయ్య రాజకీయం మిగిలినవారికంటె ఎంత విభిన్నమో ముందు ముందు తెలుస్తుంది. 30 నెలల తర్వాత తన సీటు శివకుమార్‌కు ఇస్తారో, లేక తానే కొనసాగుతారో వేచి చూడాలి. ●


విశ్లేషణ

పాకిస్థాన్

# ఇమ్రాన్ ఇంట్లో ఉగ్రవాదులా?

గన్ని మోహన్

మన పొరుగు దేశం మాజీ ప్రధాని ఇపుడు తీవ్రమైన చిక్కుల్లో ఇరుక్కున్నారు. ఒకప్పుడు ప్రాణభయం కలిగించిన ఈ నాయకుడు ఇపుడు తనే స్వయంగా ప్రాణభయంతో వణికిపోతున్నాడు. ఆయనే పిటిఐ అధినేత, మాజీ క్రికెటర్, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్. సుమారు 120కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడంతోపాటు ప్రధాని హోదాలో తనకు వచ్చిన బహుమతులను తక్కువ రేటుకు సాధించి బయట మార్కెట్‌లో అధికరేట్లకు విక్రయించారన్న అభియోగాలు కూడా నమోదయ్యాయి. వీటితోపాటు ఇమ్రాన్ భార్యపేరిట ఉన్న ట్రస్టుకు భూకేటాయింపులు వంటి అభియోగాలతో ఆయనపై కేసులునమోదుచేసారు. పాకిస్థాన్ అవినీతి నిరోధక శాఖ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో ఇపుడు పాక్ ప్రధానిని బోనులో నిలబెట్టేందుకు గత అక్రమాలు, లోపాలు పాలనాపరమైన సాంకేతిక లోపాలను కూడా విడిచిపెట్టడంలేదు.అయితే మిలిటరీ పెత్తనం అత్యధికంగా ఉండే పాకిస్థాన్‌లో ఇవన్నీ సహజమే. గత పాలకులు, గత ప్రభుత్వాలుకూడా ఇదేవిధానాన్ని అనుసరించాయి. కొందరు ప్రతినిధులు అయితే జైళ్లపాలయ్యారు. మరికొందరు దేశం విడిచిపోయారు. ఇప్పటికీ కొందరునాయకులు సౌదీ అరేబియా, బ్రిటన్ వంటి దేశాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఇపుడు ఈ జాబితాలో మాజీ ప్రధాని ఇమ్రాన్ చేరారు. ఈనెల 9వతేదీ ఇమ్రాన్ అరెస్టుసందర్భంగా పిటిఐ మద్దతుదారులు, ఇమ్రాన్ అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు పాల్పడ్డారు. అనేక సైనిక స్థావరాలపైదాడులకు సైతం ఉపక్రమించారు. ఆ ఆస్తులపై దాడికి దిగిన ఆందోళనకారులందరూ ఇమ్రాన్ ఇంట్లోనే నక్కిఉన్నారని ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం ఆరోపించింది. దీనికితోడు పంజాబ్ ఆపద్ధర్మ సమాచారమంత్రి అమీర్ మీర్‌మాట్లాడుతూ లాహోర్‌లోని ఇమ్రాన్ నివాసంలో 30నుంచి 40మందికిపైగా ఉగ్రవాదులు తలదాచుకుంటున్నారని ఆరోపించారు. 24 గంటల్లో తన ఇంట్లో ఉన్నవారందరినీ అప్పగించాలని ఇమ్రాన్‌కు అల్టిమేటమ్ జారీచేసారు. ఆనాటి అల్లర్లకు సంబంధించి పంజాబ్‌ప్రావిన్స్ ప్రభుత్వం సుమారు 2200 మంది వ్యక్తులపేర్లతో జాబితానుతయారుచేసి ఇమ్రాన్‌ఖాన్‌కు అందచేసింది.మహిళా పోలీస్ అధికారితోపాటు ఎస్‌పి హోదా కలిగిన ఒక కమాండెంట్‌బృందం ఇమ్రాన్ ఇంట్లో సోదాలునిర్వహించాల్సి ఉందని కూడా నోటీసులో వెల్లడించింది. లాహోర్ డివిజన్ కమిషనర్ కూడా ఈ బృందం వెంట ఉంటారని షరీఫ్‌ప్రభుత్వం నోటీసుల్లో వెల్లడించింది. ఈ బృందం మొత్తం ఇమ్రాన్ నివాసం లోని అణువణువూ శోదించింది. అనుమానం ఉన్న ప్రాంతాలన్నింటిపైనా నిఘా పెంచింది. ఇమ్రాన్ అదృష్టం కొద్దీ ఇక్కడ ఎవ్వరూ దొరకలేదు. అయితే అధికారపక్షంమాత్రం ముందుగానే దాడుల సమాచారం లీక్ కావడంవల్ల అందరినీ తప్పించారని ఆరోపణలు చేసింది. ఏది ఏమైనా ఇమ్రాన్ ఉగ్రవాదులక ఆశ్రయం ఇచ్చారన్న వార్త ఇపుడు భారత్ లాంటి దేశాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా దొరికింది. ఇప్పటికే బెయిల్‌మీద ఉన్న ఇమ్రాన్ ఖాన్‌వచ్చేనెల 2వ తేదీ తర్వాత మరికొన్ని కేసుల్లో విచారణను ఎదుర్కొంటారని సమాచారం. ఇమ్రాన్ అరెస్టు సందర్భంగా పిటిఐ మద్దతుదారులు పాక్ చరిత్రలో మొట్టమొదటిసారి భారీ ఎత్తున అల్లర్లకు పాల్పడిన సంగతి తెలిసిందే. తమ నేత అరెస్టును నిరసిస్తూ ఏకంగా పాక్ సైనిక స్థావరాలపైనే దాడులకు దిగారు. రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయంపైనా దాడులుచేసారు. లాహోర్‌లోని ఒక సైనిక కమాండర్ ఇంటినిసైతం దగ్ధంచేసారు. ఈ ఘర్షణల్లో సుమారు పదిమందికిపైగ అమృతిచెందారు. అనేక వందలమంది గాయాలపాలయ్యారు. ఖాన్ పార్టీ నేతలు సుమారుగా 40 మంది తమ పార్టీ కార్యకర్తలు సెక్యూరిటీ సిబ్బందికాల్పుల్లో అమరులయ్యారని ఆరోపించింది. ఇపప్పటికే లాహోర్, రావల్పిండి, పంజాబ్‌ప్రావిన్స్ వంటి ప్రాంతాల్లో ఏడు వేలమందికిపైగా పిటిఐ కార్యకర్తలను అరెస్టులుచేసింది. వీరిలో నాలుగువేలమంది పంజాబ్‌ప్రాంతానికి చెందినవారే కావడం విశేషం. ఇమ్రాన్‌ఖాన్‌కు లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంనుంచి 14 మంది ఉగ్రవాదులుతప్పించుకోవాలని చూస్తుంటే వారిని అరెస్టుచేసామని ఆర్మీసైతం ప్రకటించింది. అమెరికా ఇతర విదేశీ కుట్రలసాయంతోనే తనప్రభుత్వాన్ని కూల్చివేతకు దేశంలోని విద్రోహులు కుట్రలుచేసారని ఆరోపిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఇపుడు తన ఇంట్లోనే ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారన్న పోలీసుల ఆరోపణలతో మరోసారి వార్తల్లోకి వచ్చారు. ఇప్పటికే ఒక్కొక్కటిగా కేసులు విచారణను ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌పై నమోదయిన మొత్తం కేసులు విచారణ జరిగితే ఆయన జీవితకాలంకూడా సరిపోదన్నది నిర్వివాదాంశం.ఇమ్రాన్‌ప్రభుత్వ పతనానికి ప్రధానంగా రష్యా,చైనా, అఫ్ఘానిస్థాన్‌దేశాలపట్ల అనుసరించిన విదేశాంగ విధానాలేనని చెప్పక తప్పదు. ఆయన పదవీచ్యుతిని పక్కనపెడితే ఇపుడు ఆయనపై నమోదయిన కేసుల విచారణ ఇపుడు కీలకం కానున్నది. పాకిస్థాన్‌లో అత్యున్నతస్థాయి విచారణసంస్థ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో. ఇక్కడ కేసులునమోదయితే ఆ విచారణ ఏళ్లకొద్దీ కొనసాగుతుందన్నది నగ్నసత్యం. అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇపుడు ఇతర నేతల తరహాలోనే విదేశాల్లో తలదాచుకునేపరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఇమ్రాన్ దేశం విడిచి వెళ్లేందుకు ఆదేశ సుప్రీం కోర్టు ఎటూ ఆమోదించదు. కాబట్టి పాలకపక్షానికి ఇపుడు ఇమ్రాన్‌ను రాజకీయంగా పూర్తిగా అణిచివేసేందుకు ఇదే సరైన మార్గం అని ఎంచుకున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఈ కేసుల పరంపరను ఇపుడు ఇమ్రాన్ ఎలా ఎదుర్కొంటారన్నది కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఇమ్రాన్‌ఖాన్

# సాంకేతికతతోనే దేశాభివృద్ధి సాధ్యం!

డా.శెట్టెం అంజనేయులు

బండి చక్రం నుండి ఇంటర్నెట్ వరకు ప్రతి ఆవిష్కరణ మానవ చరిత్రలో ఒక విప్లవాన్ని సృష్టించి, అతని సుఖవంతమైన జీవనానికి సేవకుడిగా రూపాంతరం చెందింది.నూటనలభై రెండు కోట్ల పైచిలుకు జనావళికి ఆవాసమైన భారతావని ఆది నుంచి నవ ఆవిష్కరణల అమృత భాండాగారమే. చరిత్ర పూర్వం నుంచి ప్రపంచం నలుచెరుగుల జిజ్ఞాసకలిగిన ఎందరినో జ్ఞాన సముపార్జనకు సూదింటిరాయిలా ఆకర్షించి సమస్త శాస్త్ర పండితులుగా సృజన శీలురుగా తీర్చిదిద్దిన జ్ఞానదాత, విశ్వగురువు మన పుణ్యభూమి. నేటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో అద్భుతాలను సృష్టిస్తూ భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. నాలుగో పారిశ్రామిక విప్లవ వీచికాలైన కృత్రిమమేధా, ఇంటర్నెట్ ఆఫ్‌థింగ్స్, రోబోటిక్స్, నానోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, స్వయం చాలిత మోటార్ వాహనాలు, వినియోగంలో మన శాస్త్ర,సాంకేతిక నిపుణులు ప్రపంచం అబ్బురపడేలా తమ మేధస్సును చాటుకుంటున్నారు. పరిశోధనలతో ఆయారంగాల్లో తమదైన పరిష్కారాలు ఆవిష్కరిస్తూ అభివృద్ధి చెందిన దేశాలకు సైతం స్ఫూర్తిదాయకంగా భారత్ నిలుస్తున్నది. అయితే నేటికీ మనదేశంలో గ్రామీణ పేద, మధ్యతరగతి ప్రజలకు నవీన ఆవిష్కరణ ఫలాలు అందక మూఢనమ్మకాలు, సాంప్రదాయాల ముసుగులో మగ్గిపోతున్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్, స్వామినాథన్ చెప్పినట్లు చేరవలసిన వారికి చేరనప్పుడు శాస్త్ర పరిశోధనలు కొరకాకుండా పోతాయి. అందుకే దేశం నుండి పేదరికాన్ని పారదోలి ఆరోగ్యకరమైన జ్ఞానాధార భారతావని పునర్నిర్మాణానికి నవీన సాంకేతికత ఫలాలను సమాజంలో అట్టడుగు ప్రజానీకానికి అందేటట్లు చేయాలి. అందుకుగాను దేశంలోని వ్యవసాయం, వాహనవైద్యం, విద్యవంటి రంగాలను శీఘ్రగతిన సాంకేతీకరించాలి. ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత్‌లో వ్యవసాయం ఎంతో ప్రగతి సాధించింది. హరిత విప్లవంతో మిగులు ధాన్యాలను పండించగలుగుతున్నాం. అనుబంధ రంగాలైన పాడి,పౌల్ట్రీ, మత్స్య పరిశ్రమలలో స్వాలంబన సాధించాం.దీనికి కారణం ఎల్లలెరుగని సాంకేతికతను ఒడిసిపట్టినందువల్లే.అయినా సగటు రైతుల సంక్షోభం అలాగే ఉంటుంది.కరవులు, అకాల వర్షాలు,కుండపోత వానలు, ఎన్ని మందులకు లొంగని తెగుళ్ల,వంటివి మిరప, వరి, అరటి, మామిడి రైతులకు ప్రతియేడు కన్నీరే మిగులుస్తున్నాయి.దీనితో సాగుదారులు వ్యవసాయాన్ని వదిలి మరోరంగంలో స్థిరపడుతున్నారు. ఏళ్లతరబడి రసాయన ఎరువులు ముమ్మరంగా వాడడం వల్ల పొలాలు ఏటికేడు నిస్సారమవుతున్నాయి. నీటిలోని క్లోరైడ్ భూమిపైకి అధికంగా చేరడం మూలాన పంట భూములు, చౌడు భూములుగామారుతున్నాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి లెక్కల ప్రకారం దేశంలో 1.73 కోట్ల ఎకరాల్లో చౌడు భూములు విస్తరిస్తే మన రాష్ట్రంలో పదిలక్షల ఎకరాల్లో విస్తరించాయి. ఇటువంటి భూములలో సాగు ఏమాత్రం గిట్టుబాటు కాదు. ఎంతటి జ్ఞాన సంపన్నుడైన మనిషి ఒక అంగుళంభూమిని కూడా సృష్టించలేడు. ఉన్న భూమిని పంటలు పండే నేలగా మార్చుకొని జీవించాలి. అందుకు తక్కువ నీటితో పండే వంగడా లను సృష్టించుకోవాలి. చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిచ్చే పర్యావరణహిత జన్యుమార్పిడి పంటలను ప్రోత్సహించాలి.అధిక ఉష్ణోగ్రతకు అధిక వర్షాలకు కూడా తట్టుకొని పండే వంగడాలను సృష్టించి త్వరితగతిన ప్రయోగశాల నుండి పొలానికిఅందించాలి. మనదేశానికిరైతు భద్రతే ఆహార భద్రత. తద్వారా దేశ ఆర్థిక భద్రత పరిపుష్టి అవుతుంది. 2015 నాటి పారిస్ వాతావరణ ఒప్పందం (కాప్-21) మొదలు 2022 షర్మ్-ఎల్-షేక్ (కాప్- 27)ఒప్పందంవరకు ప్రపంచ దేశాలు అనేక తీర్మానాలు చేశాయి. అందులో ముఖ్యమైనది భూ వాతావరణ ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక విప్లవం ముందున్న దానికన్నా1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మించకుండా నియంత్రించాలి. ఇందుకు 2070 నాటికి భారత్ కార్బన్ ఉద్గారాలను నికర శూన్యస్థాయికి చేర్చాలి. ఈ లక్ష్యాన్ని అందుకోవడానికి 2025 నాటికి ఎలక్ట్రికల్ వాహనాల మార్కెట్ వాటా ఐదు శాతం,2030 నాటికి 30శాతం పెంచాలి. దీనికి దేశ రవాణారంగాన్ని క్రమేపి ఈ -మొబిలిటీకి మార్చాలి. సాంప్ర దాయ ఇంధనాలతో నడిచే వాహనాల స్థానే ఎలక్ట్రికల్ కార్లు, బస్సులు, ట్రక్కులు లారీలను



ప్రవేశపెట్టాలి. ఇది అంత సులభం కాదు. కారణం మామూలు డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాల ధరల కన్నా వీటిధర 80 శాతం అధికం. ఛార్జింగ్ సమస్యలు మైలేజీ పరమైన ఆందోళనలు సరేసరి. బ్యాటరీల దిగుమతి చేసుకోవడం కొనసాగినంత కాలం వాహనాల ధర అధికస్థాయి లోనే ఉంటాయి. బ్యాటరీలు దేశీయంగా తయారీకి అవసరమైన సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రభావశీలంగా ఎదగకపోతే పెట్రో లియం దిగుమతులతో భవిష్యత్తులో ద్రవ్యోల్బణం పెరుగుదల ఊహించని రీతిగా ఉండవచ్చు. మనదేశం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరోగ్యరంగంలో కోట్లపెట్టుబడులు పెట్టి సామాన్యులకు సైతం మంచి వైద్యం అందించడంలో ఎంతో విజయం సాధించింది. అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చినప్పుడు మెడికల్ టెక్నాలజీ, వైద్యపరికరాలలో స్వాలంబన విషయంలో మనమెంతో వెనుకబడిపోయాం. సింగపూర్, జపాన్, జర్మనీ వంటి దేశాలలో కృత్రిమ మేధా, రోబోటిక్స్‌ను ఉపయోగించి సంక్లిష్ట శాస్త్రచికిత్సలు చేస్తుంటే దేశంలో గ్రామీణ, పేద,మధ్యతరగతి ప్రజలకు రోగనిర్ధారణ పరీక్షలకై వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రైవేట్ వైద్యశాలలను పోషిస్తున్నారు. దీనికి కారణంగా వ్యవస్థీకృత వైఫల్యమే. ఆధునిక సాంకేతికతతో ఈ వైఫల్యాలను అధిగమించవచ్చు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రతివైద్య పరికరానికి ఒక గుర్తింపు నెంబరుతోపాటు బార్కోడుతో ట్యాగ్ చేయాలి.ఆస్పత్రులలోని పరికరాలన్నింటిని క్రిటికల్, నాన్ క్రిటికల్‌గా రెండు విభాగాలుగా చేయాలి. క్రిటికల్ పరికరాలను 24 గంటల్లో నాన్ క్రిటికల్ పరికరాలను ఏడు రోజుల్లోగా మరమ్మతులు పూర్తి చేయాల్సిందిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఖరారు చేయాలి. వైద్యపరికరాల నిర్వహణకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి డాష్ బోర్డును ఏర్పాటు చేయాలి. యాప్‌లో ప్రతి ఆస్పత్రికి ఒక లాగిన్ కేటా యించాలి. దేశం ఎదుర్కొనే మరో సంక్షోభం అడవుల విస్తీర్ణం తరిగిపోవడం. భారత అటవీసర్వే నివేదిక 2021 ప్రకారం దేశం అడవుల విస్తీర్ణం 80.9 మిలియన్ హెక్టార్లు. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 24.62శాతం మాత్రమే. అడవులు అంతరించిపోవడా నికి ప్రధానకారణం కార్చిచ్చులు. వాతావరణంలో మార్పుల మూలంగా అడవుల్లో కార్చిచ్చులు ఏర్పడి లక్షల ఎకరాల అడవిని ప్రపంచవ్యాప్తంగా దహించి వేస్తున్నాయి. మంటలు ఆర్పడం అంత సులభం కాకపోవచ్చు. అయినప్పటికీ ప్రాథమిక స్థాయిలో సాంకేతికత, కనెక్టివిటీతో మంటలను నియంత్రించవచ్చు. ఇలా ఎన్నిస్థానిక, జాతీయ సంక్షోభాలనైనా సాంకేతికత అనుసంధానంతో పరిష్కరించవచ్చు. అందుకు కావలసినది నిపుణులైన శ్రామికశక్తి నాణ్యమైన ఆధునిక సాంకేతికపరికరాలు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో శ్రామిక శక్తివాటా 68 శాతం. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలతోపోలిస్తే మనదేశ శ్రామిక శక్తి అగ్రస్థానంలో ఉంది. అయితే నిపుణులై కార్మికులు మూడుశాతం మాత్రమే. ఒక యేడాదిలో వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసుకుని కళాశాల ఉంచి బయటపడుతున్న వారి సంఖ్య సుమారు 2.5 కోట్లమంది.ఇందులో 70వేల మంది మాత్రమే ఉద్యోగాలు లభించి జీవితంలో స్థిరపడుతున్నారు. మిగిలిన 1.8 కోట్ల మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇలా ప్రతి సంవత్సరం నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూపోతే సహజ వనరులపై ఒత్తిడి పెరిగి జనాభా విపత్తుగా మారుతుంది. ఇటువంటి పరిస్థితి రాకుండా ప్రాథమిక పాఠశాల నుంచి ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలు అందించగల పాఠ్య ప్రణాళికను రూపొందించాలి. మాధ్యమికస్థాయి నుంచి పాఠశాలలు పరిశ్రమల మధ్యసమన్వయం పెరిగి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఇచ్చి పరిశ్రమలకు అవసరమైన శిక్షణను అందచేయాలి. ఉన్నత విద్యాసంస్థలలో ఇన్నోవేషన్ లాబ్స్‌సంఖ్య భారీగా పెరగాలి.5జి టెక్నాలజీ సేవలు దేశ ప్రజలకు అందుబాటులోకివచ్చిన తర్వాత కూడా ప్రభుత్వపాఠశాలల్లో సుద్దముక్క, నల్లబల్ల విద్యాబోధన స్థానంలో ఇంటరాక్టివ్ స్మార్ట్ బోర్డర్స్ టీచింగ్ రావాలి. మార్కులు,ర్యాంకులు చట్రంలో ఇరుక్కుపోయిన మనవిద్యావ్యవస్థలో విద్యార్థులు నవతరం వైజ్ఞానం స్పృహను పెంపొందించే శిష్ట గురువులను ప్రభుత్వం నియమించాలి.విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని సృజనాత్మకతను పెంచి నైపుణ్యాలను నేర్పించే పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలి.దేశానికి మొత్తంజనాభాలో 20సంవత్సరాలు నిండిన వారు 42 శాతానికపైగా ఉన్నారు. వీరందరికీ అవసరమైన నైపుణ్యాలను నేర్పికార్మిక శక్తిగా తీర్చిదిద్దే బాధ్యత జాతీయనైపుణ్య అభివృద్ధిసంస్థ తీసుకోవాలి.అప్పుడే భారత యువత సాంకేతిక విజ్ఞాన రంగంలోనవీన విప్లవం సృష్టిస్తుంది. ●



## తొలి కేబినెట్‌లోనే ఎన్నికల ఐదు హామీల అమలుకు సంతకం

### ఏడాదికి 50 వేల కోట్లు ఖర్చవుతుందన్న సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, మే 20:** ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక మంత్రివర్గం మొదటి సమావేశం లోనే ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు నిర్ణయించారు. ఎన్నికల్లో ఐదు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటి అమలుకు ఏటా 50 వేల కోట్లురూపాయలు ఖర్చవుతాయని ఇప్పటికే అం చనాలు వెలువడ్డాయి. ప్రమాణస్వీకారం అనంతరం జరిగిన మొదటి కేబినెట్‌సమావేశంలోనే హామీల అమలుకు శ్రీకారంచుట్టారు. గృహజ్యోతిపథకం కింద 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. ఈ ఖర్చు సాలీనా 1200 కోట్లు వరకూ ఉంటుందని అంచనా. హామీల అమలుకు అయ్యే 50వేల కోట్లు ప్రభుత్వానికి పెద్ద భారం కాదని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ గృహలక్ష్మిపథకం కింద మహిళలకు రెండువేల రూపాయలు ఇవ్వనున్నారు. అలాగే నిరుద్యోగ పట్ట భద్రులకు నెలకు 3వేల రూపాయలు రెండేళ్లపాటు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. ఇక కర్ణాటక బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం ఉంటుంది. ఉచితప్రయాణంకోసం పాసులు జారీచేస్తామని ప్ర కటించారు. ఈస్కీం కేవలం కన్నడిగులకు మాత్ర మేనని, బయటి వ్యక్తులకు కాదని తేల్చారు. బడ్జెట్ భారం ఎంతయినప్పటికీ ఈస్కీంను అమలు చేస్తామని ప్రకటించారు. స్కీంలవారీగా జరిగే మొత్తం ఖర్చు వివరాలను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి ప్రకటిస్తామని సిఎం సిద్ద రామయ్య తెలిపారు. నిరుద్యోగ యువత అంటే ఏ కేటగిరీ కిందకు వస్తారు. వీరికి ఏపథకం కింద వీరికి లబ్దిచేకూర్చడం అన్నది కూడా నిర్ణయిస్తామని సిఎం వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు తొలిమూడు రోజులు పాటు జరుగుతాయని, సోమవారం నుంచి బుధవారం వరకూ సమావేశాలు ఉంటాయన్నారు. అత్యంత సీని యర్ ఎమ్మెల్యే ఆర్‌వి దేశ్‌పాండేను ప్రొటెమ్ స్పీకర్‌గా నిర్ణయించామని, ఆయనే ఎమ్మెల్యేల చేత ప్రమాణాలుచేయిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లోనే అసెంబ్లీ స్పీకర్‌ను కూడా ఎన్ను కోవడం జరుగుతుందన్నారు.

# కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్

### సిఎంగా సిద్ధరామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌లు ప్రమాణం, వారితోపాటే మరో ఎనిమిది మంది మంత్రులు కూడా...

**బెంగళూరు, మే 20:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా సీని యర్‌నేత సిద్దరామయ్య శనివారం ప్రమాణస్వీకారం చేసారు. ఆయనతోపాటే ఉపముఖ్యమంత్రిగా డికెశివకుమార్ ప్రమాణంచేసారు. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ వీరిచేత ప్రమాణంచేయించారు. నగరంలోని కంఠీరవ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విపక్షనేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రమాణస్వీకారానికి ముందు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్, ప్రియాంక గాంధీలకు శివకుమార్ స్వయంగా సాదర స్వాగతం పలికారు. దగ్గరుండి వారిని వేదికవద్దకు తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అభ్యర్ధి ఎంపికపై సుదీర్ఘ తర్జనభర్జనల తర్వాత శివకుమార్‌ను హైక మాండ్ ఒప్పించి డిప్యూటీ సిఎం పదవికి ఖరారు చేసింది. పార్టీప్రయోజనాలదృష్ట్యా తలవంచుతానని, పార్లమెంటు ఎన్నికలు ముందున్నందున తగ్గాల్సి వచ్చిందని శివకుమార్ ఇప్పటికే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఆయన కోరుకున్న మంత్రిపదవి బెర్త్‌లను ఆయనకు కేటాయించడంతోపాటు ఆయన అను యాయులకుసైతం మంత్రివర్గంలో సీట్లకేటాయింపు ఉంటుందని ఆయన చేసిన డిమాండ్‌కు హైకమాండ్ అంగీకరించింది. ఇందులోభాగంగానే ఇపుడు ప్రమాణ స్వీకారోత్సవంలో వీరిద్దరితోపాటు మరో ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. మాజీ ఉపముఖ్యమంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు జి.పరమేశ్వర, కెహెచ్ మునియప్ప, కెజె జార్జ్, ఎంబి పాటిల్ సతీష్ జర్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, బిజడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ లతో గవర్నర్ గెహ్లోత్ ప్రమాణస్వీకారం చేయిం చారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గేకు కేబినెట్‌లో చోటు లభించింది. అన్ని సామాజికవర్గాలకు కేబినెట్‌లో సమతూకం పాటించేలా కేబినెట్‌లో మంత్రిపదవులు కేటాయిం చినట్లు పార్టీ ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నిర్ణీత 12.30గంటలకే ప్రమాణస్వీకారం ప్రారం భించారు. నేతలిద్దరు వేదికపై కనిపించగానే అభి మానులు, మద్దతుదారులు భారీఎత్తున నినాదాలు చేసి చప్పట్లు చరిచారు. అభివాదంగా ప్రియాంక, రాహుల్‌గాంధీలకూడా వేదికపైకి రాగానే అభిమా నుల్లో సంతోషం అవధులు దాటింది. ముందు సిఎంగా సిద్దరామయ్య ప్రమాణస్వీకారం పూర్తికాగానే గవర్నర్ డిప్యూటీసిఎంగా డికెశివకుమార్‌చేత ప్రమా ణం చేయించారు. ఆతర్వాత వెంటనే శివకుమార్ రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలకు నమస్కారం చేసారు. ఎనిమిదిమంది మంత్రుల్లో పరమేశ్వర రాజ్యాంగంపైప్రమాణంచేయగా, సతీష్ జర్కిహోళి బుద్ధ, బసవన్న, అంబేద్కర్‌ల పేర్లను చెపుతూ ప్రమాణంచేసారు. ఇతర మంత్రులు ముని యప్ప, జార్జి, పాటిల్, ప్రియాంక ఖర్గేలు భగవంతుని పేర్లమీదుగప్రమాణంచేసారు. మాజీ మంత్రి రామలింగారెడ్డి ప్రమాణస్వీకారంలో ఎవరిపేరును





ఉదహరించలేదు. బిజడ్ జమీర్ అహ్మ దిఖాన్ మాత్రం తనతల్లి,అల్లాపేరులను చెపుతూ ప్రమాణం చేసారు. వీరందరిచేత ప్రమాణాలు ఒక్కొక్కరికి నిమి షంసగటుకంటే ఎక్కువసమయం తీసుకోలేదు. మొత్తం ప్రమాణస్వీకారకార్యక్రమం 32నిమిషాల్లోనే ముగి సింది. 12.30గంటలకు ప్రారంభం అయింది.

**ప్రముఖులందరికీ వివిఐపి గ్యాలరీ:** తమిళనాడు ఎంఎన్ఎం అధినేత, ప్రముఖ నటుడు కమల్‌హాసన్, శివరాజ్‌కుమార్, భావన, సాధుకోకిల, దునియా విజయ్‌లు వంటి చిత్రసీమ ప్రముఖులు వేదికపైకి వచ్చారు వీరందరికీ వివిఐపి విభాగంలో సీట్లుకేటాయిం చారు. వీరిని ప్రత్యేక భద్రతా సిబ్బంది వెంట తోడ్కొని వెళ్లారు.

**ముఖ్యమంత్రులు, మాజీ సిఎంలు హాజరు:** కాగా ప్రమాణ స్వీకారోత్సవానికి తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బీహార్‌సిఎం నితీష్‌కుమార్, జార్ఖండ్‌సిఎం హేమంత్‌సోరెన్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్, బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్‌లు హాజరు అయ్యారు. తృణమూల్‌కాంగ్రెస్ తరపున ఎంపి కాకోలిఘోష్ దస్తిదార్, మాజీ ముఖ్యమంత్రులు మెహబూబా ముఫ్తీ, ఫరూక్ అబ్దుల్లాలు కూడా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 779, మృతులు 3

### దేశంలో మొత్తం బాధితులు 4,49,85,705

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 779 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,85,705 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,45,206 మంది కోలుకోగా 8675మంది దేశంలోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,824చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,68,737కి చేరగా,80,19,669మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,04,743కి చేరింది.అందులో 68,29,802మంది కోలు కున్నారు. 71,913మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,040కి చేరింది.అందులో 40,47,459మంది కోలుకు న్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడు లో కరోనాబాధితులసంఖ్య 36,10,381కి చేరింది. అందులో 35,72,160మంది కోలుకున్నారు. 38,078మంది మరణించారు.




## 68.87 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 68.77 లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, మే 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మొత్తం 68.87 కోట్లమందికికరోనాసోకి 68.77 లక్షలమంది చనిపో యారు. మరో 38,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5868 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.81 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.32 లక్షలమంది చని పోయారు. మరో 6298 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23కోట్లకుపైగా ఉండగా మరో 25.19 లక్షలమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,630 మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది.రికవరీలు 20.09కోట్లకుపైగా నమో దుకాగా మరో 1.47కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా ఉంటే వారిలో 13.55 లక్షల మంది చనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవ రీలు 6.64కోట్లకుపైగా నమోదు కాగా మరో 8,57,179మందిపరిస్థితి ఆందోళనకరంగా మా రింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచని పోయారు. రికవరీలు 1.21 కోట్కలకుపైగా నమోద య్యాయి. మరో4,79,261 మందిపరిస్థితి ఆందో ళనకరంగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.43 కోట్ల కుపైగా బాధితులుంటే వారిలో 27,779 మంది చని పోయారు.రికవరీలు 1.41కోట్లకుపైగానమోదు కాగా మరో1,43,857మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాలు బులిటెన్లు విడుదల చేసాయి.

## ఢిల్లీ సిక్కుదాడుల కేసు: మాజీ మంత్రి జగదీష్ టైట్లర్‌పై సిబిఐ ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, మే 20:** దేశరాజధానిలో 1984లో జరిగిన సిక్కులపై దాడుల సంఘటనకు సంబం ధించి మూడు హత్యలకేసుల్లో మాజీ మంత్రి కాంగ్రెస్‌నాయకుడు జగదీష్ టైట్లర్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ నిందితుడిగా చేర్చింది. ఈమేరకు సిబిఐ ఛార్జిషీట్‌ను కూడా దాఖలుచేసింది. ఢిల్లీలోని పుల్ బాంగాష్ ప్రాంతంలో జరిగిన అల్లర్లలో ముగ్గురు హత్యలకు టైట్లర్‌కు సంబంధం ఉందని సిబిఐ వెల్లడించింది. రౌస్ అవెన్యూ జిల్లాకోర్టులో మాజీ ఎంపి కూడా అయిన టైట్లర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసినట్లు వెల్లడించింది. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలోజరిగిన అల్లర్లకు సంబంధించిన కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. 2005 నవంబరు 25వ తేదీ సిబిఐ కేసునమోదుచేఇసంది. గురుద్వారా పుల్‌బంగాష్ ప్రాంతంలో జరిగింది. ఆజాద్‌మార్కెట్, బారా హిందూరావ్ ప్రాంతాల్లో మార్కెట్లను దగ్ధంచేసారు. సర్దార్‌ఠాకూర్‌సింగ్, బాదల్‌సింగ్ గురుచరణ్



సింగ్‌లను సజీవదహనం చేసారు. 1984 నవంబరు ఒకటవ తేదీ ఈ సంఘటన జరిగిందని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. జస్టిస్ నానావతి కమిషన్ విచారణకు 2000వ సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. 1984 సిక్కు దాడులకు సంబం ధించిన కేసు తదనంతరం సిబిఐ దర్యాప్తు చేప ట్టింది. కమిషన్ నివేదికను పరిగణనలోనికి తీసు కున్న కేంద్రం సిబిఐకి అప్పగించడంతో మాజీ ఎంపి, మరికొందరు కాంగ్రెస్‌నేతలపై కేసులు నమోదు చేసి ఛార్జిషీటును దాఖలుచేసింది

## వేసవి రద్దీకోసం రైల్వేల్లో 380 ప్రత్యేకరైళ్లు

**న్యూఢిల్లీ, మే 20:** వేసవి తాకిడిని తట్టుకునేందుకువీలుగా రైల్వేశాఖ మొత్తం 380 ప్రత్యేరైళ్లను నడుపు తున్నట్లు ప్రకటించింది. పాట్నా, ఢిల్లీ, విశాఖపట్టణం, ముంబై వంటి ప్రధాన నగరాలకు 6369 ట్రిప్పులతో ఈ రైళ్ల నడుస్తాయి. గత ఏడాది వేసవిలో 348 ప్రత్యేకరైళ్లతో 4599 ట్రిప్పులు నడిపామని, ఈ ఏడాది అదనంగా 1779 ట్రిప్పులు ఎక్కువ నడిపేందుకు నిర్ణయించింది. గత వేసవిలో ఒక్కోరైలుకు సగటున 13.2 ట్రిప్పులు కేటాయించగా ఈ ఏడాది ఆసంఖ్య 16.8గా ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. పాట్నా సికింద్రాబాద్, పాట్నా,యశ్వంతపూర్, బరౌనీ ముజఫరాపూర్, ఢిల్లీ,పాట్నా ఢిల్లీకత్రా, చండీఘడ్ గోరఖ్ పూర్, ఆనంద్‌విహార్, పాట్నా, విశాఖపట్నటంపూరీ హైరా, ముంబయి పాట్నా, ముంబయి గోరక్‌పూర్ నగరాలమధ్య ఈ వేసవి రైళ్లు నడుస్తాయని రైల్వేశాఖప్రకటించింది. కాగా దక్షిణమధ్యరైల్వే 784 ట్రిప్పులు నడుపుతోంది.వాయవ్యరైల్వే 400ట్రిప్పులు నడుపుతోంది.తూర్పుసెంట్రల్‌రైల్వే 380 ట్రిప్పులునడుపుతోంది. ఉత్తరరైల్వేకూడా ఈ ఏడాది 324 ట్రిప్పులు నడిపేందుకునిర్ణయించినట్లు రైల్వేశాఖ వెల్లడించింది.

## ఇమ్రాన్ మద్దతుదారులు 120 మందిని

# తక్షణమే విడుదల చేయాలి: పాకిస్థాన్ కోర్టు ఆదేశం

**లాహోర్, మే 20:** 120 మందికిపైగా పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులను విడుదల చేయాలని ప్రభుత్వానికి శనివారం పాక్ లోని ఓ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 9న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్టుకు నిరసనగా దేశవ్యాప్తంగా చెలరేగిన హింసలో భాగంగా పంజాబ్ ప్రావిన్స్‌లో వీరిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్న సంగతి విదితమే. ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్‌సాఫ్ (పిటిఐ)కి చెందిన 123 మంది పార్టీ కార్యకర్తలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లాహోర్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, వారిని విడుదల చేయాలని కోరుతూ పిటిఐ పార్టీ నాయకుడు ఫారుఖ్‌హబీబ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన లాహోర్ హైకోర్టులోని జస్టిస్ అన్వరుల్ హక్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఫైసలాబాద్‌లో అరెస్టు చేసిన పార్టీ కార్యక ర్తలు ప్రస్తుతం పంజాబ్‌లోని వివిధ జైళ్లలో నిర్బం ధంలో ఉన్నారు. ఈ నెల 9న ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టుకు హాజరైన మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కోర్టు ప్రాంగణంలోనే పారామిలిటరీ పాకిస్థాన్ రేంజర్స్ అరెస్టు చేసిన తర్వాత దేశవ్యాప్తంగా అశాంతి చెలరేగింది. పాకి స్థాన్ చరిత్రలోనే మొదటిసారిగా ఆందోళనకారులు రావల్పిండిలోని సైనిక ప్రధానకార్యాలయంలో దాడికి దిగడమేకాకుండా లాహోర్‌లోని కార్ప్స్ కమాండర్స్ హౌస్ (జిన్నా హౌస్)ను దగ్ధంచేశారు. ఇదిలా ఉం డగా.. దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటన ల్లో పిటిఐ కార్యకర్తలు పది మంది మృతి చెందారని పోలీసులు చెబుతుండగా, భద్రతా దళాల కాల్పుల్లో తమ పార్టీకార్యకర్తలు 40మంది ప్రాణాలు పోగొట్టు కున్నారని పిటిఐ పేర్కొన్నది. ఈ నెల 15న దేశం లోని సైనిక స్థావరాలు, పౌరుల ఆవాసాలపై దాడు లు చేసిన, కాల్పులు జరిపిన వారిని దేశంలోని చట్టాల మేరకు కోర్టు ముందు నిలిపి న్యాయం చేస్తా మని సైనిక ఉన్నతాధికారులు ప్రతిజ్ఞ చేశారు. దేశ వ్యాప్తంగా ఏడువేల మందికిపైగా ఇమ్రాన్‌ఖాన్ పార్టీ కార్యకర్తలను పోలీసులు, వివిధ చట్టబద్ధమైన సం స్థలు అరెస్టు చేయగా వీరిలో నాలుగువేల మందిని ఒక్క పంజాబ్‌లోనే అరెస్టు చేశారు. ఈ నెల 9న దేశ వ్యాప్తంగా చెలరేగిన హింసకు సంబంధించి దాదాపు 138 కేసుల్లో 500 మంది మహిళా కార్యకర్తల కోసం పోలీసులు గాలిస్తున్నారని పంజాబ్ తాత్కాలిక ముఖ్యమంత్రి మోహసిన్ నఖ్వీ తెలిపారు. అయితే పిటిఐకి చెందిన మహిళా కార్యకర్తలను పురుష పోలీసు అధికారులు అరెస్టు చేయకూడదని ఆదేశాలు



జారీ చేశామని, ఏదిఏమైనా దేశ సైనిక స్థావరాలపై దాడికి పాల్పడి, హింసాకాండకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి చట్టం ముందు నిలపాల్సిన అవసరం ఉందని నఖ్వీ ఓ ప్రకటనలో నొక్కి చెప్పారు. హిం సాకాండ సందర్భంగా అరెస్టు చేసిన దాదాపు నాలుగువేలకుపైగా ఆందోళనకారులను విచారణ చేసే సందర్భంలో వారి హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని ఈ మేరకు హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యు) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను పాకిస్థాన్ అధికారులు ఏకపక్షంగా అరెస్టు చేయడానికి ముగింపు పలకాలని హెచ్‌ఆర్‌డబ్ల్యు అసోసియేట్ ఆసియా డైరెక్టర్ పాట్రీసియా గాస్‌మాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు ఉగ్ర కేసుల్లో ఇమ్రాన్‌ఖాన్‌కు జూన్ 2 వరకు బెయిల్‌ను ఉగ్ర వ్యతిరేక కోర్టు శుక్రవారం ఆమోదించింది.

## అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సహా

# 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం



**మాస్కో, మే 20:** ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగదిస్తున్న రష్యాపై మరింతగా ఆంక్షల చట్రం బిగించాలని పశ్చిమదేశాలునిర్ణయించాయి. దీనిపై స్పందించిన రష్యా ప్రతిచర్యలకు పూనుకుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రముఖ కమెడియన్ స్టీఫెన్‌కోల్‌బెర్గ్‌సహా 500 మంది అమెరికన్లు తమదేశంలోకి అడుగుపెట్టకుండా రష్యా నిషేధం విధించింది. రష్యా విదేశాంగశాఖ ఈ జాబితానుప్రకటించింది. 45 మంది అమెరికా చట్ట సభల సభ్యులు, మాజీ రాయబారులు ఈజాబితాలో ఉన్నారు. వ్యక్తులపరంగా ఏఏ కారణాలతో వీరిపై నిషేధం విధించారన్న అంశాన్ని మాస్కో విదే శాంగశాఖ వెల్లడించలేదు. అయితే రష్యాపై వ్యతిరే కతను వ్యాప్తిచేయడం, ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరాచేయడం వంటి కారణాలతో ఈనిషేధం అమలుచేసినట్లు ప్రకటించింది. ఈ ఆంక్షలతోపాటు రష్యా చెరలో ఉన్న వాల్‌స్ట్రీట్ జర్నల్ ఇవాన్ గెర్ ష్కోవిచ్‌కు కాన్సులర్ యాక్సెస్ ఇవ్వాలని అమెరికా చేసిన అభ్యర్ధనను కూడా రష్యా తిరస్కరించింది. గతనెల రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ అమెరికా పర్యటనకువెళ్లగా ఆపర్యటనను కవర్‌చేసేం దుకు రష్యన్ జర్నలిస్టులకు అగ్రరాజ్యం వీసాలను తిరస్కరించింది. ఆచర్యకు ప్రతిస్పందనగానే వాన్‌కు కాన్సులర్ యాక్సెస్‌ను తిరస్కరించినట్లు మాస్కో వెల్లడించింది. గూఢచర్యం కేసులో ఇవాన్‌ను ఈ ఏడాది మార్చిలో రష్యా పోలీసులు అరెస్టుచేసారు. రష్యాపై ఇప్పటికే విధించినవాటికి అదనంగా మరిన్ని నిషేధాజ్ఞలు అమల్లోకి తీసుకురావాలని పశ్చిమ దేశాలు నిర్ణయించాయి. తాజాగా జపాన్‌లో జరుగు తున్న శక్తివంతమైన జి7 దేశాల సదస్సులో దీనిపై తీర్మానం తీసుకురానున్నాయి. తాజా ఆంక్షల్లో భాగంగా రష్యాకు చెందిన దాదాపు 70 కంపెనీలపై అమెరికా నిషేధం విధించనున్నట్లు తెలుస్తోంది. జి7 లోని ఇతర సభ్యదేశాలు కూడా అదేబాటలో నడవ నున్నట్లు అమెరికాకు చెందిన ఒక అధికారి చెప్పారు. రష్యాను మరింతగా ఏకాకిని చేయడమే తమ లక్ష్య మని వెల్లడించారు. ఈక్రమంలోనే మాస్కో ఇలాంటి ప్రతిచర్యలకు దిగిందని తెలుస్తోంది.



# ఢిల్లీలో తేలని బదలీల పంచాయితీ

## కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై మళ్లీ సుప్రీంకు ఆప్

**న్యూఢిల్లీ, మే 20:** దేశరాజధాని ఢిల్లీలోప్రభుత్వాధి కారులపై ఎవరి నియంత్రణ ఉండాలన్న విషయమై కొన్నేళ్లుగా కేంద్రం ఆప్‌ప్రభుత్వం మధ్య పోరాటం జరుగుతున్న సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పువచ్చినా ఓ కొలిక్కిరాలేదు. దాంతో ఈ పం చాయితీ మరోసారి అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. ఢిల్లీలోప్రభుత్వ అధికారులపై నియంత్రణ విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఢిల్లీప్రభుత్వానికి అనుకూల తీర్పుఇచ్చింది. ఐఎఎస్‌లుసహా ప్రభుత్వ అధికారులు బదలీలు నియామకాలపై స్థానిక ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ఢిల్లీ సిఎం అర వింద్ కేజ్రీవాల్ చర్యలు ప్రారంభించారు. సేవల విభాగంలో కార్యదర్శి ఆశిష్‌మోరేను బదిలీ చేసారు.కానీ అందుకు కేంద్రం అడ్డుతగిలింది. అధికా రుల బదలీలు నియామకాలవిషయంలో లెఫ్టినెంట్‌గవర్నర్‌ను తుది మధ్యవర్తిగాచేస్తూ శుక్రవారమే కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చింది. వెంటనే ఇటీవల వచ్చిన కీలక తీర్పుపై సమీక్ష కోరుతూ మరో పిటిషన్ సుప్రీంకోర్టులో రివ్యూపి టిషన్ వేసింది. దీనితో ఇపుడు ఈ ఆర్డినెన్స్‌పై సుప్రీంకోర్టుకువెళ్లేందుకు కేజ్రీవాల్ సర్కారు కూడా సిద్ధం అయింది. ఈ ఆర్డినెన్స్ పార్లమెంట్‌లో ఆమోదం పొందదని కేజ్రీవాల్‌ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న అభిషేక్‌సింఘ్వీ అన్నారు. మీరు మ్యాచ్ ఓడిపోయినపుడు నిబంధనలు మార్చుతుంటారని కేంద్రంపై నిశితంగా విమర్శలు చేసారు. ఇదిలా ఉంటే కేంద్రం తన ఆర్డినెన్స్‌ద్వారా నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీసెస్ అథారిటీని ఏర్పాటుచేసింది. బదలీలు,నియామకాలపై ఈ అథారిటీయే నిర్ణయం తీసుకుంటుంది. అందులో ముఖ్యమంత్రిచైర్‌పర్సన్, చీఫ్‌సెక్రటరీ, ప్రిన్సిపల్ హోంసెక్రటరీలు సభ్యులుగా ఉంటారు. మెజార్టీ ఓటుద్వారా నిర్ణయిస్తారు. ఎప్పుడైనా ఓటింగ్‌లో తేలని అంశం ఉంటే దానిపై తుదినిర్ణయాధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటుంది.

## రెండువేల నోట్ల ఉపసంహారణ వెంటనే రాజస్థాన్ సెక్రటేరియట్‌లో రూ.2.31 కోట్ల నగదు వెలికితీత

**జైపూర్, మే 20:** దేశంలో చెలామణిలో ఉన్న రెండువేల నోట్లను ఉపసంహారిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కీలకప్రకటన చేసిన మరుసటిరోజే రాజస్థాన్‌లోని ఒక ప్రభుత్వ కార్యాలయంలో పెద్ద ఎత్తున నోట్లకట్టలు బయటపడి కలకలంరేపాయి. రాష్ట్రరాజధాని జైపూర్‌లోన ఇయోజనాభవన్ బేస్‌మెంట్‌లో లెక్కల్లోకిరాని రూ.2.31 కోట్ల నగదు, కిలో బంగారాన్ని అధికారులు గుర్తించారు. సెల్లార్ లోని తాళం వేసిన ఓ అల్మారాలో ఈసొమ్ము బయటపడింది. ఈ యోజనాభవన్‌లో ఐటివిభాగం, జన్ ఆధార్ వంటి ఆఫీసులున్నాయి. ఈ భవనం బేస్‌మెంట్‌లో కొన్ని అల్మారాలు ఉండగా వాటిని చాలా నెలలుగా ఉపయోగించడంలేదు. దీనితో తాళాలు వేసిఉంచారు. శుక్రవారం ఏదో అవసరం కోసం ఈ అల్మారాలను తెరిస్తే అందులో ఒకట్రాలీ



సూట్‌కేస్ కనిపించింది. ఈ సూట్‌కేస్‌ను తెరిచి చూడగా పెద్ద మొత్తంలో నగదు, బంగారం ఉన్నాయి. దీనితో ఐటి శాఖ అదనపు డైరెక్టర్ మహేశ్‌గుప్తా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు దర్యాప్తుచేపట్టారు. ఆ సూట్‌కేసులో మొత్తం 2.31 కోట్లవిలువైన రు.2వేలునోట్లు, రూ.500 నోట్లను గుర్తించారు. దీనితోపాటు కిలో బంగారు బిస్కెట్లు ఉన్నట్లు పోలీసులుతెలిపారు. ఈ ఘటన గురించి తెలియగానే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌కు అధికా రులు సమాచారం ఇచ్చారు.రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డిజిపి, జైపూర్ కమిషనర్ హుటాహుటిన రాత్రి మీడియా సమావేశంనిర్వహించారు. డబ్బు, బం గారంతోపాటు కొన్ని ఫైళ్లు కూడా అందులో ఉన్నాయి. వాటిని డిజిటలైజ్‌చేసాం. తాళాలువేసిన మరో రెండు కప్‌బోర్డులను కూడా తెరిచాం. ఈ బేస్‌మెంట్‌ను ఎక్కువగా ఆధార్ విభాగంసిబ్బంది వినియోగిస్తారని,ఏడుగురు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని సిసిసిటివి ఫుటేజ్‌కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సొమ్ము ఎవరిది, ఎక్కడి నుంచి వచ్చింది త్వరలోనే వెలికితీస్తామని జైపూర్ కమిషనర్ ఆనంద్ శ్రీవాస్తవ తెలిపారు.

## విద్యుత్ బకాయిలు కొత్త యజమాని నుండి వసూలు చేయొచ్చు

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** విద్యుత్ బకా యిలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఏదైనా ఒక ప్రాంగణం నుండి రావాల్సిన విద్యుత్ బకాయిలను దాన్ని కొత్తగా కొనుగోలు చేసిన వారి నుండి వసూలు చేసుకోచ్చని స్పష్టం చేసింది. కేరళకు చెందిన ఒక కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ పీఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పాత యజమానులు విద్యుత్ బిల్లులు కట్టలేదన్న కారణంతో తమ నివాస ప్రాంగణాల కు విద్యుత్‌ను నిలిపేశారని పేర్కొంటూ 19 మంది దాఖలు చేసిన పిటీషన్‌పై ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. 2003 విద్యుత్ చట్టంలోని సెక్షన్ 43 ప్రకారం విద్యుత్ సరఫరా చేయడం తప్పనిసరి కాదని పేర్కొంది. అది విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్దేశించిన చార్జీలు, నియమ నిబంధనలకు లోబడి చేసుకునే దరఖాస్తుకు అనుగుణంగా ఉంటుం దని తెలిపింది. 1948 చట్టం సెక్షషన్ 49 ప్రకారం విద్యుత్ సరఫరా చేయాలంటే పాత యజ మాని బకాయిలను కొత్త యజమాని చెల్లించడం తప్ప నిసరి అని తేల్చిచెప్పింది. పాత బకాయిలను కొత్త యజమాని నుండి వసూలు చేసుకోవడానికి ఎలక్ట్రి సిటీ సప్లై కోడ్ వీలుకల్పిస్తోందని సుప్రీంకోర్టు ధర్మా సనం పేర్కొంది.

# సెలవులో డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇన్‌ఛార్జి బాధ్యతలు శంఖబత్రబాగ్చీకి అప్పగింత

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డీజీపీ కెవి రాజేంద్రనాథ్ సెలవులో వెళ్లారు. ఆయన వ్యక్తిగత పనులపై విదేశీ పర్యటను వెళ్లినందున ఈ నెల 18నుంచి జూన్ 16 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం అర్జిత సెలవులు(ఈఎల్) మంజూరు చేసింది. శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీ శంఖబ్రత బాగ్చికి ఎసీబీ డైరెక్టర్ జనరల్, ఇన్‌చార్జి డీజీపీగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. రాజేంద్రరెడ్డి తిరిగి వచ్చాక యథాస్థానంలో కొనసాగుతారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. రాజేంద్రనాథ్‌రెడ్డి కొద్ది రోజులుగా రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నారు. అవినీతి అధికారులపై ఆయన ఆదేశాలతో ఎసీబీ దాడులు జరుగుతున్నాయి, రాజేంద్రనాథ్ విదేశీపర్యటన ముగించుకుని వచ్చేలోపుగా ఇప్పటికే సమాచారం ఉన్న అవినీతి అధికారులపై దాడులు మార్గదర్శకాలు జారీ చేసినట్లు సమాచారం. ఆయన నిన్న పలువురు డీఎస్పీలకు కుడా ఎఎస్పీలకు పదోన్నతులు కల్పించారు. ఇన్‌చార్జి డీజీపీ బాధ్యతలు నిర్వహించనున్న శంఖబత్ర బాగ్చీకి కొన్ని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం!

# తిరుమలలో మళ్లీ చిన్నారి అపహరణ
## నాలుగేళ్ల ఆధ్యాకుమారి ఆచూకీ కోసం గాలింపు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన బీహార్‌కు చెందిన ఓ కుటుంబంలో నాలుగేళ్ళ ఆధ్యాకుమారి అపహరణకు గురైంది. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో చోటుచేసుకోగా రాత్రి 9గంటలకు బాలిక తల్లిదండ్రులుతిరుమల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. అప్పటికే దాదాపు 6గంటలు సమయంపైగానే గడిచిపోయింది. అయితే బాలికను ఎవరు ఎత్తుకెళ్ళారు? ఎటువైపు వెళ్ళారనేది తిరుమ లలోని పిఎసి 1,2, ఆర్టీసి బస్టాండు ప్రాంతాల్లో ఉన్న సిసికెమెరాల పుటేజీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. వేసవిసెలవుల రద్దీతో కిటకిటలాడుతున్న తిరుమలకొండపై శనివారం మళ్ళీ ఓ బాలిక అపహరణకు గురవడం సంచలనంగా మారింది. బీహార్ రాజ్‌పూర్‌కు చెందిన దీపక్‌కుమార్‌పాండే కుటుంబం, తన స్నేహితులుకుటుంబాలతో కలసి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయం 11 గంటలకు తిరుమల జిఎన్‌సివద్ద ఆర్టీసి బస్సు దిగారు. అక్కడనుంచి పిఎసి కల్యాణకట్టవద్దకు నడుచుకుంటూ వచ్చారు. ఇదే సమయంలో నాలుగేళ్ళ ఆధ్యా కనిపించలేదు. ఈ ప్రాంతంలో స్నేహితుల పిల్లలతో కలసి వెళ్ళిందనే అనుమానం పడ్డారు. ఆ తరువాత తిరుమల అంతటావెదికారు. ఫలితం లేకపోవడంతో రాత్రి తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. పాప ఆచూకీ కోసం తిరుమల, తిరుపతిలో సిసికెమరాలపుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే భద్రతా పనులతో నేడు పలు రైళ్ల రద్దు
## అజంతా రీ-షెడ్యూల్

**గుంతకల్లు రైల్వే, మే 20 ప్రభాతవార్త:** దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లోని చెర్లపల్లి కోచింగ్ టెర్మినల్ వద్ద, ఘట్కేసర్-చెర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య యుద్ద ప్రతిపదికన జరుగుతున్న ఆర్‌యుబి నిర్మాణపు పనులకారణంగా ఈ నెల 21న ఆదివారం ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను రీ షెడ్యూల్ చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు.

**రద్దు అయిన రైళ్లు :** వరంగల్లు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07757 పుల్‌పుల్ పాసింజర్ రైలు, సికింద్రాబాద్ నుంచి వరంగల్లు వెళ్లే నెంబర్ 07462 మెమో పాసింజర్, వరంగల్లు నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07463, హైదరాబాద్ నుంచి ఖాజీ పేట్ల వెల్లే నెంబర్ 07758, కాచిగూడ-మిర్యాలగూడ-నడికూడిల మధ్య తిరిగే నెంబర్ 07276/77, నడికూడి-మిర్యాల గూడ-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07973/74 మెమో రైళ్లను రద్దు చేశారు. అలాగే సికింద్రాబాద్ నుంచి రేపల్లె వెళ్లే నెంబర్ 17645 రేపల్లె ఎక్స్‌ప్రెస్‌తోపాటు, గుంటూరు-వికారాబాద్- గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 12747/48 పల్నాడు సూపర్‌ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్‌ను, హైదరాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17011/12 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17234/33 భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను, సికింద్రాబాద్-గుంటూరు- సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17202/01 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 21న ఆదివారం పూర్తిగా రద్దు చేశారు. ఇదిలా ఉండగా.. సికింద్రాబాద్ నుంచి మన్మాడ్ వెళ్లే నెంబర్ 17064 అజంత ఎక్స్‌ప్రెస్ రైలు నిర్ణీత సమయం కంటే మూడు గంటలు ఆలస్యంగా ఆదివారం రాత్రి 9:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

# బెజవాడలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల హల్‌ఛల్
### థియేటర్ యాజమాన్యంతో ఘర్షణ, 20 సీట్లు తగులబెట్టిన వైనం, సర్దుబాటు చేసిన పోలీసులు

**విజయవాడ క్రైం,మే 20,ప్రభాతవార్త:** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు బెజవాడలో హల్‌ఛల్ చేశారు. రెండు సినిమా థియేటర్లపై దాడులకు పాల్పడ్డారు. ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా అప్సర థియేటర్‌తో పాటు నగరం లోని పలు థియేటర్లలో ఎన్టీఆర్ నటించిన సింహాద్రి చిత్రాన్ని రీ రిలీజ్ చేశారు. అయితే అప్సర థియేటర్‌లో అభిమానులకు సీట్లు కేటాయించలేదని వారు థియేటర్ యాజమాన్యంతో ఘర్షణకు దిగారు. హాల్లోని 20 సీట్లు తగులబెట్టారు. యాజమాన్యం ఫిర్యాదుతో రంగం లోకి దిగిన పోలీసులు ఘర్షణను సర్ధుబాటు చేశారు.

# రూ.కోటి విలువైన సెల్‌ఫోన్లు స్వాధీనం
### 500 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేత:ఎస్పీ రిశాంత్‌రెడ్డి



చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను రివవరీ చేసి బాధితులకు అందిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, ఇతర ప్రాంతాల్లో ఇటీవల కాలంలో దొంగతనానికి గురైన సుమారు ఒక కోటి రూపాయల విలువైన సెల్‌ఫోన్లను చిత్తూరు క్రైమ్ పోలీసులు రికవరీ చేశారు. ఈ మేరకు శనివారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి పోలీస్ గెస్ట్‌హౌస్‌లో విలేకరులకు వివరాలు వెల్లడిస్తూ దొంగతనానికి గురైన సుమారు 500 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే 500 సెల్‌ఫోన్లను రివకరీ చేశారన్నారు. ఓ బాధితురాలి సెల్‌ఫోన్ అయితే సెల్‌ఫోన్ దొంగతనానికి గురైన 4 గంటల్లోను రికవరీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకొన్న బాధితులకు సైతం వారి సెల్‌ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం దొంగతనానికి గురైన సెల్‌ఫోన్లలో కొన్నింటిని జమ్ము కాశ్మీర్, రాజస్థాన్, ఢిల్లీ, కేరళ, బీహార్ రాష్ట్రాల నుండి రివకరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. చాట్ బాట్ సేవలతో సెల్‌ఫోన్లు పోగొట్టుకొన్న వారికి వారి ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. మారుతున్న జీవన శైలిలో మొబైల్ వినియోగం ఎక్కువ అయిన నేపథ్యంలో మొబైల్ మనలో ఒక్కరిగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో మొబైల్ పోగొట్టుకొన్న వారి బాధ వర్ణనాతీతంగా వుంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకొన్న వ్యక్తులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళకుండా, కంప్లైట్ చేయకుండా, ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా ఇంట్లో కూర్చొని పోగొట్టుకొన్న సెల్‌ఫోన్‌ను తిరిగి రప్పించుకోవచ్చునన్నారు. ఒకేసారి 500 సెల్‌ఫోన్లు రికవరీ చేయడం సంతోషంగా వుందన్నారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకొన్న వారికి ఫోన్లను సత్వరం రికవరీ చేసి ఇవ్వడంతో పోలీసు సిబ్బంది ఉత్తమంగా విధులు నిర్వర్తించారని ఎస్పీ రిశాంత్‌రెడ్డి కొనియాడారు. జిల్లా పోలీసులకు జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాల నుండి సైతం సెల్‌ఫోన్ల దొంగతనాలపై ఫిర్యాదులు అందుతున్నాయని ఈ దొంగతనానికి గురైన సెల్‌ఫోన్లను వీలైనంత త్వరగా రికవరీ చేసి ఇస్తామనిఎస్పీ పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో మొబైల్‌ఫోన్ల రికవరీ చేసిన క్రైమ్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, క్రైమ్ ఎస్ఐ ఉమా మహేశ్వరరావు, సిబ్బందికి ఎస్పీ రిశాంత్‌రెడ్డి సర్టిఫికేట్, క్యాష్ రివార్డులను అందజేశారు.

# చంద్రబాబు..ఉత్తరాంధ్ర మీద ఎందుకు పగబట్టావు?
## ఎపి బ్రాండ్ ఇమేజ్ ఎందుకు దెబ్బతీస్తున్నావ్, విస్సన్నపేట కుంభకోణంపై నువ్వు విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నా!: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే కాకుండా రాష్ట్రం మీద ప్రజల మీద ముఖ్యంగా విశాఖపట్నం మీద మీకెందుకు అంత కోపం? అని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలా బాగుపడుతుంటే చూడలేని చంద్రబాబునాయుడు పిచ్చిప్రేలాపనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడిని ఎక్కడైనా చూసామా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయుడిగా రాష్ట్రంలో అనేక పోరాటాలు చేశారు. కానీ ఆయన ఎప్పుడూ రాష్ట్రాన్ని పణంగా పెట్టి రాజకీయాలు చేయలేదని అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబునాయుడు అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఉండాలని జనంతో చెప్పించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు నాయుడుకు విశాఖపట్నంపై ఎంత ద్వేషం ఉందో అర్ధమవుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమరావతిపై ఎప్పుడూ పక్కన పెట్టలేదని దానిని కూడా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని స్పష్టం చేశారు. చంద్రబాబుకు అమరావతి ప్రజల మీద ప్రేమ లేదు చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంత ప్రజల మీద అభిమానంతో మాట్లాడటం లేదు. ఆయన ఏర్పాటు చేసుకున్న రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం ఎక్కడ కూలిపోతోందో అన్న భయంతో జనాన్ని రెచ్చగొడుతున్నారని అమర్నాథ్ వ్యాఖ్యనించారు ప్రజలు త్యాగాలు చేస్తే...యోగాలు, భోగాలు అనుభవించే చంద్రబాబునాయుడు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఎప్పుడూ కోరుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల మీద చంద్రబాబు విమర్ధలు చేయడం విడ్డూరంగా ఉందని అమర్నాథ్ చెబుతూ రా ష్ట్రంలోని పేదలకు 2 లక్షల పదివేలు కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని ఇవ్వన్ని కనిపించడం లేదా అని చంద్రబాబును ప్రశ్నించారు. రాష్ట్రమంతా తిరుగుతూ మీటింగులు పెడుతున్న చంద్రబాబునాయుడు 2024లోఏం చేస్తాడో చెప్పకుండా పోతున్నాడని ఆయనకు మేనిఫెస్టో మీద నమ్మకం లేదని మరోసారి నిరూపించుకున్నాడని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పుకోలేక ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పుకోవడం సిగ్గుగా లేదా? అని అన్నారు. చంద్రబాబు తనకు ముందు చూపు ఉందని నిన్న సభలో ముందు చూపు ఉందని నిన్న సభలో చెప్తుంటే విన్నాను. కానీ అది తప్పు ఆయనకున్నది వెనక చూపు మాత్రమే ఆ చూపుతోనే ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచాడు అని మంత్రి అమర్నాథ్ అన్నారు. తమ ప్రభుత్వంలో పేదలకు ఇస్తున్న భూములు గురించి చంద్రబాబు నాయుడు చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో ఏ ఒక్కపేదవారికైనా ఒకసెంటు భూమైన పంచి పెట్టావా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి భూమి పంపిణీ చేయడమే కాకుండా అక్కడ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తోందని సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకోవాలనుకున్న వారికి కూడా ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేస్తోందని చెవులు ఉండి వినలేని కళ్ళుండి చూడలేని ఈ చంద్రబాబుకు ఇన్ని మంచి పనులు ఎలా కనిపిస్తాయిని లబ్ధిదారుల సంతృప్తికరమైన మాటలు ఆయనకు ఎలా వినిపిస్తాయిని అమర్నాథ్ ప్రశ్నించారు. ఇళ్ల



స్థలాలను సమాధులుగా వర్ణిస్తున్న చంద్రబాబు నాయుడికి వచ్చే ఎన్నికల్లో లబ్ధిదారులే తగిన సమాధానం చెప్తారని అమర్నాథ్ అన్నారు. జీవీఎంసీ పరిధిలో 1,50,000 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తమ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తే చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి ఆ కార్యక్రమానికి అడ్డ తగిలాడని ఇది పేదలపై ఆయనకున్న అభిమానానికి నిదర్శమని అమర్నాథ్ అన్నారు ఇదిలా ఉండగా విస్సన్నపేట గ్రామంలో 609 ఎకరాల భూమిని కబ్జాచేశానని చంద్రబాబు నాయుడు నాపై విమర్శలు చేశారు. అంతేకాకుండా ఆ కబ్జాని నిరూపిస్తారని కూడా సవాలు విసిరారు ఆ సవాలు స్వీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అందులో ఆరసెంటు భూమి నైనా నేను కానీ నా కుటుంబ సభ్యులు, కానీ ఆక్రమించినట్లు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి వైదోలుగాతాను నిరూపించకపోతే లోకేష్ ను రాజకీయల నుంచి తప్పిస్తావా? అని మంత్రి అమర్నాథ్ చంద్రబాబుకు ప్రతి సవాలు విసిరారు. తప్పు చేయాల్సి వస్తే...తన పీక తీసి పక్కన పెట్టుకుంటానే తప్ప నీలాంటి అవినీతిపరుడుతో మాటలు అనిపించుకోనని చంద్రబాబుకు అమర్నాథ్ స్పష్టం చేశారు. మైకు పట్టుకోడానికి ఓపికలేని చంద్రబాబుకు ఇంకా రాజకీయాలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు తనకు రాజకీయ ఓనమాలు నేర్పారని చెప్పుకోవడం తనను విస్మయానికి గురిచేసిందని అమర్నాథ్ అన్నారు. తన తాత, తండ్రి విలువైన రాజకీయాలు చేశారని వారి వంశం నుంచి వచ్చిన మూడోతరం నాయకుడిని తానని నీ కొడుకు లాగా దొడ్డి దారిన వచ్చిన మంత్రిని కానని అన్నారు. నోట్ల రద్దు గురించి చంద్రబాబు నాయుడు నోటికొచ్చిన మాటలు చెబుతూ సభలో కామెడీ చేశారని, సభ ముగిసిన తర్వాత బాబు చేసిన కామెడీ గురించి జనం కథలు కథలుగా చెప్పుకుంటున్నారని తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ లో మూసివేత గురించి మాట్లాడడానికి చంద్రబాబు నాయుడుకి అర్హత లేదనిఆయన హయాంలోనే షుగర్ ఫ్యాకర్ట్రీలకు తాళాలు చేశాడని అమర్నాథ్ గుర్తుచేశారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్‌కి అవసరమైన చెరుకు లభ్యత లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గుర్తించి దాని స్థానే ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయంచినట్లు ఆయన చెప్పారు. అలాగే విద్యుత్ చార్జీల పెంపు గురించి చంద్రబాబు నాయుడు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉన్నాయని అతని హయంలో భారీగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రశ్నించిన వారిని తుపాకీలతో కాల్చి చంపిన ఘటనను ఆయన మర్చిపోయినా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు మర్చిపోలేదని అమర్నాథ్ న్నారు. రాష్ట్రంలో తన ప్రభ తగ్గుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్‌ను మళ్లీ తెరమీదకు తీసుకు వస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన దెయ్యాలన్నీ అతనికి శతజయంతి ఉత్సవాలు నిర్వహించటం బాధాకరంగా ఉందని అన్నారు. ఎన్డీఏ కన్వీనర్ గా కేంద్రంలో చక్రం తిప్పానని చెప్పుకుంటున్న చంద్రబాబు ఆసమయంలో ఎన్టీఆర్‌కి ఎందుకు భారతరత్న ఇప్పించలేకపోయారని అయన ప్రశ్నించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీసం ఒక్క జిల్లాకైనా ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ప్రశ్నించారు.

# వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రంలో భయానక వాతావరణం



శనివారం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్.

## తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సభలో ధ్వజమెత్తిన నేతలు

**జగ్గయ్యపేట, మే 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు గత నాలుగేండ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వపాలనలో భయానక వాతావరణం నెలకుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో శనివారం టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి, ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, పలు పార్టీ శ్రేణుల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తొలుత ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి పార్టీ జెండాను రఘురామ్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు రఘురామ్ పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్‌కట్ చేయించి పంచిపెట్టారు. తదనంతరం జరిగిన సమావేశంలో రఘురామ్ ఆసక్తిదాయకంగా ప్రసంగించారు. రాష్టంలో ఎక్కడ చూసినా దోపిడీ, అరాచకాలు తప్ప అభివృద్ధి జాడలేదన్నారు. ప్రజల్లో మార్పు మొదలైందని, ఎన్టిఆర్ హయాంలో వచ్చిన ప్రభంజనం తిరిగి పునరావృతం కాబోతుందన్నారు. జగన్మోహనరెడ్డి పరిపాలనలో కీలకమైన అన్ని వ్యవస్థలు సర్వనాశం అయ్యాయని, అమ్మఒడి పథకం అర్ధఒడి పథకంగా మారిపోయిందని ఎద్దేవాచేశారు. తిరిగి రామరాజ్యం రావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం రాష్ట్రానికి అనివార్యమన్నారు. రాబోవు ఎన్నికలు రాక్షసులకు, రాముడికి జరిగే యుద్ధంలా ఉంటాయని, ఎన్నికల్లో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి శ్రీరాం రాజగోపాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పరిపాలనను అంతమొందించి, మన నాయకుడు చంద్రబాబునాయుడును సిఎం చేస్తేనే రాష్ట్రం తిరిగి సుభిక్షంగా మారుతుందని, అరాచకాలు తగ్గుతాయని అన్నారు. కాగా విస్తృత స్థాయి సమావేశానికి నాలుగు మండలాల నుండి విచ్చేసిన ద్వితీయశ్రేణి నాయకులను కూడా వేదికపైకి ఆహ్వానించటంతో వేదిక పుష్పక విమానంలా మారిపోయింది. సభలో పార్టీ పరిశీలకులు దొంతు చిన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు శ్రీరాం చినబాబు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆచంట సునీత, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, గట్టిడి దుర్గాప్రసాదు, గింజుపల్లి రమేష్, వడ్లమూడి రాంబాబు, కానూరి కిషోర్, గద్దె రాజ్యలక్ష్మి, షేక్ మదార్, సుభాని, వేదులాపురి సైదేశ్వరరావు, జి సుధీర్‌బాబు, కె డేవిడ్, సయ్యద్ అన్వర్, మన్నె కళావతి, తోట నాగమల్లేశ్వరరావు, నూకల కుమారరాజు, కర్రి శేషగిరిరావు, టిడిపి కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, సంగెపు బుజ్జి, ఇర్రి నరసింహారావు, కంచేటి గీతారాణి, సామినేని మనోహర్, నకిరికంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. మల్లెల గాంధీ, యల మంచిలి రాఘవ, వెలమాటి చంద్రమౌళి, కళ్యాణం కృష్ణారావు, ఆవుల రామారావు, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, కొల్లి మార్షల్‌స్టాలిన్, గొట్టి నాగరాజు, సామినేని మనోహర్, పేరం సైదేశ్వ రరావు, కంచేటి గీతారాణి, వేదులాపురి సైదా, కర్ల జోజి, సూర్యదేవర రాంప్రసాదు, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ నెట్టెం రఘురామ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# తీవ్ర ఆరోగ్య సమస్యలను సెలిబ్రిటీలు వెల్లడించడం సమాజానికి మేలేనంటున్న ఆరోగ్య నిపుణులు: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త :** హఠాత్తుగా ఓ సెలిబ్రిటీ తాను ఫలానా వ్యాధితో బాధపడుతున్నానని అభిమానులు ఆశీస్సులతో త్వరలో కోలుకుంటానని సోషల్ మీడియా ద్వారా చెప్పడం నేడు సాధారణ విషయంగా మారింది ట్విట్టర్ ఫేస్‌బుక్కు ఇన్‌స్టాగ్రామ్ వంటి సమాజిక మాధ్యమాలు లేని రోజుల్లో కూడా ప్రసిద్ధ హాలీవుడ్ నటులు లేదా ప్రముఖ క్రీడాకారులు తమ తీవ్ర ఆరోగ్య సమస్యల గురించి ప్రకటనల ద్వారా ప్రజానీకానికి వెల్లడించడం తెలిసిన విషయమే సినీ క్రీడా వినోద రంగాల్లోని వారు ఇంకా రాజకీయాల్లో ఉన్నవారు తమను తీవ్ర అనారోగ్యం పీడిస్తోందని తెలిసిన వెంటనే ఆ విషయం వెల్లడిస్తున్నారు. సున్నితమైన ఆరోగ్యానికి పీడిస్తోందనీ తెలిసిన వెంటనే ఆ విషయం వెల్లడిస్తున్నారు. సున్నితమైన ఆరోగ్యానికి సంబంధించిన అంశాన్ని దాచిపెడితే విషయం దాగదు సరికదా అనేక పుకార్లకు దారితీస్తుందని పాశ్యత్యప్రపంచంలో భారతదేశంలో కోట్లాది ప్రజలకు తెలిసిన సెలిబ్రిటీలు తమకు ప్రాణాంతక జబ్బు వచ్చిందని వైద్యులు పరీక్షించి చెప్పగానే సోషల్ మీడియా ద్వారా ఆ సంగతి ప్రజలకు చేరవేయడం ఈ మధ్య మరీ ఎక్కువైంది. దీనివల్ల ప్రజాజీవితంలో దాపరికం లేకుండా బతకాడానికి వీలవుతుంది తాము ఎల్లప్పుడూ చల్లగా ఆనందంగా జీవించాలని కోరుకునే అభిమానులకు, ప్రజలకు తెలియకుండా ఎలాంటి ఆరోగ్య రహస్యాలు దాచుకోకోడదనే సూత్రం నేడు ఆధునిక ప్రపంచంలో ప్రముఖులను నడిపిస్తున్నటుల కనిపిస్తోంది పాతిక ముప్పయి సంవత్సరాల క్రితం ప్రాణాంతకమైనదిగా ఒక్కసారి వచ్చిపడిన కొత్త జబ్బు ఎయిడ్స్ సోకిందనే విషయం ప్రముఖులు కూడా వెల్లడించిన తర్వాతే సాధారణ ప్రజలు సైతం దాని గురించి బయటకు చెప్పుకోవడం మొదలైంది ఇప్పటికీ కేన్సర్ సోకిన విషయం చాలా మందికి రహస్యమే. మరో బాధాకర విషయం ఏమంటే కొందరు ప్రముఖ వ్యక్తుల కుటుంబ సభ్యులు కేన్సర్ వ్యాధితో కన్నుమూస్తే ఆ విషయం మీడియా లో రాకుండా జాగ్రత్తపడతారు. తీవ్ర అనారోగ్యంతో ఫలానా వ్యక్తి మరణించారని మాత్రమే మీడియాలో వార్తలు వచ్చేలా చూసుకుంటారు కేన్సర్ వంటి ప్రాణాంతక స్వాభావం ఉన్న వ్యాధి దేశాధినేతల నుంచి నిరుపేదల వరకూ ఎవరికైనా రావచ్చు కొన్ని రకాల కేన్సర్లకు బాధ తగ్గించే చికిత్సలు మాత్రమే గాని జబ్బు తగ్గించే ఔషధాలు లేని మాట కూడా వాస్తవమే అలాంటప్పుడు కేన్సర్ వచ్చిందని అది ఫలానా దశలో ఉందని చెప్పడానికి ఇప్పటికీ కొందరు వెనుకాడతున్నారు. జబ్బును ఆరోగ్య సమస్యలను వైద్యులు ముందు దాచకూడదంటారు. నిజమేసాధ్యమైనంత వరకు ఆరోగ్య స్పృహ పెరుగుతుందని ప్రసిద్ధ ఆరోగ్యనిపుణులు సామాజిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. తమ వ్యక్తిగత ఆరోగ్య విషయాలను తమ వరకే ఉంచుకునే గోపనీయత హక్కు తమకుందని కొందరు వాదిస్తారు. 1990ల్లో ఆమెరికాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులు ఆర్థర్ ఏష్ (టెన్నిస్) మేజిక్ జాన్సన్ (బాస్కెట్ బాల్) తమకు ఎయిడ్స్ పరీక్షలో పాజిటివ్ అని తేలిందనీ, తీవ్ర అనారోగ్యంతో ఉన్నామని ప్రకటించారు. వింబుల్డన్ చాంపియన్ అయిన ఆర్థర్ ఏష్ 1992లో నా గుండె ఆపరేషన్ సందర్భంగా నాకు ఎయిడ్స్ సోకింది. ఇప్పుడు నేను ఈ విషయం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం లేదు కానీ నేను నా కొచ్చిన కష్టం గురించి వెల్లడిస్తున్నా అని తెలిపారు. ఏడాది తర్వాత 1993లో ఆయన 49 ఏళ్ల వయసులో కన్నుమూశారు.



మేజిక్ జాన్సన్ 1991లో తనకు ఎయిడ్స్ సోకిందనే విషయం బాహ్య ప్రపంచానికి తెలిపారు. అయితే వైద్యంతో ఆయనకు జబ్బు నయమైంది. ఎయిడ్స్ కారణంగా బాస్కెట్ బాల్ ఆట నుంచి తప్పుకున్నాగాని ఆయన తర్వాత చాలా కాలం క్రీడా వ్యాఖ్యాతగా పనిచేశారు. ఎయిడ్స్ గురించి ప్రజల్లో సరైన అవగాహన కలిగించడానికి మేజిక్ జన్సన్ ఫౌండేషన్ ప్రారంభించారు. ప్రస్తుతం 21వ శతాబ్దం మొదటి పాతికేళ్ల చివర్లో తమ త్రీవ ఆరోగ్య సమస్యల గురించి ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా సాధారణ ప్రజానీకానికి వెల్లడించడం వల్ల మేలు జరుగుతోందని అనేక సర్వేలు చెబుతున్నాయి.


# విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త** అత్యున్నత ప్రమాణాలే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని తద్వారా అద్భుత ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. విద్యాకానుక కింద విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టి బై లింగ్యువల్ పుస్తకాలు అందించడం అన్ని తరగతులులోనూ డిజిటల్ విద్యాబోధన జగనన్న గోరుముద్దులు కింద పౌష్టికాహారం పంపిణీ నాడు-నేడుతో పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం అమ్మ ఒడితో అందరికీ చదువుకునే అవకాశం కల్పించడం అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు పరష్కారం వంటివి చేపట్టి విద్యా రంగంలో సమూల మార్పులు తెచ్చారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారుధులు వాలంటీర్లు వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని ప్రభుత్వ పథకాలు సేవలు ప్రజలకు అందించడంలో వాలంటర్ల పాత్ర ఎనలేనిదని విజయసాయిరెడ్డి కొనియాడిన సందర్భాన్ని గుర్తు చేశారు. రూ. 2000 నోటు చలామణి రద్దుచేస్తూ రిజర్వ్ బ్యాంకు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు రూ.500 నోటు పెద్ద నోటుగా ఉంటుందని అన్నారు.

# ఒకే ఒక్కపరుగు తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ విక్టరీ
### చివరి వరకూ ఒంటరిపోరాటంచేసిన కెకెఆర్ రింకూసింగ్

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 68వ మ్యాచ్‌గా జరిగిన లక్నో సూపర్‌ఝెయింట్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లో లక్నోజట్టు కేవలం ఒకే ఒక్కపరుగు తేడాతో గెలిచి సంచలనం సృష్టించింది. ఈడెన్‌గార్డెన్స్‌లో శనివారంజరిగిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేపట్టిన లక్నోబ్యాటర్లు ఎనిమిది వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసారు. తదనంతరం లక్ష్యఛేదనలో తడబడినా చివరి వరకూ కఠోరంగా శ్రమించికేవలం ఒకే ఒక్కపరుగుతో జట్టు విజయాన్ని చేజార్చుకుంది కెకెఆర్. ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులే చేయగలిగింది. ఈమ్యాచ్‌లో విజేత జట్టులోని నికోలస్‌పూరన్ మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టుకు పోరాడే స్కోరును అందించాడు. నికోలస్‌పూరన్ 30బంతుల్లో 58 పరుగులుచేసి కష్టసమయంలో జట్టును ఆదుకున్నాడు. క్వింటన్ డీకాక్ 28, ప్రేరక్ మన్కడ్‌ఖ 26పరుగులతో పర్వాలేదనిపించారు. సునీల్‌నరైన్; వైభవ్‌ఆరోరాలు చెరో రెండు వికెట్లుసాధించారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న సూపర్‌జెయింట్స్‌కు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. తొలుత బ్యాటింగ్‌లో లక్నోజట్టు వరుసవెంబడి వికెట్లు నష్టపోయింది. కరణ్‌శర్మ మూడుపరుగులకే ఔట్ అయ్యాడు. మార్కస్ స్టాయినిస్ ఖాతా తెరవకుండానే క్రీజును వీడాడు. కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కృణాల్‌పాండ్యా తొమ్మిదిపరుగులతో విఫలం అయ్యారు. ఆశలు పెట్టుకున్న క్వింటన్‌డీకాక్‌కూడా వెంటనే ఔట్ అయ్యాడు. దాంతో లక్నో ఒకదశలో 71 పరుగులకే ఐదు వికెట్లు పోయి కష్టాల్లోకి వెళ్లింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన పూరన్‌జట్టును ఆదుకున్నాడు. బదోని 25పరుగులుచేస్తే ఆతడితో కలిసి ఆరోవికెట్‌కు 74 పరుగులుజోడించాడు. ఈ క్రమంలో పూరన్ అర్థసెంచరీ పూర్తి చేసాడు. చివరిలో కృష్ణప్పగౌతమ్ సిక్స్, ఫోర్ బాది లక్నో ఇన్నింగ్స్ ముగించారు. లక్ష్యఛేదనలో కెకెఆర్ చివరివరకూ పోరాడాడు. మరోసారి జట్టు బ్యాటర్ రింకూసింగ్ ఒంటరిపోరాటంచేసాడు. రింకూసింగ్ 33 బంతుల్లో 67 పరుగులుచేసాడు. విజయం కోసం చివరి బంతి వరకూ పోరాడాడు. జేసన్‌రాయ్ 45పరుగులుచేసి కెకెఆర్‌కు శుభారంభంచేసాడు. 12 బంతులు 41పరుగులు అవసరం అయిన దశలో కెకెఆర్‌క్రీజులో రింకూసింగ్ కొనసాగుతున్నాడు. 19వ ఓవర్‌వేసేందుకు నవీన్‌ఉల్‌హక్‌వచ్చాడు. స్ట్రైకింగ్‌ఎండ్‌లో ఉన్న రింకూసింగ్ రెచ్చిపోయాడు. మూడుఫోర్లు, రెండుసిక్స్‌లుబాదాడు. దాంతో 19వ ఓవర్‌లో కెకెఆర్‌కు 20 పరుగులు వచ్చాయి. ఇక చివరి ఓవర్‌లోవిజయంకోసం 21 పరుగులు అఅవసరం అయ్యాయి. తొలిబంతికి వైభవ్ అరోరా సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. తర్వాత రెండు బంతులకు రింకూసింగ్ పరుగులు రాబట్టలేదు. కెకెఆర్ విజయ సమీకరణం చివరి మూడు బంతులకు19పరుగులుగా మారింది. యశ్‌ఠాకూర్ వైడ్‌వేసాడు. మూడుసిక్సర్లు బాదితే కెకెఆర్‌విజయం ఖాయం అవుతుంది. అయితే రింకూసింగ్ తర్వాతి మూడు బంతులను రెండుసిక్స్‌లు, ఒకఫోర్‌గా బాదాడు. పలితంగా లక్నో కేవలం ఒకే ఒక్కపరుగు తేడాతో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది.

## ఈ బోర్డు ఇలా... ఆ బోర్డు అలా...! - వార్త కథనానికి స్పందన



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎక్కడో తెలిపే బోర్డు కనబడకుండా మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సమాచారంతో గత నెల 25న వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మండల పరిషత్ అధికారులు స్పందించారు. అదే విధంగా సిటిజన్ సర్వీస్ సెంటర్ బోర్డులో కార్యాలయ సిబ్బంది వారి మొబైల్ నెంబర్లు ఉంచారు. వీరిలో కొందరు బదిలీ అయిన వారి పేర్లతోనే ఉన్న బోర్డు, ఆ బోర్డులో వారికి కేటాయించిన శాఖ తదితర వివరాలతో వార్త ప్రచురితమైంది. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతిలతో పాటు పలువురు అధికారులు హాజరు కానున్నారనే సమాచారంతో ఈ బోర్డులను కనబడే విధంగా, అందులోని కొన్ని పేర్లు కొన్ని శాఖలను మార్పు చేస్తూ బోర్డులను ప్రదర్శించారు. దీంతో పలువురు ప్రజాప్రతినిధులు బోర్డులను మార్పునకు సహకరించిన వార్త దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ రమణరావును పలువురు అభినందించారు.







## సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి సందర్భంగా.. ఆయన గురించి తెలుసుకుందాం...




పెనుగొండ మే 20 ప్రభాతవార్త:
నా ఉచ్వాసం కవనం.
నా నిశ్వాసం గానం.
సరసస్వర.
సుర ఝరీ గమనమౌ.
సామవేద సారమిది.
నే పాడిన జీవన గీతం.
ఈ గీతం.
ఒకటా రెండా..మూడువేల మధురగీతాల
సుమధుర కలం..!
ఓయి.. సీతారామశాస్త్రి.
ఎప్పుడు వచ్చావో..
ఎన్ని పాటలు రాసావో..
సరిగమ పదనిస ,కరోకరో జరజల్సా..
ఒక చేత్తో విలాసం..
నమ్మకు నమ్మకు ఈ రేయిని..
కమ్ముకు వచ్చిన.
ఈ హాయిని.
మరో చేత్తో విరాగం..
ఎక్కడ ఉన్నా పక్కన నువ్వే ఉన్నట్టుంటుంది..
చెలీ..ఇదేం గారడి..
నా నీడైనా అచ్చం నీలా అనిపిస్తూ ఉంది.
అరె..అదేం అల్లరి..
ఇలా రెండు చేతుల్తో
పాటల పల్లకి మోసి.
ఊరేగే చిరుగాలి..
ఈ రోజున ,కంటికి కనపడవేం.
నిన్నెక్కడ వెతకాలి..
ఇంత తొందరగా నిన్ను పిలవాలని
విధాత తలపున ప్రభవించినది..
తన లోకంలో నీ పాట
పల్లవించాలని..!
సిరివెన్నెలా.
నీ పాట ,ప్రాణనాడులకు
స్పందన మొసగిన.
ఆది ప్రణవనాదం..
సినీ గీతాల సాగరంలో
ప్రతిబింబించిన విశ్వరూపవిన్యాసం..
నువ్వే రాసుకున్నట్టు
విరించివై విరచించితివి.
ఎన్నో కవనాలు..
విపంచివై వినిపించితివి.
ఎన్నెన్నో గీతాలు..
అన్నీ మా ,ఎదకనుమలలో.
ప్రతిధ్వనించిన.
విరించి విపంచి.
గేయాలు..
గుండెకు చేసిన తీపి గాయాలు!
బోడి చదువులు వేస్టు.
నీ బుర్రను భోంచేస్తూ. అన్నా..
నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిబి అంటూ రెచ్చగొట్టినా..
నమ్మకు నమ్మకు ఈ రేయిని..
ఇలా ప్రబోధించినా..
భద్రం బీ కేర్ఫుల్ బ్రదరు.
భర్తగ మారకు బాచిలరు..
కుర్రాళ్లను హెచ్చరించినా..
అపురూపమైనదమ్మ ఆడజన్మ.
ఆ జన్మకు సరిపోలిక ఇల్లాలమ్మ..
స్త్రీమూర్తి గొప్పదనాన్ని
ప్రస్తుతించినా..
సీతారామయ్యా..
నీ పాటల్లో
లలిత ప్రియ కమలమే విరిసినది..
అవి వింటూ తెలుగు
సాహితీ అభిమానలోకమే మురిసినది..!
నీ తోడు లేనిదే సినిమా పాట
శ్వాసకు శ్వాస ఆడదే..
నీ పాట విననిదే గుండెకు సందడుండదే!
గత కొన్నేళ్లుగా మంచి గీతం
వింటున్నామంటే
అది సీతారామశాస్త్రి పాట...
సినిమా పాటకు సిరివెన్నెల సోయగాలద్దిన జాబిల్లి..
సీతారామ శాస్త్రి..
మూడువేల పాటల మేస్త్రి!
కళాతపస్వి అన్వేషణ ఫలించి
అరుదెంచిన
ఈ పాటల విరించి
తొలి సినిమాలోనే
తన ప్రతిభను వివరించి..
పాటల మహాసామ్రాజ్యాన్ని
ఆవిష్కరించి..
తానే అయ్యాడు సినిమా పాటకు శృతి..లయ..!
ప్రతి పాటలో పాటవం..
పాటకు తెచ్చిపెట్టి
కొత్త గౌరవం
వినిపిస్తూ కిలకిలారావం..
సినిమా పేరునే ఇంటిపేరుగా
మార్చుకున్నా..
మంచి పాటకు
తానే అయ్యాడు చిరునామా..
రాసేస్తూ వేల పాటల
వీలునామా..!

# మామిడిని అమ్ముకోలేక పంచిన రైతన్న

## ప్రశ్నార్థకంగా మామిడి సాగు



నూజివీడు ప్రభాతవార్త: ఆరుకాలం కష్టపడి సాగుచేసిన మామిడి పంటను అమ్ముకునే పరిస్థితి లేక ఓ రైతు ప్రజలకు ఉచితంగా పంచిన సంఘటన నూజివీడు పట్టణంలో జరిగింది. ఇటీవల కురిసిన అకాల వర్షానికి మామిడికాయలు రంగు మారి కొనుగోలు చేసే వారికి కంటిలో పడటం లేదు. ఈ కారణంగా వేలాది ఎకరాల్లో పండ్లు దశకు వచ్చిన మామిడి నల్లటి మచ్చలు ఏర్పడి కాయ లోపల భాగంలో పురుగులు ఉండటంతో మార్కెట్లో పంట కొనే నాథుడు కరువయ్యారు. టన్ను మామిడి ధర రూ 4 వేలు మాత్రమే ధర ఉండటంతో కూలీలు ఖర్చు రాని పరిస్థితి నెలకొంది. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వరకు పట్టణంలోని ప్రజలకు బంగినపల్లి మామిడికాయలు ఉచిత పంపిణీ శ్రీకారం చుట్టి నిరసన వ్యక్తం చేస్తున్న రైతు వివరాలు ఇలా ఉన్నాయి. నూజివీడు నియోజకవర్గం లోని ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామానికి చెందిన రైతు బెక్కంపూడి. రాజగోపాల్ రావు తన నాలుగేకరాల్లో మామిడి తోటను సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు.సంవత్సరం పొడుగుతా దుక్కులు దున్ని బలాలు చేసి 12 సార్లు మందులు పిచికారి చేసి మామిడికాయల చేతికొస్తున్న తరుణంలో అకాల వర్షాలకు మామిడికాయలు మొత్తం మంగు,మసితో పాడైపోవడంతో కనీసం కొనే నాధుడే లేడంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నన్ను బంగిన పిల్లకాయలు నాలుగు వేల నుంచి ఆరు వేల వరకు కొనడంతో కనీసం కోత కూలి కిరాయికి కూడా రావడం లేదంటూ నూజివీడు పట్టణ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తే పుణ్యమైన దక్కుతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు రైతు రాజగోపాల్. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి మామిడి రైతులను ఆదుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ఈ ప్రాంత రైతాంగం కోరుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ ఆచరణలో మామిడి రైతులకు ఏ సంక్షేమ చర్యలు తీసుకోవడం లేదని వర ఆందోళన చెందుతున్నారు. మామిడి ఆధారంగా మామిడి ఎక్కువగా పండించే ప్రాంతాల్లో ప్రభుత్వమే నేరుగా మామిడి పంటను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు. ఏదో ఎన్నికలు వచ్చినప్పుడు హడావుడి చేసి మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, మామిడి రైతులకు వెన్నుదన్నుగా ఉంటామంటూ గాలిలో మామిడి రైతులకు ఆశలు చూపించి ప్రభుత్వాలు పబ్బం గడుపుకుంటున్నాయని ఈ ప్రాంత రైతులు ప్రభుత్వాల పనితీరును దుయ్య బడుతున్నారు. నూజివీడు ప్రాంతంలో నాణ్యమైన మామిడి లభిస్తుందని వందలాది సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ ఇప్పటివరకు నూజివీడు ప్రాంతంలో మామిడి పంటను వివిధ




మ్యాంగో ఉత్పత్తుల రూపంలో మలచి పారిశ్రామికంగా రూపు దాల్చేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. కొన్ని దేశాలలో నేలరాలిన మామిడి పంటను కూడా వ్యర్థంగా పోకుండా జ్యూస్, మామిడి కేక్ ఇతర ప్రోడక్టు తయారుచేసి మామిడి రైతులకు ఇస్తున్నారు. మనదేశంలో రైతులకు సరైన ప్రోత్సాహం లేనందున మామిడి సాగు ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికే మామిడి తోటలు చాలామంది రైతులు తొలగించేస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా మామిడి పంట సాగు నష్టదాయకంగా మారటంతో రైతులు మామిడి చెట్లను నరికించేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మామిడి పంట నూజివీడులో అంతరించిపోయే ప్రమాదం ఉంది. రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలను అందజేసి మామిడి పంటకు సరే నువ్వ గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. అరటి, చెరకు పంటల మాదిరిగా మామిడి కి కూడా పంటలు బీమా పథకాన్ని వర్తింప చేయాలి, రైతులలో ప్రభుత్వం ఈ దిశగా చైతన్యం తీసుకురావాలి. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని అందరూ నొక్కి వక్కాణించినప్పటికీ ఆచరణలో ఇది అమలు చేయటం లేదు. మామిడికాయలు ఉన్న చెట్లని చాలామంది రైతులు నరికించేసి పామాయిల్ ఇతర పంటల వైపు దృష్టిసారిస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మామిడి పంట నాణ్యతను పెంచేందుకు, మామిడి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలి. నూజివీడు పరిసర ప్రాంతాలైన రెడ్డిగూడెం, విసన్నపేట, చాట్రాయి, ఆగిరిపల్లి పరిసర మండలాల్లో మామిడి సాగు ఎక్కువగా ఉంది. మామిడి రైతులకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని రైతాంగం కోరుతుంది.



## హైకోర్టు చీఫ్ జస్టిస్ గా శేష సాయి - పశ్చిమ సిగలో మరో కీర్తి శిఖరం - జిల్లా కలెక్టర్

భీమవరం నరసాపురం ప్రభాతవార్త : రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆకుల.వెంకట శేష సాయి ని మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా కలెక్టరు శ్రీమతి .పి.ప్రశాంతి . రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి గా ఆకుల.వెంకట శేష సాయి నియామక ఉత్తర్వులు రావడంతో ప్రధాన న్యాయమూర్తి భీమవరం స్వగ్రామంకు వచ్చారు.శనివారం జిల్లా కలెక్టరు .ప్రశాంతి ప్రధాన న్యాయమూర్తి స్వగృహానికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేశారు. పుష్ప గుచ్చం అందచేసి మర్యాద పూర్వకంగా కలసిన వారిలో. జిల్లా యస్ పి యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ఆర్ డి వో దాసి.రాజు, డి యస్ పి బి.శ్రీనాథ్, తహశీల్దారు వై.రవి కుమార్ , తది తరులు పాల్గొన్నారు. కాగా నరసాపురానికి చెందిన ఆయన గురుతుల్యులు జి వి కె రామారావు అసోసియేషన్ అధ్యక్షులు కే బాల సత్యనారాయణ తదితరులు ఆయనను అభినందించారు.

## ప్రైవేట్ స్కూల్స్ తనిఖీ ప్రారంభం



ప్రభాతవార్త...నర్సాపురం : సబ్ కలెక్టరు నర్సాపురం మరియు జిల్లా విద్యాశాఖ అధికారి, పశ్చిమగోదావరి వారు నర్సాపురం టౌన్ లో ఉన్న సికిలే స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చెసారు. సదరు తనిఖీ లో స్కూల్ రికార్డులు, బుక్స్ గోడౌన్, యూనిఫామ్ తదితర అంశాలు తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని గుర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే విధంగా నర్సాపురం డివిజన్ పరిధి లో గల ప్రైవేట్ స్కూల్స్ ను తనిఖీ చేస్తామని తెలిపియున్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని స్కూల్స్ పై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.



## 1006 మంది వాలంటీర్లకు రివార్డులు

నరసాపురం - ప్రభాతవార్త : వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తున్నారని అవినీతికి పాల్పడకుండా పేదలకు సేవలందిస్తున్నారని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన మూడో సంవత్సర వాలంటీర్ల వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 233719 మందికి రూ. 243.34 కోట్లు పశ్చిమగోదావరిజిల్లాకు 8533 మందికి రూ. 8 కోట్ల 73 లక్షల 10 వేలు నగదు పురష్కారాలు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి వారి బ్యాంక్ ఎకౌంట్ ఖాతాల్లోకి జమచేస్తున్నారన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 1086 మంది వాలంటీర్లువుండగా 1006 మంది వాలంటీర్లకు రూ. 1 కోట 3 లక్షల 10 వేలు, 5 మందికి సేవారత్నం ఒక్కొరికి రూ. 20 వేలు, సేవా వజ్ర రూ. 30 లు ఒకరకి నగదు బహుమతి అందించడం జరిగిందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే అవ్వాతాతలకు ఇంటి తలుపు కొట్టి పెన్షన్ అందిస్తున్నారని ఆయనన్నారు. వాలంటీర్ల సేవలకు గుర్తంపుగా సేవామిత్ర, సేవారత్న, సేవావజ్రలుగా నగదు పురస్కారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పురస్కారం పొందలేన వాలంటీర్లు పోటీపడి ఉత్తమ సేవలందించాలన్నారు. కార్యక్రమంలో వ్యసాయ మార్కెట్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, ఎంపిడివో శివప్రసాద్ యాదవ్, దొంగ మురలీకృష్ణ, తిరుమాని నాగరాజు, పోలిశెట్టి గోపీనాధ్ తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర.




ద్వారకా తిరుమల ప్రభాతవార్త: ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ పథకం రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శనివారం ఎం.నాగులపల్లిలో వెంకటపతి గుంట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కె శ్రీనివాస్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం దారుణమని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో నిధులు కోత పెట్టడమే కాకుండా అనేక నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వేసవి అలవెన్స్, రవాణా అలవెన్స్, మంచినీటి అలవెన్స్ రద్దు చేసిందన్నారు. ఉపాధి పనుల వద్ద టెంట్లు లేవని, తాగడానికి మంచినీళ్లు లేవని, ప్రమాదం జరిగితే అందుబాటులో మెడికల్ కిట్లు లేక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు పూటల పని విధానం, నేషనల్ మొబైల్ మానిటరింగ్ ఫోటో సిస్టం వలన అనేక సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, వెంట్రపాటి పోతురాజు, అయినపర్తి మునమ్మ, పదిలం కృష్ణారావు,బూరా భవాని, కట్టా నాగమణి పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేకాధికారి నియామకం

**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లాలో పవర్ సప్లైయి మానటరింగ్, విద్యుత్ సరఫరా స్థితిని సమీక్షించడానికి విశాఖపట్నం ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుండి జనరల్ మేనేజర్ (ఆర్ఎఅండ్ పిపిఎ) యం.లక్ష్మణరావును ఏలూరు జిల్లాకు ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ఎపి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛీఫ్ జనరల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు యం. లక్ష్మణరావు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కు చేరుకొని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణిని మర్యాద పూర్వకంగా కలిశారు. వీరు జిల్లాలో విద్యుత్ సరఫరా స్థితిని సమీక్షిస్తూ నిరంతర విద్యుత్ సరఫరాను అమలు చేయడానికి ఎపి ట్రాన్స్ కోతో సమన్వయం చేసుకుంటారు. గ్రామీణ ఫీడర్ల కోసం ఏదైనా అత్యవసర లోడ్ షెడింగ్, రొటేషన్ అమలు చేయబడితే వెంటనే సరఫరా పునరుద్ధరించడం వంటి అంశాలను నిర్ధారించుకుంటారు. వీరు జిల్లా యంత్రాంగంతో పాటు సమావేశమై జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితిని వివరిస్తారు. నిరంతర విద్యుత్ సరఫరా, విద్యుత్ పరిస్థితి, లోడ్ షెడింగ్ వివరాలను ఎప్పటికప్పుడు డైరెక్టర్ ఆపరేషన్ ఛీఫ్ జనరల్ మేనేజర్ తదితరులకు సమాచారం అందిస్తారు.



## నిరుపేదల గృహాలు వేగంగా పూర్తి చేయండి

.అత్తిలి - ప్రభాత వార్త::నిరుపేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి గృహ నిర్మాణ శాఖ అధి కారులను ఆదేశించారు.అత్తిలి మండలం అత్తిలి జగనన్న లే అవుట్ ను జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ లే అవుట్ లో 105 ఇండ్లలో ఫోమ్ కాంక్రీటు క్రొత్త టెక్నాలజీతో 35 ఇండ్లకు శ్రీకారం చుట్టగా ఒక ఇల్లు పూర్తి అయ్యింది. ఆ ఇంటిని జిల్లా కలెక్టరు నిశితంగా పరిశీలించారు.మిగతా ఇళు నెలాఖరుకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి,లే అవుట్ లలో మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరగాలని బిబిఎల్ నుండి బి ఎల్ కు, బి ఎల్ నుండి ఆర్ ఎల్ కు , ఆర్ ఎల్ నుండి ఆర్ సిలకు ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకు రావాలన్నారు. తహశీల్దారు, యం పి డి వో గృహనిర్మాణ శాఖ, ప్రత్యేక అధికారులు పనులు ఎక్కడ మందకోడిగా సాగు తున్నాయో వాటి పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఇప్పటివరకు ఇల్లు మొదలు పెట్టని లబ్ధి దార్లను కలుసుకుని అవగాహన కల్పించి వారిని ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టేలా చూడాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. జిల్లా కలెక్టరు వెంట ప్రత్యేక అధికారి,తహశీల్దారుఏ వి రామాంజనేయులు , యం పి డి వోవి వి ఎస్ .రామారావు , గృహ నిర్మాణ శాఖఏ ఈ సత్యనారాయణమూర్తి , డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన శనివారం ఉదయం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించేందుకు తరలివచ్చారు.వేరువేరు ప్రాంతాల నుండి శుక్రవారం సాయంత్రం కాలినడకన వచ్చిన భక్తులు అనిమేటి కళ్యాణ మండపం నందు నిద్ర చేసి వెక్కువగా జామునే లైన్లోకి కట్టారు.కేశఖండనశాల,ప్రసాదాల కౌంటర్లు,అనిమేటి కళ్యాణ మండపము నందు భక్తులు తో కిటకిటలాడాయి.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు అధికారులతోపాటు పర్యవేక్షించి భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు.



## ఇరగవరం లో వాలంటీర్లకు సత్కారం



.తణుకు - ప్రభాత వార్త :రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రికలు వాలంటీర్లు అని, వారి సేవలు విలువ కట్టలేమని రాష్ట్ర పౌర సరఫరాలు వినియోగ దారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు అన్నారు. ఇరగవరం మండలం ఇరగవరం యం పి డి వో కార్యాలయం వద్ద వరసగా మూడో ఏడాది వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వంకారవీంద్రనాథ్ తో కలసి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాకు 8533 మందికి 8 కోట్ల ,73 లక్షల 10 వేల రూపాయలు నగదు పురస్కారాలు రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయుట జరిగిందన్నారు.నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాటశాలలు సరస్వతి నిలయాలుగా మారి కార్పొరేటు పాటశాలలు ధీటుగా ర్యాంకులు, మార్క్స్ వచ్చి నిరుపేద కుటుంబాలు పిల్లలు రికార్డులు బ్రేక్ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలలో చదువులో మన రాష్ట్రం చదువులో 14 వ స్థానంలో ఉండేదని ,మన ముఖ్య మంత్రి పాలన పగ్గాలు చేపట్టాక 3 వ స్థానంలోకి వచ్చిందని , వచ్చే ఏడాదికి మొదటి స్థానంలో వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. కరోనా కష్ట కాలంలో వాలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచి ,అన్ని రాష్ట్రాలు మన వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు.సచివాలయం ,వాలంటీర్లు వ్యవస్థకు నాంది పలికి రాష్ట్ర ముఖ్య మంత్రి వినూత్న పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు , ఇవ్వని హామీలు నెరవేర్చి ప్రజా రంజక పాలన అందించి అందరి మన్ననలు పొందుతున్న ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి కే సాధ్యం అని ఆయన అన్నారు.పేదలకు సెంటు భూమి ఏమి సరిపోదని, సమాధులు కట్టుకోవడానికా అని ప్రతి పక్ష నాయకులు అంటారు , ఆయన హాయాంలో ఒక్క ఇల్లు గాని,స్థలం గాని ఇవ్వలేదని అన్నారు. ఆ సెంటు భూమి పట్టణంలో 15 నుండి 20 లక్షలు ఉంది ప్రభుత్వం సాయం జత చేసి గ్రౌండు,మొదటి అంతస్తు కట్టుకుని హాయిగా జీవిస్తున్నారని ,ప్రతి పక్షాలు ఉనికి కోసమే తప్ప ప్రజలు మీద ఎటువంటి ప్రేమ లేదని ఆయన అన్నారు. శాసన మండలి సభ్యులు వంకా.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఈ రోజు పండగ రోజు , ప్రత్యేక మైన రోజు అని వాలంటీర్లు అందుకున్న పురస్కారాలు కుటుంబ సభ్యులు ,బంధు మిత్రులకు తెలియజేసి రానున్న కాలంలో ఇదే స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు. సచివాలయం , వాలంటీర్లు వ్యవస్థ ఎక్కడా లేనే లేదని,సంక్షేమ ఫలాలు అందించటలో వాలంటీర్లు కృషి వెలకట్టలేమని అన్నారు. ప్రజలకు ధైర్యంగా ఉండే విధంగా ఆపద కాలంలో ఆదుకునే విధంగా రక్షణగా వాలంటీర్లు ఉన్నారని ఆయన అన్నారు. పురస్కారాలు రానివారు ఎవరు నిరుత్సాహ పడవద్దని అందరూ బాగా పనిచేస్తు న్నారని ,వచ్చే ఏడాది ఎక్కువ మందికి వచ్చేలా వాలంటీర్లు కృషి చెయ్యాలని శాసన మండలి సభ్యులు వంకా.రవీంద్రనాథ్ అన్నారు. ఇరగవరం మండలం 288 మందికి సర్టిఫికేట్లు ,శాలువా, బ్యాడ్జీ ,మెడల్ లను మంత్రి కారుమూరి. వెంకట నాగేశ్వరరావు , శాసన మండలి సభ్యులు వంకా.రవీంద్రనాథ్ లు కలిసి వాలంటీర్లు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు ,నాయకులు,వాలంటీర్లు,సచివాలయం సిబ్బంది , తది తరులు పాల్గొన్నారు.



## 249 వ రోజుకు చేరిన అన్న కాంటీన్

.అత్తిలి - ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్ 249 వ రోజు కు చేరుకుంది. పాలూరు కు చెందిన టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ అల్లూరి ధనరాజు మనుమరాళ్లు నిధి,నిత్య ల పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు భూపతిరాజు రామకృష్ణంరాజు,స్వాతి (అమెరికా) దంపతుల సహకారంతో అన్న కాంటీన్ నందు పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిశెట్టి చంటి,ఆనాల ఆధినారాయణరావు,అల్తి సత్యనారాయణ,అల్లూరి ధనరాజు,కోడెల గోవిందు,బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,బలుసు వెంకటేశ్వరరావు,కొరిపల్లి ప్రసాద్,చేకూరి రవి,కొరిపల్లి సురేష్,పోలిశెట్టి గోపి,కందుల చైతన్య,చిట్టాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## సమావేశాలు జరగడం తప్ప ప్రయోజనం శూన్యం
## మండల పరిషత్ సమావేశం లో జనసేన విమర్శలు




పాలకోడేరు :ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని మండల పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు అన్నారు పాలకోడేరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా శృంగ వృక్షం జనసేన ఎంపీటీసీ సత్య కృష్ణ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాలు కు రావటం వెళ్లడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు శృంగ వృక్షం గ్రామంలో రావి చెరువు పూడిక పనులు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదన్నారు మండల కేంద్రమైన పాలకోడేరు లో పేదల వద్ద భూములు తీసుకొని వారికి పరిహారం అందించకపోవడం చాలా బాధాకరమన్నారు ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు అదేవిధంగా పలు గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్తు నిధులు కేటాయించాలని సూచించారు ఎంపీడీవో నూకల మురళి గంగాధర్ రావు, తాసిల్దార్ షేక్ హుస్సేన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నష్ట పరిహారం ఇచ్చి తీరాల్సిందే : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

పాలకోడేరు : ప్రభాత వార్త : పాలకోడేరు లో జగనన్న కాలనీకి పంట భూములు ఇచ్చిన రైతు కుటుంబాలతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు 2 ,పాలకోడేరు లో జగనన్న కాలనీకి ఇచ్చిన పంట భూముల వద్ద నినాదాలు చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఎం , తెలుగుదేశం, జనసేన నాయకులు జగనన్న కాలనీకి ఇచ్చిన పంట భూములకు పరిహారం ఇచ్చి తీరవాల్సిందే.. . సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పాలకోడేరు జగనన్న కాలనీకి పేదలు ఇచ్చిన పంట భూములకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి తీరాల్సిందేనని పేదలకు పరిహారం ఇవ్వని పక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా తీసుకుని వెళ్లవలసి వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు మండల కేంద్రమైన పాలకోడేరు లో కోడిగట్టును చేర్చి నిరుపేద కుటుంబాల నుంచి భూములు తీసుకొని పరిహారం ఇస్తానని నమ్మించి అవి అసైన్డ్ భూములంటూ పేద రైతులను ఇబ్బందులు గురి చేయడం పట్ల గత 11 రోజులుగా జగనన్న కాలనీ వద్ద రైతులతోపాటు వివిధ పార్టీల నాయకులు నిరసన చేస్తూ వస్తున్నారు దీనిలో భాగంగా శనివారం ఆ పేద రైతు కుటుంబాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు వారిని కలుసుకొని వారికి ధైర్యాన్ని ఇచ్చారు పరిహారం ఇచ్చేంతవరకు తమ పార్టీ అండదండలుగా ఉంటుందని అన్నారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ అసలు నిరుపేద కుటుంబాల నుంచి భూములు తీసుకోవడమే అన్యాయం పైగా పరిహారం ఇస్తామని నమ్మించి మోసం చేయటం దుర్మార్గమైన చర్య అన్నారు ఓ కుటుంబం యజమాని భూమియ ఇచ్చి మనోవేదనతో చనిపోగా మరో కుటుంబం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వం వారిని ఇబ్బందులు గురి చేయటం సూచినియమన్నారు వీరికి చట్టపరంగా నైనా మానవీయ కోణం లోనైనా వీరికి పరిహారం ఇవ్వవలసింది అని అన్నారు 2013 చట్టం ప్రకారం ఆ పేద రైతులకు భూములైన ఇవ్వాలి పరిహారమైన అందించాలి అంటిలపారు అసలు పేదవాడి భూములు తీసుకుని పేదలకు పంచటం ఏమిటి భూస్వాముల వద్ద నుంచి భూములు తీసుకుని పేదలకు పంచాలు అని అన్నారు చట్టాల గురించి అధికారులు తెలుసుకొని వెంటనే ఈ మూడు కుటుంబాలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిష్కరించకపోతే తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి తీరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్వి గోపాలం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి క్రాంతి బాబు జక్కం శెట్టి సత్యనారాయణ, శేషపు ఆశ్రయ, వైఎస్ ఎన్ మూర్తి జనసేన మండల అధ్యక్షుడు గాదం నానాజీ, టిడిపి నాయకులు రెడ్డి శ్రీను గుర్తులు సత్యనారాయణ తదితర బాధ్యత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు


## ఔ త్సహిక పారిశ్రామికావేత్తల కోసం టెలిఫోన్ అభిప్రాయం

భీమవరం, మే 20 ప్రభాతవార్త :జిల్లాలో సులభతర వ్యాపారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించుకొనే పారిశ్రామిక వేత్తలకు సులభతర సేవలు అందించేందుకు తీసుకున్న చర్యలు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పారిశ్రామికవేత్తలకు ఏ విధంగా ఉపయోగంగా ఉన్నాయో తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారులు టెలిఫోన్ ఒపీనియన్ తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు శనివారం జిల్లా కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో సులభతర వ్యాపారం చేయడంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక వేత్తలకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టరు విచ్చేశారు . ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులు ఆన్లైన్ ద్వారా ఒకే పోర్టల్ లో సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.




## ప్రజలు పర్యావరణ అనుకూల జీవనశైలిని అలవర్చుకోవాలి : కమీషనర్ సూచన

ప్రభాతవార్త-ఏలూరు : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు పర్యావరణ అనుకూల జీవనశైలిని అలవర్చుకోవాలని నగర కమీషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రవర్తనలో మార్పు వస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందన్నారు. ఇందులో భాగంగా నీటి వృధాని అరికట్టడం, మొక్కలు నాటడం, చెత్తను తగ్గించడానికి ఆర్ఆర్ఆర్ విధానాన్ని అమలు చేయడం, ఇంట్లో పనికిరాని వస్తువులను అవసరమైన వారికి అందజేయడం వంటి పనులను ప్రజలు అలవర్చుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ విధులలో మెప్మా, సచివాలయ సిబ్బంది కూడ పాల్గొంటారన్నారు. ఏలూరు నగర సుందరీకరణలో భాగంగా కరెంట్ స్థంభాలకు, డివైడర్లకు రంగులు వేయడం, వానాకాలం ప్రారంభమయ్యేలోగా ప్రధాన డ్రైన్ల పూడికలు తీయించడం, ప్రధాన పార్కుల అభివృద్ధి, 3 కోట్లతో ఫౌంటైన్ల ఏర్పాటు, ప్రజల భాగస్వామ్యంలో చిన్నపార్కుల అభివృద్ధి, వార్డులలో సచివాలయాల పునర్వ్యవస్థీకరణ, కృష్ణా- కెనాల్ గట్ల వెంబడి గ్రీన్ బెల్టు ఏర్పాటు, జన్మభూమి 1,2,3,4 పార్కులు, బుద్ధ పార్కు, బృందావనం పార్కు, రాజీవ్ గాంధీ పార్కు, ఎన్టిఆర్ పార్క్ ల సుందరీకరణ పనులు చేపడతామన్నారు. నగరంలో పాత బస్టాండ్ లాంటి 5-6 చోట్ల ఏడాది పొడవునా చలివేంద్రాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏలూరు సుందరీకరణ కోసం పారిశుధ్య కార్మికులు మరింత సమర్ధవంతంగా పనిచేసేలా మస్తరు విధానంలో మార్పులు తెస్తామన్నారు. లైఫ్ (లైఫ్ ఫర్ ఎన్విరాన్మెంట్) భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ఏలూరు నగరంలో 7 లక్ష్యాలను అమలు చేస్తామన్నారు. ఇంధన సంరక్షణ, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ, ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు, సుస్థిర ఆరోగ్య విధానాల అమలు, వ్యర్థాల తొలగింపు, ఆరోగ్యకరమైన జీవన శైలుల ఆచరణ కార్యక్రమాలను వచ్చే నెల 15 వరకు అమలు చేస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కమీషనర్ వెంకటకృష్ణ కోరారు.



## ప్లాస్టిక్ మానండి... పర్యావరణాన్ని కాపాడండి

పోలవరం ప్రభాతవార్త..20 : ప్లాస్టిక్ నిషేధం చేయడం వల్ల మానవుడి మనుగుడా మారడమే కాకుండా, పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చునని పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. శనివారం అటవీ శాఖ కార్యాలయం నుండి 2కె రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. పోలవరం ఎటు గట్టు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు మాని కృత్రిమ ఎరువులతో పంటలు పండించడం ద్వారా ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. వర్షపు నీటిని వృధా చేయకుండా నిలువ ఉంచుకోవడం ద్వారా భూగర్భ జలాలు ఎండిపోకుండా ఉంటాయని ఆయన తెలియజేశారు.తహసీల్దార్ బి సుమతి,ఎంపీడీఓ శ్రీనివాస్, ఈఓ కొండలరావు. ఫారెస్ట్ అధికారులు ధర్మయ్య, ప్రసాద్ సచివాలయం సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు




### మంచినీళ్ల రేవులను శుభ్రపరుస్తున్న పంచాయితీ సిబ్బంది..

పెనుగొండ మే 20 ప్రభాతవార్త:పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలో నరసాపురం కాలువలో రోడ్డు వెంబడి పూర్తి అపరిశుభ్రతంగా మట్టి చెత్త పేరుకుపోయి ఉన్న మంచినీళ్ల రేవులను శనివారం మధ్యాహ్నం నుండి స్థానిక పంచాయతీ సిబ్బంది పరిశుభ్ర పరిచే పనులను చేపట్టారు. పాలకవర్గం ఈ పనులను భీమడోలు సాయిపర్యవేక్షణలోనిర్వహిస్తున్నారు

## మహిళలపై జరిగే అఘాయిత్యాలపై సత్వరమే స్పందించండి : ఎస్పీ ప్రశాంతి
## -పోలీస్ ప్రతిష్ఠ దిగజార్చితే చర్యలు తప్పవని హెచ్చరిక

**ప్రభాతవార్త-ఏలూరు :** మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశించారు. అదే విధంగా తప్పిపోయిన బాలికల వివరాలను త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆచూకీ తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించేందుకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పోలీసు ప్రతిష్ట దిగజార్చే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేర సమీక్ష సమావేశంలో ఎస్పీ ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాల నేరాలు నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు ఇందులో భాగంగా రాత్రి గస్తీ పెంచడంతో పాటు బీట్లలో అధికారుల నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు అంతే కాకుండా పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం అధికారులు బాధ్యతతో ఉద్యోగ నిర్వహణ చేయాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణ కోసం ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని ఆయా బ్లాక్ స్పాట్లు వద్ద ప్రమాదాలు జరగకుండా రేడియంతో కూడిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. న్యాయస్థానాల్లో బాధితులకు న్యాయం జరిగి నిందితులకు శిక్ష పడాలంటే నేరం జరిగిన తర్వాత ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపాటి సమస్యలతో శాంతి భద్రతలకు విఘాతం కలక్కుండా ముందుగానే క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. వేసవి కాలంలో ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, అందుకోసం ప్రతినిత్యం విజిబుల్ పోలీసింగ్ పెంచడంతో పాటు రాత్రి గస్తీ బీట్లను పునర్ వ్యవస్థీకరించాలని ఆదేశించారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెంచాలని, రౌడీ షీటర్ లు సత్ప్రవర్తనతో మెలిగేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హెూదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని పనిచేసేందుకు విధులు సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పోలీసు ప్రతిష్ట దిగజార్చే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణా నిరోధానికి, నాటు సారా నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ ఏఎస్పి శేఖర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్రరావు, ఎస్బి డిఎస్పి రమేష్ రెడ్డి, పోలీస్ ప్రధాన కార్యాలయం ఏఓ చీపురుపల్లి గోపీనాథ్, డీఎస్పీ శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం డిఎస్పీ ధనంజయుడు, పోలవరం డిఎస్పీ శ్రీనివాసులు, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, సిఐలు, ఎస్సైలు, ఎస్పీ పిఏ అబ్దుల్ హలీం తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాని అధికారులు తొలిగిం చండి మహాప్రభో



మొగల్తూరు మే 20 ప్రభాతవార్త : మొగల్తూరు స్థానిక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా విద్యుత్ స్తంభం నిలిచింది. వివరాల్లోకి వెళితే మొగల్తూరు మండలం మొగల్తూరు లాకుల వద్ద ఒక విద్యుత్ ఇనుప స్తంభం తుప్పు పట్టి విరిగి పడిపోయేలా వున్న కరెంటు స్తంభం కోసం చాలా సార్లు స్థానికులు విద్యుత్ అధకారుల దృష్టికి తీసుకువెళ్లినా గాని ఇంత వరకు ఏ విద్యుత్ అధికారి గాని దాన్ని పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. నిత్యం రద్దీగా లాకు మెయిన్ రోడ్డు పక్కనే పంట కాలువను అనుకుని పడిపోవడానికి సిద్దంగా వున్న ఈ కరెంటు స్తంభం వుంది. ఈ కరెంట్ స్తంభంకు వున్న లైను కు కనీసం మీటరు దూరం కూడా లేకుండే 33 కే.వి.లైన్ వెళ్ళింది. 90 శాతం విరిగిపోయి ప్రమాదకరం గా వున్న ఈ కరెంటు స్తంభం గనుక వీదురు గాలులకు పడిపోతే పెద్ద యెత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉన్నా విద్యుత్ అధికారులు ఈ స్తంభం వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం వారి నిర్లక్ష్యంకు నిదర్శనం అని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికీ అయిన మొగల్తూరు విద్యుత్ అధికారులు స్పందించి చాలా ప్రమాదకరం వున్న కరెంటు స్తంభాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

## పాడి రైతులు వ్యక్తిగత రుణాన్ని సద్వినియోగం చేసుకోండి

జీలుకుమిల్లి, మే-21, ప్రభాతవార్త: పాడి గేదలను పోషించుకునేందుకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు వ్యక్తిగత రుణాన్ని పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా.ఏం సాయి బుచ్చారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం రైతు వద్ద మూడు పాడి గేదెలు ఉంటే ఒక్కొక్క గేదెకు గరిష్టంగా రూ.30000/- చొప్పున రూ.90,000/-, అంతేకాకుండా కొత్తగా గేదెను కొనాల్సి వస్తే గరిష్టంగా రూ.60000/- చొప్పున, రూ.1,80,000/- వరకు వ్యక్తిగత రుణం ఇస్తున్నట్లు సాయిబుచ్చారావు తెలిపారు. రుణ మంజూరులో తక్కువ వడ్డీకి, ఎలాంటి పూచికత్తులు లేకుండా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు హెచ్డిఎఫ్సి బ్యాంకు ప్రతినిధి భాస్కర్ ఫోన్: 9963379797 సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని మండలంలో గల పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## తపన చౌదరి ఎంపిక పట్ల హర్షం



జీలుగుమిల్లి, మే-20, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఏలూరు పార్లమెంటు సమన్వయకర్తగా గారపాటి రామాంజనేయ చౌదరి ( తపన చౌదరి) నియామకం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ చాట్రాతి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. తపన ఫౌండేషన్ సంస్థ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతూ అందరి ఆదరాభిమానాలు పొందుతున్నారని తపన చౌదరి సేవలను కొనియాడారు. తవన చౌదరి ఏలూరు పార్లమెంటు సమన్వయకర్తగా హర్ష వ్యక్తం చేసిన వారిలో ఆ పార్టీ నాయకులు కొండపల్లి ప్రసాద్, కక్కిరాల అప్పారావు తదితరులు ఉన్నారు.

## బిజెపి మచిలీపట్నం పార్లమెంటు జిల్లా ఇన్చార్జిగా
### ఉన్నమట్ల కబర్ధి నియామకం



పెనుమంట్ర, మే-20, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మీడియా ప్రతినిధి ఉన్నమట్ల కబర్ధి మచిలీపట్నం పార్లమెంట్ జిల్లా పార్టీ ఇన్చార్జిగా నియమితులయ్యారు. శుక్రవారం మచిలీపట్నం జిల్లా గన్నవరం లో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు నియామకం చేసినట్లు వెల్లడించారని కబర్ధి తెలియజేశారు. కబర్ధి ప్రస్తుతం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర మీడియా ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తనకు నూతనంగా మచిలీపట్నం పార్లమెంటు జిల్లా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించినదానికి ప్రధాన కారకులైన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్, జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర క్రమశిక్షణ శిక్షణ సంఘం అధ్యక్షులు పాక వెంకట సత్యనారాయణ లతోపాటు జిల్లా పార్టీ నేతలందరికీ కబర్ధి ధన్యవాదాలు తెలియజేశారు. మచిలీపట్నం పార్లమెంటు జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కబర్ధి హామీ ఇచ్చారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ



గణపవరం మే 20 ప్రభాతవార్త: ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదిన వేడుకను పురస్కరించుకుని శనివారం చర్చిలో ప్రార్థనలు చేసి మండల కేంద్రమైన గణపవరం గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్, జగన్నాథపురం, ఇందిరమ్మ కాలనీ ఏరియాలలో సుమారు 200 మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేసి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన్న రత్తయ్య, నియోజకవర్గ జనసేన నాయకులు వంగా రఘు, మాజీ వైస్ ఎంపీపీ తోట శ్రీను,నిడమర్రు మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు, నియోజకవర్గ ఐ.టి వింగ్ కో ఆర్డినేటర్ అయితం ప్రసాద్, జనసేన నాయకులు తానేటి జోగేశ్వరరావు, కోటి శ్రీను, గోలి సాయి, వడ్డి వెంకట్, పాల పనని, వంగా సూరన్న, తోట పవన్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్యం చేయించుకున్నవారికి ఆర్థిక సాయం

. తణుకు- ప్రభాత వార్త: అత్యవసర పరిస్థితుల్లో నిరుపేదలు ప్రవేటు వైద్యం చేసుకున్నను రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి,పెద్ద మనస్సుతో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా నిధులు విడుదల చేసి అదుకుంటున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు అన్నారు. మంత్రి కార్యాలయంలో వరిగేడు, అర్జున పాలెం గ్రామాలలో అత్యవసర పరిస్థితుల్లో ప్రవేటు వైద్యం చేయించుకున్న ఇద్దరు నిరుపేద కుటుంబాల వారికి రూ 6 లక్షలు రూపాయలు చెక్కులను మంత్రి అందజేశారు.చెక్కులను వెంటనే బ్యాంకు లో వేసుకోవాలని సొమ్ములు జమ అవుతా యని ,వారికి ఆరోగ్యం ఏలా ఉంది కులాసాగా ఉన్నారా ,ఏమి చేస్తున్నారు అని కుటుంబ సభ్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లో అన్ని రకాలు జబ్బు లను చేర్చామని ఇక ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ధరఖాస్తు పెట్టుకోవలసిన అవసరం ఉండదని అన్నారు. అయినా కూడా కొన్ని చోట్ల డాక్టర్లు తొందర పెట్టుట వలన వైద్యం చేస్తే,అటువంటి సందర్భంలో కూడా ఆ బిల్లులను ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా డబ్బులు మంజూరు చేసి ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకుని అండగా ఉంటున్నామని అన్నారు. పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ అమలు చేసి అన్ని రకాలు జబ్బులను చేర్చి ,ప్రతి నిరుపేద కుటుంబాలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని ,ఆర్థికంగా ఏదిగి చిరునవ్వులతో జీవించా లన్నదే ముఖ్య మంత్రి ధృడ సంకల్పం అని రాష్ట్ర పౌర సరఫరాలు వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి. వెంకట నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పైబోయిన సత్యనారాయణ తది తర నాయకులు, అయా గ్రామాల నాయకులు , లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో అష్టోత్తర పూజలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అన్నప్రసాద వితరణ దాతలుగా ఎలికే సర్వేశ్వరరావు, పద్మావతి,ఎన్.రామ్మూర్తి, కె.బాపిరాజు, రావిపాటి సుబ్బారావు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. దాతలను ఆలయ మర్యాదలతో శ్రీస్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కంది బాల కృష్ణారెడ్డి, రెడ్డి రంగప్రసాద్, ఆలయ ఈవో రాంబాబు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా...

లింగపాలెం (చింతలపూడి ) ప్రభాతవార్తమే 20... చింతలపూడి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప శుభవార్త...ప్రభుత్వ ఆదేశాల మేరకు చింతలపూడి గౌ శాసనసభ్యులు శ్రీ ఉన్నమట్ల ఎలిజా ఆధ్వర్యంలో మరియు వారి సహాయ సహకారాలతో 30న చింతలపూడి పట్టణం లోని ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల లో మెగా జాబ్ మేళా జరుగును.కావున తరగతి పాస్ ఫైల్ నుంచి డిగ్రీ మరియు మాస్టర్స్ డిగ్రీ చదివిన యువతి యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## నేడే మంత్రి కారుమూరి చే వాలంటీర్లకు సత్కారం.

అత్తిలి - ప్రభాత వార్త :ఆదివారం 10:00 గంటలకు అత్తిలి పట్టణంలో గల శ్రీ వల్లి దేవసమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మండపం నందు వాలంటీర్లకు సన్మానం కార్యక్రమం జరుగు తుందని అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుప్రతిఒక్కరు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం.




కొయ్యలగూడెం, మే-20, ప్రభాతవార్త: మండలంలోని దిప్పకాయల పాడు గ్రామంలో లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం కన్నాపురం అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రేంజర్ కే కృష్ణకుమారి ఈ సందర్భంగా ప్రజల చేత పర్యావరణ ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ నిర్వహింప చేశారు. ప్రతి గ్రామంలోనూ పర్యావరణ ప్రాముఖ్యత గుర్తు ఎరిగి ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా స్థానికులు ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయనికి ప్రతి ఒక్కరు ఆలోచించాలని ముఖ్యంగా క్యారీ బ్యాగులను స్వచ్ఛందంగా నిషేధించుకుని జూట్ బ్యాగులను ప్రోత్సహించాలని అన్నారు. 15 రోజులపాటు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు రేంజర్ తెలిపారు. సర్పంచ్ సున్నం శాంత కుమారి, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు కన్నాపురం అటవీ సెక్షన్ శాఖ అధికారులు, ఎమ్మెస్ మూర్తి, కన్నయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సమీపంలో ఫ్యాక్టరీ నిర్మించొద్దంటు గ్రామస్థుల అందోళన



గోపాలపురం మే 20, (ప్రభాతవార్త) : తమ గ్రామ సమీపంలో ఫ్యాక్టరీను నిర్మించడం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు కలిగే పరిస్థితి ఉందని, ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మించొద్దని మండలంలోని సగ్గొండ పంచాయితీ పరిధిలో గల గోపవరం గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి 750మీటర్ల దూరంలో ఫార్మాస్యూటికల్స్ ఫ్యాక్టరీని నిర్మించడానికి ప్రయత్నాలు కోనసాగుతుండటంతో దాని వలన ప్రజలకు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద, ఫ్యాక్టరీ నిర్మించబోవు స్థలంలోను ఆందోళన చేసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఫ్యాక్టరీ నిర్మించేందుకు జిల్లా కలెక్టర్ అనుమతించడంతో తహసీల్దార్ బి.రవీంద్రనాథ్ కన్వర్షన్ చెయ్యడానికి గ్రామ పంచాయితీకు ఉత్తర్వులు జారి చేశారు. దింతో పంచాయితీ సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు అధ్యక్షతన గ్రామపంచాయితీ తీర్మానం చేశారు. అయితే దీనిపై గ్రామసభ నిర్వహించకుండా, ప్రజాభిప్రాయం లేకుండా తీర్మానం ఎలా ఇచ్చారని మెణ్ణి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు కొందరు ప్రశ్నించారు. దీనిపై సర్పంచ్ శేఖర్ బాబు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఆ స్థలాన్ని కన్వర్షన్ చేసినట్లు చెప్పారు. ఆ ఫ్యాక్టరీ నెలకొల్పడం వలన అనేక మందికి ఉపాధి కలుగుతుందని, గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. దాని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం ఉండబోదని కలెక్టర్ చెప్పారని సర్పంచ్ చెప్పారు. అంతేకాకుండా ఈనెల 25న గ్రామసభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శేఖర్ బాబు పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామంలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బంధోబస్తు నిర్వహించారు.

## నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు,



కాళ్ల మే 20 (ప్రభాతవార్త): దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు, ఏ 1 సేవా సమితి సప్తమ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు వీరవల్లి శ్రీనివాస్ అన్నారు. . కిమ్స్ వైద్యకళాశాల అమలాపురం వారి సౌజన్యంతో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం , రక్తదాన శిబిరాన్ని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ చాలా పోయిన శ్రీనివాస్ ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గంటి హరీష్ మాధురి, అమలాపురం పార్లమెంట్ టి.డి.పి ఇంచార్జ్, పశ్చిమగోదావరి జిల్లా నుండి టిడిపి రాష్ట్ర నాయకులు వీరవల్లి శ్రీనివాస్, గంటా త్రిమూర్తులు , టిడిపి నాయకులు గుడాల శివనారాయణ, దొంగ శ్యాం ప్రసాద్, కనక నరసింహస్వామి, దొంగ వెంకటేశ్వరరావు, గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## చిన్నవారిగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నది లేనిది చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఎ.పోలవరం పంచాయతీ చిన్నవారిగూడెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల బూత్ కన్వీనర్ గురజాల పార్థసారధి, సర్పంచ్ బుద్దాల సీతారామరాజు, ఎమ్పీటీసీ పసుపులేటి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పుచ్చకాయలు, మజ్జిగ పంపిణీ



**ఉంగుటూరు (నిడమర్రు), మే 20, ప్రభాతవార్త :** జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ, పుచ్చకాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ పుట్టిన రోజు, శుభకార్యాలను పురస్కరించుకుని జనసైనికులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరత్తుల అయ్యప్ప, ఉంగుటూరు గ్రామజనసేన పార్టీ అధ్యక్షుడు గొల్ల వినోద్, ఏడవ వార్డు మెంబర్ పాలూరి దుర్గాప్రసాద్, సూరత్తుల రామకృష్ణ, కాళ్ళ పవన్, సమ్మంగి దుర్గబాబు, ఎస్కె.సమీర్, తాడి శివ, అడ్డాల బంటి, కాపల్లి నాగు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## నిడమర్రు శ్రీవారి ఆలయం వద్ద అన్నసమారాధన



**నిడమర్రు, మే 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిడమర్రు శ్రీబాల వేంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద శనివారం అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం స్వామివారికి నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు, అష్టోత్తర పూజలను ఆలయ అర్చకులు జరిపించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆక్వా రైతు మండల రవి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం జరిగిన అన్నసమారాధనలో రెండు వేల మందికి పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## రోగులకు పండ్లు...ఎనర్జీ డ్రింక్‌లు పంపిణీ




**నిడమర్రు, మే 20, ప్రభాతవార్త :** భీమడోలు క్లస్టర్ హెల్త్ సెంటర్‌లో శనివారం రోగులకు పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు జనసైనికులు తెలిపారు. ధర్మరాజు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని జనసైనికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రత్తి మదన్, నిమ్మకాయల గణ, తాటిమళ్ళ రామ్మూర్తి, ఈతకోట సత్యకృష్ణ, దుర్గా, పల్లవి, నీలం అజయ్, వన్నెం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బువ్వనపల్లి రహదారిపై గోతులు



**నిడమర్రు, మే 20, ప్రభాతవార్త :** నిడమర్రు నుంచి బువ్వనపల్లి వెళ్ళే ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పడిన గోతుల్లోకి శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు నీరు నిలిచింది. ఈ నీరు బయటకు పోయే మార్గాలు లేక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ గొయ్యి ఉందో తెలియన అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోతులను పూడ్పించాలని కోరుతున్నారు.

## రహదారిపై చెట్లు నరికివేత



**కొయ్యలగూడెం, మే-20, ప్రభాతవార్త: మండలంలోని పొంగుటూరు గ్రామ సమీపంలో జాతీయ ప్రధాన రహదారికి అనుకుని ఉన్న చెట్లను అక్రమార్కులు నరికి తరలిస్తున్నారు. శనివారం ఉదయం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఒక ప్రతిపక్ష పార్టీకి చెందిన కలప వ్యాపారి ఈ ఘాతకానికి ఒడికట్టాడు. రహదారి ప్రక్కన ఉండే చెట్లను అక్రమంగా నరికివేస్తూ సొమ్ములకు చేసుకొనే ఇతను ఏవిధమైన అనుమతులు లేకుండానే చెట్లను నరికి విక్రయించుకుని లబ్ధి పొందుకున్నాడు. యంత్రాల ద్వారా చెట్లను నరికి వాటిని ట్రక్కుల్లో ఎగుమతి చేసి తరలించారు. దీనిపై ఆర్అండ్బి డీఈ హరికృష్ణ దృష్టికి విషయం తీసుకువెళ్లగా ఆప్రాంతంలో ఎవరికి ఏ విధమైన అనుమతులు ఇవ్వలేదని దీనిపై విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.**

## వలంటీర్లు విధులను పునరంకితం కావాలి - ఎమ్మెల్యే ఎలీజా



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ నెలకొల్పి ప్రభుత్వాన్నే ప్రజల వద్దకు తీసుకెళ్ళారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద శనివారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ రాజకీయాల్లో, పరిపాలనలో సీఎం జగన్ సమూలమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. 2019 ఆగస్టు 15వ తేదిన సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చిందన&ఆనరు. కరోనాలో వలంటీర్లు అందించిన సేవలు అమూల్యమని కొనియాడారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలన్నీ మీ ద్వారానే తెలుస్తున్నాయన్నారు. వలంటీర్లు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. విధులకు పునరంకితం కావాలని కోరుతూ వలంటీర్లకు ఎమ్మెల్యే ఎలీజా వందనం చేశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం జన్మభూమిలో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం కాలేదని ఆరోపించారు. తహసీల్దార్ స్లీవ జోజి మాట్లాడుతూ రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుని మిగిలిన రాష్ట్రాల వారు ముందుకొస్తున్నారన్నారు. దేవులపల్లి సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, డీఎల్‌డీవో ఎం.రాజు, పంగిడిగూడెం, కేతవరం, వలంటీర్లు సహదేవుడు తదితరులు ప్రసంగించారు. ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో సేవా వజ్ర అవార్డు శ్రీనివాసపురానికి చెందిన పోల్నాటి శ్రీదేవికి, సేవారత్నలు సహదేవుడు గుదే (పంగిడిగూడెం), నాగకిషోర్ బొప్పినీటి (లక్కవరం-2), సురేష్ నులకాని (పట్టెన్నపాలెం), రాజ్‌కుమార్ (పంగిడిగూడెం), కోట సత్తెమ్మ (పేరంపేట)లకు లభించాయి. మండలంలోని 19 సచివాలయాలకు చెందిన 264మంది వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలు లభించాయి. గుర్వాయిగూడెం, శ్రీనివాసపురం సచివాలయాల వలంటీర్లు 20 మందికి పురస్కారాలు లభించడం విశేషం. తిరుమలాపురం సచివాలయానికి అతి తక్కువగా ఏడు మాత్రమే లభించాయి. వీరికి నగదు బహుమతులు అందజేశామని తెలిపారు. అవార్డు గ్రహీతలను ఎమ్మెల్యే, జెడ్పీటీసీ, ఎంపీపీలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ నరెడ్ల వెంకటసుబ్బారావు, రాపోలు మధుబాబు, మండల పరిషత్ పరిపాలనాధికారి చుక్కాల గోపాలకృష్ణ, ఈవోపీఆర్‌డీ సునీల్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు పాల్గొన్నారు.

## శాఖ గ్రంధాలయాల్లో విద్యార్థులకువేసవి శిక్షణ శిబిరాలు



.. లింగపాలెం ప్రభాతవార్త మే 20....లింగపాలెం మండలంధర్మాజీగూడెం శాఖాగ్రంథాలయంలో 13వ రోజు ఉచిత వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమంలో భాగంగా కథలు చదివించడం మరియు వ్రాయించడం జరిగినది. గ్రంధాలయ అధికారి సిహెచ్ వి.మణ, విద్యార్థులకుతెలివైన జింక పిల్ల కథను దానిలోని నీతినివివరించి చెప్పినారు. ఉపాధ్యాయులు కె తేజస్విని,ఏ నారాయణ విద్యార్థులకు హిందీ మ్యాథ్స్ ప్రాక్టీస్ చేయించారు అనంతరం విద్యార్థులతో పరీక్ష నిర్వహించారు వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీమతి సిహెచ్ వి రమణ, 30 మంది విద్యార్థులు , పాఠకులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులపై సీపీఎం నిరసన

తణుకు - ప్రభాత వార్త : కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్, కాలేజీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్ మాట్లాడుతూనూతన విద్యా సంవత్సరం వస్తుందంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల గురించి బయపడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ సంవత్సరం కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలు ఇష్టం వచ్చిన పద్ధతి లో ఫీజులు పెంచుకోంటుపోతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కేవలం జీవో లు, హడావిడి ప్రకటనులు చేస్తే సరిపోదని అన్నారు. స్కూల్స్, కాలేజీలలో కూడా విద్యార్థులకు కావలసిన సదుపాయాలు లేవని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్స్, కాలేజీలలో పుస్తకాలు, యూనిఫామ్స్,సెలవు లలో డిజిటల్ క్లాస్లు, కోచింగ్స్ వంటివి నిర్వహించి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. చాలా స్కూల్స్ లో విధార్థుల సైకిల్స్ కు కనీసం షెడ్స్ కూడా లేవని అన్నారు. అనంతరం తాసిల్దార్ పి యన్ డి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, పి. దక్షిణా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్లేఆఫ్స్ పదిలంచేసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్

ఆట



## 77 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి

**ఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండో ప్లేఆఫ్స్ బెర్త్‌ని చెన్నై సూపర్‌కింగ్స్ శనివారం కైవసంచేసుకుంది. ఢిల్లీకేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై టీమ్ 223 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీకేపిటల్స్ టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 146 పరుగులకేపరిమితం అయింది. ఢిల్లీని గెలిపించేందుకు కెపన్టెన్ డేవిడ్ వార్నర్ 58 బంతుల్లో 86 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసినా లాభంలేకపోయింది. సీజన్ లీగ్‌దశలో రెండు జట్లకి ఇదే చివరిమ్యాచ్. దాంతో ఎనిమిదవ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌బెర్త్‌ని ఖాయంచేసుకుంది. మరోవైపు ఢిల్లీకేపిటల్స్ తొమ్మిదవ ఓటమితో పట్టికలో తొమ్మిదోస్థానంలోనిలిచి టోర్నీనుంచి నిష్క్రమించింది. 77 పరుగుల తేడాతో గెలిచిన చెన్నై నెట్‌రన్‌రేట్‌ని కూడా మెరుగుపరుచుకుంది. 224 పరుగుల ఛేదనలో ఢిల్లీ టీమ్ ఆరంభంలోనే వరుసగా వికెట్లు నష్టపోయింది. ఓపెనర్ పృథ్వీషా ఐదు, మూడోస్థానంలో వచ్చిన ఫిలిప్ సాల్ట్ మూడు, రిలీరౌసో పరుగులేలేకుండా వెనక్కుపోయారు. యశ్‌దుల్, 13, అక్షర్‌పటేల్ 15పరుగులతో వరుసగా పెవిలియన్‌కు చేరారు. కానీ ఒక ఎండ్‌లో వికెట్లుపడుతున్నా కెప్టెన్ డేవిడ్ వార్నర్ పట్టుదలతో క్రీజులో నిలిచాడు. చెన్నై స్పిన్నర్ రవీంద్రదజడేజాని టార్గెట్‌గాచేసుకున్న డేవిడ్ వార్నర్ ఒకే ఓవర్‌లో మూడు సిక్సర్లు ఒకఫోర్ బాదేశాడు. దెబ్బకు జడేజా నాలుగు ఓవర్లలోనే 50 పరుగులు ఇచ్చాడు. కానీ ఆతనికి టీమ్‌లో సపోర్టు కరువయింది. టీమ్‌స్కోరు 144వద్ద వార్నర్ ఔట్ అయిపోగా ఆమన్ హకీమ్‌ఖాన్ ఏడు, లలిత్‌యాదవ్ ఆరు, అన్రిచ్‌నోకియా, కుల్దీప్‌యాదవ్‌లు వరుసగా వికెట్లునష్టపోయారు. చెన్నై బౌలర్లలో దీపక్‌చాహర్ మూడు వికెట్లుతీస్తే దీక్షణ పతిరన చెరోరెండు తుషార్‌దేశ్‌పాండే, రవీంద్రజడేజాలు తలో వికెట్‌తీసారు. మ్యాచ్‌లో అంతకుముందుఓపెనర్లు డేవాన్ కాన్వే 87 పరుగులుచేసాడు. రుతురాజ్ గైక్వాడ్ 79 పరుగులుచేసి అర్ధసెంచరీలుసాధించారు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన చెన్నై మూడు వికెట్లనష్టానికి 223 పరుగులుచేసింది. ఢిల్లీ టీమ్ బౌలర్లలో నోకియా, చేతన్‌సకారియా, ఖలీల్ తలో వికెట్‌తీసారు. కానీ ఢిల్లీటీమ్‌లోని బౌలర్లందరూ ఓవర్‌కి కనీసం తొమ్మిదిపరుగులుపైనే సమర్పించారు.



## శామ్‌కరణ్‌పై హెట్మెయర్ బ్యాట్‌తో దాడి!

**న్యూఢిల్లీ:** పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్ మధ్య జరిగిన ఉత్కంఠపోరులో సంజూశాంసన్‌టీమ్ విజయం సాధించినసంగతి తెలిసిందే. ఆరార్‌జట్టు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు సజీవంగా ఉంచుకోగలిగింది. అయితే మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన ఇపుడు వైరల్ అవుతోంది. పంజాబ్ స్టార్‌ప్లేయర్ సామ్‌కరణ్, రాజస్థాన్ హిట్టర్ సిమ్రాన్ హెట్మెయిర్‌మధ్య చిన్నపాటి యుద్ధమే నడిచింది. రాజస్థాన్ విజయానికి 24 బంతుల్లో 39 పరుగులు అవసరం,17వ ఓవర్‌వేసేందుకు సామ్‌కరణ్ సిద్ధమయ్యాడు. సిమ్రాన్ హెట్మెయర్ క్రీజులోఉన్నాడు. తొలతిబంతికి ఫోర్‌కొట్టి కరణ్‌కు గట్టి సంకేతం పలికాడు. తర్వాత 3 బంతులు కట్టుదిట్టంగా వేయడంతో రెండుపరుగులు మాత్రమే వచ్చాయి. అప్పుడే అసలు ట్విస్టు మొదలైంది. ఐదోబంతిని షార్ట్‌పిచ్‌వేయగా హెట్‌మేయర్ షాట్‌కు ప్రయత్నించాడు. కానీ మిస్ అవడంతో బంతివెళ్లి కీపర్‌చేతిలోపడింది. కరణ్‌సహా పంజాబ్ ఫీల్డర్లంతా అప్పీల్‌చేయగా అంపైర్ ఔట్ అనిప్రకటించాడు. అంపైర్ నిర్ణయంపై హెట్‌మేయర్ రివ్యూవకి వెళ్లగా బంతి బ్యాటకు తగలలేదని రీప్లేలో తేలింది. దీనితో అంపైర్ తన నిర్ణయం విత్‌డ్రా అయ్యాడు. ఈసమయంలో కరణ్, హెట్మేయర్ పరస్పరం ఎదురుపడి ఏవో మాటలు అనుకున్నారు. సామ్‌కరణ్ సంబరాన్ని మనసులో పెట్టుకున్న హెట్మేయర్ సరైన సమయంకోసం వేచిచూసాడు. 19 ఓవర్‌లో కరణ్ మళ్లీ బౌలింగ్‌కురావడంతో ఇరువురుమరోసారి ఎదురుపడ్డారు. ఆ ఓవర్‌లో తొలిబంతిని కవర్‌దిశగా బౌండరీ పంపించిన మేయర్ షాట్‌కొట్టిన ఫోజులోనే బ్యాటుపట్టుకుని కరణ్‌చుట్టూ తిరిగాడు. షాట్‌కొట్టిక్రీజునుంచి అలాగేవచ్చి కరణ్‌ను చుట్టేసివెళ్లాడు. ఈ దృశ్యాలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. చివరకి అదే ఓవర్‌లో ఐదో బంతికి హెట్మేయర్ క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్ తర్వాత కరన్‌తో ఏంజరిగింది అని కామెంటేటర్ ప్రశ్నిస్తే దాన్ని నేను బయటపెట్టను అంటూ హెట్మేయర్ నవ్వులు పూయించాడు.



## జడేజా బెదరింపులు.. వార్నర్ విన్యాసాలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీకేపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇంట్రెస్టింగ్ సీన్ వైరల్ అయింది. సిఎస్‌కే ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, ఢిల్లీకెప్టెనన డేవిడ్ వార్నర్‌లమధ్య చోటుచేసుకున్న ఈ సంఘటన నవ్వులు పూయిస్తోంది. జడేజా రనౌట్‌కోసం త్రోవేస్తూ బెదిరించగా క్రీజులో బ్యాట్‌పెట్టని వార్నర్ ఆతని ట్రేడ్‌మార్క్ సెలబ్రేషన్స్‌ను ఇమిటేట్‌చేసాడు. కత్తిని తిప్పినట్లు బ్యాట్‌ను తిప్పాడు. దీనితో మైదానంలోని ఆటగాళ్లతోపాటు అంపైర్లుకూడా నవ్వుకున్నారు. ఢిల్లీ కేపిటల్స్ ఇన్నింగ్స్ సందర్భంగా దీపక్‌చాహర్‌వేసిన ఐదో ఓవర్‌లో ఈసీన్ కనిపించింది. ఈ ఓవర్‌మూడో బంతిని వార్నర్ కవర్‌దిశగా ఆడి రిస్కీ సింగిల్‌తీసే ప్రయత్నంచేసాడు. బంతిని అందుకున్న మొయిన్ ఆలీ రనౌట్‌చేయడంలో విఫలం అయ్యాడు. బంతి వికెట్లను తాకితే వార్నర్ ఔట్ అయ్యేవాడు. బ్యాకప్‌గా వచ్చిన అజింక్యా రహానె వార్నర్‌క్రీజు దాటడంతో మరోసారి రనౌట్‌కు ప్రయత్నించగా జడేజా అందుకున్నాడు. ఇక రనౌట్‌చేస్తా అంటూ జడేజా బంతితో బెదిరించగా చేయి అన్నట్లు చిందులేసిన వార్నర్ బ్యాట్‌ను కత్తిలా తిప్పాడు. దాంతో అందర్లోను నవ్వులు వెల్లివిరిసాయి.

## చెత్తబ్యాటింగ్‌వల్లనే ఓడిపోయాం

### ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్

**న్యూఢిల్లీ:** చెత్త బ్యాటింగే మరోసారి తమ కొంపముంచిందని ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అన్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్‌మ్యాచ్‌లో సమిష్టిగా విఫలం అయిన ఢిల్లీ 77 పరుగుల తేడాతో చిత్తయ్యింది. మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన వార్నర్ సిఎస్కే అసాధారణబ్యాటింగ్‌తో తమ ఓటమిని శాసించిందన్నాడు. ఈ విజయం క్రెడిట్ చెన్నై సూపర్‌కింగ్స్‌దే. అసాధారణ బ్యాటింగ్‌తో అదరేసింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్. మేం కూడా ఆరంభంలోనే బౌండరీలు రాబట్టి ఉంటే చెన్నై బౌలర్లు ఒత్తిడికి గురయ్యేవారు. అయితే ఈమ్యాచ్ ఓడినా కొన్ని సానుకూలాంశాలు ఉన్నాయి. బంతితో మరీ అంత చెత్తప్రదర్శన చేయలేదు. కానీ బ్యాటింగ్‌లోమాత్రం కీలకమైన భాగస్వామ్యాలు



నమోదుచేయలేకపోయామని వార్నర్ చెప్పాడు. వరుస వికెట్లు నష్టపోయి మ్యాచ్‌ను చేజార్చుకున్నామన్నాడు. ఈసీజన్‌లోమేం కొన్ని మ్యాచ్‌ల్లో దారుణంగా ఓటమి పాలయ్యాయి. ఆ పరాజయాలు మమ్మల్ని దెబ్బతీసాయన్నాడు. ఈ తప్పిదాలు సరిచేసుకుని తదుపరి సీజన్‌లో బలంగా బరిలోకి దిగుతాం. పిచ్‌లను మేం నిందించడం లేదు. పరిస్థితులు ఎలా ఉన్నా వాటికి అనుగుణంగా ఆడాలి. గేమ్‌ప్లాన్‌కు తగ్గట్లు ఆడుతూ బౌండరీలు బాదాలి. స్వేచ్ఛగా స్పిన్‌ను ఎదుర్కోవాలని వార్నర్ అన్నాడు. టాపార్డర్‌లో నిలకడగారాణించానలుకున్నానని, కానీ బ్యాటింగ్ పవర్‌ప్లేలోనే వరుసగా వికెట్లు నష్టపోయామని అది నా స్ట్రైక్‌రేట్‌పై ప్రభావంచూపించిందన్నాడు. వీటిపై మేం మరింత ఫోకస్‌పెట్టాల్సి ఉందని ఢిల్లీకెప్టెన్ అన్నాడు.

## వయసుపైబడటంతోనే పూటకోమాట!

### పాక్ పిసిబి చీఫ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ ఆఫ్రిది ఆగ్రహం

**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ నజీమ్‌సేథిపై ఆదేశ మాజీ క్రికెటర్ షాహిద్‌ఆఫ్రిది ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆసియాకప్ 2023 నిర్వహణపరంగా సేథీ పూటకో మాట మాట్లాడటాన్ని ఆఫ్రిది తప్పుపట్టాడు. వయసు పైబడటంతోనే సేథీ ఇలా మాట్లాడుతున్నాడని ఛలోక్తులువేసాడు. ఆసియాకప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌కు ఉండగా అక్కడికి వెళ్లేందుకు టీమిండియా ససేమిరా అంటోంది. భద్రతా కారనాలుచూపిస్తూ వేదికను మార్చాలని పట్టుబడుతోంది. దాంతో బిసిసిఐపైకి పిసిబి బెదిరింపులకు దిగుతోంది. టీమిండియా పాక్‌కురాకుంటే తాము భారత్ వేదికగా జరిగే ప్రపంచకప్‌ను బహిష్కరిస్తామని హెచ్చరించింది. అయినా వెనక్కి తగ్గకపోవడంతో టీమిండియాకోసం హైబ్రిడ్‌మోడల్ తీసుకువచ్చింది. యుఎఇలో భారత్‌తోమ్యాచ్‌లునిర్వహిస్తామని, ఇతర మ్యాచ్‌లు పాక్‌లో జరుపుతామని కోరింది. ఇందుకు ఇతర దేశాలు అంగీకరించకపోవడంతో ఇంగ్లండ్ వేదికగా ఆసియాకప్ నిర్వహిస్తామని తాజాగా సేథీ తెలిపాడు. ఈ వ్యాఖ్యలు ఆదేశ అభిమానులతోపాటు మాజీ క్రికెటర్లకు ఆగ్రహంకలిగించాయి. వీటిపై స్పందించిన ఆఫ్రిది నజామ్‌సేథీ తీరును తప్పుపట్టాడు. పిసిబిఛైర్మన్‌పదవి ఎంతో గొప్పబాధ్యత ఉన్నదన్న అంశాన్ని సేథీ గ్రహించాలని, ఇది తెలియకనే



పూటకోమాట మాట్లాడుతున్నాడని, పాక్‌లో అంటాడు. మరోసారి యుఎఇ, ఇంగ్లండ్ అంటున్నాడు. అసలు ఇతడు ఇంటర్వ్యూలు ఇవ్వాల్సిన అవసరమే లేదు. వయసు పైబడటంతో సేథీ ఇలా చెపుతున్నాడని ఛలోక్తులువేసాడు.

## పెట్రోల్, డీజిల్ యధాతథం

**ముంబై, మే 20:** అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కంటికి 75.59 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదయి 71.67 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. శుక్రవారంతో పోలిస్తే శనివారం రెండు చోట్ల క్రూడాయిల్ ఫ్లాట్‌గా ట్రేడయ్యాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 70-75 డాలర్ల మధ్య కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్పట్లేదు. ఉపశమనం కలిగించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. శనివారం పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉంది. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76గా, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా ఉండగా, అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63గా, డీజిల్ ధర రూ.92.38గా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర



రూ.94.04గా నమోదయ్యాయి. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర రూ.96.67, నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79, డీజిల్ ధర రూ.89.96, గురుగావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18, డీజిల్ ధర రూ.90.05, చండీగఢ్‌లో పెట్రోల్ ధర రూ.96.50, డీజిల్ ధర 84.26 రూపాయలుగా నమోదయ్యాయి.

## ఆదాయం పెంచుకునేందుకు ఎయిర్‌టెల్ కసరత్తు

**న్యూఢిల్లీ, మే 20:** టెలికం కంపెనీలకు ఆదాయం రాబట్టుకునేందుకు అవి ఎన్నో రకాల ఆలోచనలు చేస్తున్నాయి. ఒక్కోటి అమల్లో పెడుతున్నాయి. టారిఫ్‌లను వెంట వెంట పెంచడానికి వెసులుబాటు ఉండదు. అలా చేస్తే వినియగం తగ్గొచ్చు లేదా కస్టమర్లను కోల్పోవచ్చు. నియంత్రణ సంస్థ నుంచి ఇబ్బందులు కూడా ఎదురు కావచ్చు. అందుకని టెలికం కంపెనీలు యేడాదికోసారి టారిఫ్‌లు పెంచుతూ వెళుతున్నాయి. మధ్యే మార్గంలో ఇతర చర్యలను కూడా అమలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం రూ.29, రూ.35 రీచార్జ్‌తో కూడా నెల మొత్తం ఒక సిమ్ కార్డ్‌పై సేవలు పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ మినహాయిస్తే మిగిలిన మూడు ప్రైవేట్ టెలికం కంపెనీల్లో రూ.150లోపు నెలవారీ ప్లాన్ లేదు. అంటే నెలవారీ కనీస రీచార్జ్ ప్లాన్ ధరను తెలివిగా పెంచుతున్నాయి. ఇప్పుడు రీచార్జ్ గడువు ముగిసిన వెంటనే అదే రోజు అవుట్ గోయింగ్, ఇన్ కమింగ్ కాల్స్ సేవలు నిలిపివేస్తున్నాయి. దీంతో యూజర్లు మరో మార్గం లేక వెంటనే రీచార్జ్ చేసుకుంటారని వాటి వ్యూహం. అంతేకాకుండా వాయిస్ వ్యాలిడిటీ ముగిసిన వెంటనే, డేటా టాపప్‌ల్లోనూ పరిమితులు పెడుతున్నాయి. వాయిస్ ప్లాన్ రీచార్జ్ గడువు ముగిసిన తర్వాత డేటా



టాపప్ రీచార్జ్‌లను మూడుసార్లకు మించి అనుమతించడం లేదు. ఇలింటి చర్యలతో ఆదాయం కొద్ది మేర పెరగొచ్చు కానీ, టారిఫ్‌లను పెంచడం ద్వారానే వాటికి ఒక్కో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం గణనీయంగా పెరగడానికి వీలుంటుంది అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే టారిఫ్‌ల పెంపు వచ్చే సాధారణ ఎన్నికల్లోపు ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. చివరిగా 2021 నవంబర్‌లో టెలికం కంపెనీలు టారిఫ్‌లను పెద్ద ఎత్తున పెంచాయి. ప్రస్తుతం అంటే మార్చి చివరికి ఎయిర్‌టెల్‌కు ఒక్కో యూజర్ నుంచి సగటున రూ.193 వస్తోంది. జియోకి రూ.178.80 వస్తోంది. మధ్యకాలానికి రూ.300కు చేరితేనే కంపెనీలు మనుగడ సాగించగలవని ఎయిర్‌టెల్ ఎప్పటి నుంచో చెబుతూ వస్తోంది. కనుక టెలికం యూజర్లు భవిష్యత్తులో మరింత ఖర్చు చేసేందుకు సిద్ధం కాక తప్పేలే లేదు.

## వాణిజ్యం

## దివీస్ లేబొరేటరీస్ లాభాలు పతనం

**ముంబై, మే 20:** ఫార్మాస్యూటికల్ కంపెనీ దివీస్ లేబొరేటరీస్ శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర లాభం మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో 63.89 శాతం తగ్గి రూ.318.79 కోట్లకు చేరుకుంది. ఆదాయం కూడా ఏడాదికి 23.52 శాతం పడిపోయి రూ.1,908.17 కోట్లకు చేరుకుంది. అయితే ఇది అంతకుముందు త్రైమాసికంలో రూ.1,689.83 కోట్ల నుంచి 12.92శాతం పెరిగింది. ముఖ్యంగా కంపెనీ టాప్‌లైన్ అమ్మకాల తగ్గుదల కారణంగా లాభాలు తగ్గాయి. కొవిడ్-19 ట్రీట్‌మెంట్ డ్రగ్ మోల్నుపిరవిర్ అమ్మకాలు దాదాపు సున్నాకు చేరడంతో మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గినట్లు కంపెనీ తెలిపింది. మోల్నుపిరవిర్ అమ్మకం ద్వారా గత యేడాది కంపెనీ 95 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ త్రైమాసికంలో మొత్తం ఖర్చులు యేడాది క్రితం 1,495 కోట్ల రూపాయలతో పోలిస్తే 1,550 కోట్ల రూపాయలుగా ఉన్నాయి.



## రూ.2వేల నోటు ఉపసంహారణ ప్రయోజనకరమే: మాజీ సిఇఎ

**ముంబై, మే 20:** ఆర్థిక వ్యవస్థ నుంచి రూ.2వేల నోట్లను ఉపసంహారిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేసిన ఆకస్మిక ప్రకటన, విపక్షాల విమర్శలకు దారితీసింది. ఈ నిర్ణయంతో సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతున్నా, ప్రతిపక్షాలు మాత్రం కేంద్రంగా భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆర్థిక శాఖ మాజీ ప్రధాని సలహాదారు కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమేనన్నారు. అందుకు కొన్ని అంశాలతో ఆయన వివరణ ఇచ్చారు. రూ.2వేల నోటు ఉపసంహారణతో నగదు నిల్వ ఉంచుకోవడం తగ్గుతుంది. రూ.3.6లక్షల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు చలామణిలో ఉన్నాయి. ఇందులో కొంతభాగం ఎక్కడుందో కూడా తెలియదు. అవన్నీ ఇప్పుడు బయటకు వస్తాయి. ఎందుకంటే ఈ మధ్య తరచూ దర్యాప్తు సంస్థల దాడుల్లో నోట్ల గుట్టలు బయటపడుతుండగా, అందులో రూ.2వేల నోట్లే అధికం. దేశంలో 80 శాతం మంది ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను చట్టబద్ధంగా భద్రపర్చుకున్నారు. కానీ ఆ నోట్ల విలువ మొత్తం చలామణీలో ఉన్న రూ.2వేల నోట్ల గుట్టల విలువ 80శాతంగా ఉంది. ఇప్పుడు అదంతా వెలికి తీసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. ప్రస్తుతం రూ.2వేల నోటును చెల్లింపుల కోసం ఎక్కువగా వనియోగించట్లేదు. చలామణీలో ఉన్న మొత్తం కరెన్సీ నోట్లలో ఈ నోట్ల విలువ కేవలం 10.8శాతమే. ఇప్పుడు అత్యధిక లావాదేవీలు డిజిటల్ చెల్లింపుల రూపంలోనే జరుగుతున్నాయి. అందువల్ల కరెన్సీ నోట్లు ముఖ్యంగా రూ.2వేల నోటు వినియోగం క్రమక్రమంగా మరింత తగ్గి పోతుంది. రూ.2వేల నోటుకు ప్రత్యామ్నాయంగా వినియోగించుకునేందుకు మరో పెద్దనోటు రూ.500 నోటు ఉంది. నగదు మార్పిడి కోసం ఈ నోట్లను వాడుకోవచ్చు. 2026 నాటికి డిజిటల్ లావాదేవీలు మూడు రెట్లు పెరుగుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందువల్ల రాబోయే కాలంలో రూ.2వేల నోటు వినియోగం అవసరం ఉండక పోవచ్చు. ఇక అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, రూ.2వేల నోటు చెల్లుబాటు కొనసాగుతుందని ఆర్‌బిఐ చెప్పింది. సెప్టెంబరు 30 తర్వాత కూడా ఇది చెల్లుబాటు అవుతుందా లేదా అనే దానిపై ఆర్‌బిఐ మళ్లీ స్పష్టత నిస్తుంది. అప్పటి వరకు చట్టపరంగా భద్రపర్చుకున్న వారు తమ రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు ఏ సమస్యా ఉండదు. ఎలా చూసినా ఈ నిర్ణయం సరైందే అని తన ట్విట్టర్ ఖాతాలో వివరించారు.



## రూ.2వేల నోట్ల డిపాజిట్‌కు జనం క్యూ

**న్యూఢిల్లీ, మే 20:** ఆర్‌బిఐ రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడంతో ప్రజలు ఈ నోట్లతో బ్యాంకులకు క్యూ కడుతున్నారు. సెప్టెంబరు 30 వరకు ఈ నోట్లను మార్చుకునేందుకు ఆర్‌బిఐ అవకాశం కల్పించింది. అప్పటి వరకు చలామణి కూడా చేసుకోవచ్చు. లేదంటే బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవచ్చు. డిపాజిట్ చేసుకోకుండా బ్యాంకులో మార్చుకోవడం అయితే రోజులో రూ.20 వేల పరిమితి విధించారు. ఈ విషయం తెలిసిన ప్రజలు తమ వద్దనున్న రూ.2వేల నోట్లను ఎటిఎం కేంద్రాల్లోని నగదు డిపాజిట్ యంత్రాల్లో జమ చేస్తున్నారు. బ్యాంకు ఖాతాల్లోనూ జమ చేసు కునేందుకు వస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం బ్యాంకుల వద్ద, ఎటిఎం కేంద్రాల వద్ద రద్దీ కనిపించింది. నిజానికి రూ.2వేల నోట్లను చాలా నెలలుగా బ్యాంకులు ఎటిఎం యంత్రాల్లో ఉంచడం లేదు. దీంతో ఈ నోట్లు చాలా తక్కువ మంది వద్దే ఉన్నాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో మిగిలినవీ బ్యాంకులకు చేరనున్నాయి. ఈ పెద్ద నోటును ఉపసంహరించుకునే యోచన ముందు నుంచే ఉందనడానికి నిదర్శనంగా దీని ముద్రణను 2018లోనే నిలిపివేశారు. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరగడం, కరెన్సీ వినియోగం తగ్గడంతో పెద్ద నోట్లను తొలగించాలనే నిర్ణయాన్ని అమల్లోకి తీసు కొచ్చినట్లు తెలుస్తోంది.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 20:** మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు శనివారం మళ్లీ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలను భయపడేలా చేస్తున్నాయి. ఇక తాజాగా దేశీయంగా శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.500, 10గ్రాముల 24 క్యారెట్లు రూ.550 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,300లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,570గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ట్రేడవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,800, 24 క్యారెట్లు రూ.61,960గా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.